వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 14 ఆగష్టు , 2025 16 పేజీలు





## కేంద్రీయ విద్యాలయం, జవహర్ నవోదయ విద్యాలయం ఏర్పాటు చేయాలి

కేంద్ర పాఠశాల విద్యా శాఖ కార్యదర్శి సంజయ్ కుమార్‌ని కలిసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

2వ పేజీలో...





# ఉత్తుత్తి ఉత్తములే

## అనర్హులకు అందలం..?

### ఉత్తములంటూ కితాబు...?

అవకతవకల బాటలో ఉత్తమ ఉద్యోగుల ఎంపిక...?

విద్యాశాఖలో ఉత్తముడు అంటూ మంత్రి,కలెక్టర్ కితాబు..

ఆ ఉత్తముడే ఏసిబికి చిక్కిన వైనం...

గతంలో పలువురు పంచాయతీ కార్యదర్శులకు కూడా మెమోలు..

ఉత్తమ ఉద్యోగుల ఎంపికలో పారదర్శకత లోపించిందా...?

నిబంధనలకు నీళ్లు వదులుతున్న ఆ జిల్లా అధికారి ఎవరు...?

2 లో..

ప్రతి ఏటా ఆగష్టు15న ఉత్తమ ఉద్యోగుల గుర్తింపులో జిల్లా అధికారులపై విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. అనర్హులను అందలం ఎక్కించడంలో కొందరు జిల్లా అధికారులు చేస్తున్న ప్రయత్నాలు అన్ని ఇన్ని కావని విశ్వసనీయ సమాచారం. నిజాయితీగా ఉద్యోగ బాధ్యతలు చేస్తున్న వారికి ఉత్తమ ఉద్యోగిగా గుర్తించడం లేదని కొందరు ఉద్యోగుల్లో చర్చ కొనసాగుతోంది. ప్రతిభకు తగ్గ ఫలితం లేదని కొందరు ఉద్యోగులు ఆవేదన చెందుతున్నారు. ఉత్తమ ఉద్యోగిగా అవార్డ్ తీసుకున్న కొందరు ఉదోగులు ఏసీబీ కి చిక్కి ఉత్తమ వార్డ్ కు మచ్చ తీసుకొస్తున్నారు. ఆగస్ట్ 15న ఉత్తమ ఉద్యోగి అవార్డ్ ప్రదానం పై ప్రభాత వార్త అందిస్తున్న ప్రత్యేక కథనం...

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త



2వ పేజీలో...

## సమాజానికి తీవ్రమైన సమస్యగా మాదకద్రవ్యాల వినియోగం..

### రెవెన్యూ అధికారి వై.వి. గణేష్.. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో మాదకద్రవ్య దుర్వినియోగంపై అవగాహన కార్యక్రమం..

ప్రభాత వార్త సుబేదారి: సమాజానికి తీవ్రమైన సమస్యగా మాదకద్రవ్యాల వినియోగంతో కలుగుతుందని, మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని అరికట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందని హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్ అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్ అధ్యక్షతన మాదకద్రవ్య దుర్వినియోగంపై అవగాహన సమావేశం నిర్వహించారు.

## ఈ నెల 16న వరంగల్ లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



ఉత్తర తెలంగాణ కేంద్రంగా గొల్లకురుమల సాంస్కృతిక సమ్మేళనం.. ముఖ్య అతిథిగా హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ.. వరంగల్‌కు రానున్న గొల్లకురుమ సినీ రంగ కళాకారులు.. రాజకీయాలకు అతీతంగా వేడుకలు.. యాదవ వెల్ఫేర్ ట్రస్ట్‌ట్రస్ట్ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు

ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ : ఉద్యమాల పురిటి గడ్డ ఓరుగల్లులో యాదవ వెల్ఫేర్ ట్రస్ట్‌వరంగల్' వేదికగా కుడా మాజీ చైర్మన్ ఎస్. సుందర్ రాజ్ ఆధ్వర్యంలో ఈ 16న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు గొల్లకురుమలు భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు.

# ఉత్తుత్తి ఉత్తములే...

అనర్హులకు అందలం..? ఉత్తములంటూ కితాబు...?

అవకతవకల బాటలో ఉత్తమ ఉద్యోగుల ఎంపిక...?

విద్యాశాఖలో ఉత్తముడు అంటూ మంత్రి,కలెక్టర్ కితాబు..

ఆ ఉత్తముడే ఏసిబికి చిక్కిన వైనం...

గతంలో పలువురు పంచాయతీ కార్యదర్శులకు కూడా మెమోలు..

ఉత్తమ ఉద్యోగుల ఎంపికలో పారదర్శకత లోపించిందా...?

నిబంధనలకు నీళ్లు వదులుతున్న ఆ జిల్లా అధికారి ఎవరు...?

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త :** ప్రతి ఏటా ఆగష్టు15న ఉత్తమ ఉద్యోగుల గుర్తింపులో జిల్లా అధికారులపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అనర్హులను అందలం ఎక్కించడంలో కొందరు జిల్లా అధికారులు చేస్తున్న ప్రయత్నాలు అన్ని ఇన్ని కావని విశ్వసనీయ సమాచారం. నిజాయితీగా ఉద్యోగ బాధ్యతలు చేస్తున్న వారికి ఉత్తమ ఉద్యోగిగా గుర్తించడం లేదని కొందరు ఉద్యోగుల్లో చర్చ కొనసాగుతోంది. ప్రతిభకు తగ్గ ఫలితం లేదని కొందరు ఉద్యోగులు ఆవేదన చెందుతున్నారు. ఉత్తమ ఉద్యోగిగా అవార్డ్ తీసుకున్న కొందరు ఉదోగులు ఏసీబీ కి చిక్కి ఉత్తమ వార్డ్ కు మచ్చ తీసుకొస్తున్నారు. ఆగస్ట్ 15న ఉత్తమ ఉద్యోగి అవార్డ్ ప్రదానం పై ప్రభాత వార్త అందిస్తున్న ప్రత్యేక కథనం...

**ఉత్తమ ఉద్యోగి ఎంపికకు అర్హత....**

విధి నిర్వహణలో సమయపాలన పాటిస్తూ, అంకితభావంతో తమ కర్తవ్యాన్ని నిర్వహించాల్సి ఉంటుంది.నిష్కలంకంగా పనిచేసి, అత్యుత్తమ ప్రతిభ కనబరి చిన ఉద్యోగులకు,కొన్ని ప్రమాణాలను ఆధారంగా చేసుకొని ప్రోత్సాహకరంగా ఉండేందుకు ఉత్తమ ఉద్యోగిగా గుర్తిస్తారు.ఈ క్రమంలో సదరు ఉద్యోగి తన విధిని అత్యంత సమర్థవంతంగా నిర్వహిస్తాడు.కాని కొందరు అధికారులు సమయ పాలనపాటించడం లేదు.ఉదోగం బాధ్యత అంటూ విధులు నిర్వర్తిం చడం లేదు.ఐటిడిఏ సమయపాలన గాడి తప్పిందంటూ ఆదివాసంఘాలు అనేక ఆరోపల్లేవనెత్తిన అధికారులు మార్పు లేదు. కొందరు ఉపాధ్యాయులు సుదూర ప్రాంతం నుండి ప్రయాణం సాగిస్తూ విద్యార్థుల భవిష్యత్తు వినాశ నానికి కారుకులవుతున్నారు. అలాంటి కొందరు ఉద్యోగులకు ఉత్తమ ఉద్యోగ అవార్డు ఎంపికలో ఏ మేరకు పారదర్శకత్వం పాటిస్తారో వేసి చూడాలి.

**స్వాతంత్ర దినోత్సవం రోజునే అవార్డ్స్ ప్రదానం...**

ప్రతి స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని అన్ని ప్రభుత్వ శాఖలలో ఉద్యోగుల పనితీరును బట్టి ఆ శాఖ పరిధిలో పనిచేసే అధికారిని ఉత్తమ ఉద్యోగిగా గుర్తించి ప్రశంసా పత్రం అందజేస్తారు. కానీ కొందరు ఉద్యోగులు ఉత్తమ ఉద్యోగ అవార్డుకు మాయని మచ్చ తెస్తున్నారు .అనర్హులు అందలం ఎక్కడంతో నిజాయితీ ఉద్యోగులలో ఆత్మస్థైర్యం దెబ్బతింటుంది.

**కాసుల బేరాలతో అనర్హులకు ఉత్తమ అందలం..?**

కొన్ని శాఖలలోని కొందరు ఉద్యోగులు విధి నిర్వహణలో సమయపాలన లేని, అంకితభావంతో కర్తవ్యాన్ని నిర్వహించని, నిష్కలంకంగా పనిచేయని ఉద్యోగులకు ఉత్తముడంటూ ప్రశంసలతో ముంచెతడం గత కొంతకాలంగా జరుగుతోంది. ఈ క్రమంలో అధికారుల పనితీరును గమనించే ప్రజల నుండి ఏ ప్రమాణాలు ఆధారంగా చేసుకొని ఉత్తమ ఉద్యోగిగా అందలం ఎక్కిస్తున్నా రనే విమర్శలు వినబడుతున్నాయి.అటువంటివారిని ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేయడంలో సంబంధిత శాఖలోని ఉన్నత అధికారులకి ముడుపుల మూటలు ముడుతున్నాయనేఆరోపణలు మేధావి వర్గాల నుండి గుప్పుమం టున్నాయి.

**ఏసిబికి చిక్కిన ఉత్తముడైన విద్యాశాఖలో ఆ అధికారి..!**

ఇందుకు ఉదాహరణ ములుగు జిల్లాలోని విద్యాశాఖలోని ఉదంతం.. పలు సందర్భాలలో మంత్రి,జిల్లా కలెక్టర్ సైతం ఉత్తముడు అంటూ ప్రశంసలతో ముంచేత్తబడిన ఆ అధికారి కాసుల కక్కుర్తితో తన శాఖ పరిధిలోని ఉద్యోగితో వ్యవహరించిన తీరు ఏసిబి వలలో చిక్కిన సంగతి తెలిసిందే.ఇదే కాకుండా గతంలో జిల్లా పంచాయతీ పరిధిలో కొందరు కార్యదర్శులకు ఉత్తములుగా ప్రశంసలు పొంది, గ్రామపంచాయతీలలో విధి నిర్వహణలో సమయపాలన పాటించక మెమోలు అందుకుని, గత జిల్లా కలెక్టర్లతో అక్షి తలు పడ్డ ఘటనలు అనేకం.

**ఏసిబి భయంతో ఉద్యోగుల్లో వణుకు...**

అడ్డదారిలో ఉత్తమ అధికారిగా అందలమెక్కిన ఉద్యోగులకు ఏసిబి భయం పట్టుకుంది. ఏ క్షణం ఏం జరుగుతుందో అని నిద్రలేని రాత్రులు గడుపుతు న్నట్టు వినికిడి. ఉత్తమ అధికారులుగా గుర్తింపు పొందుతున్న వారిపై ఏసిబి ఓ కన్నేసినట్టు తెలుస్తుంది.నిష్పక్షపాతంగా విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగుల కు ప్రశంస ముఖ్యమే కానీ అక్రమంగా ఉత్తమ ఉద్యోగిగా గుర్తింపు పొందిన వారికి మాత్రం ప్రస్తుతం కష్టకాలమే..ఉత్తమ అధికారుల ఎంపికలపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారిస్తే విధి నిర్వహణలో అత్యంత ఉన్నతంగా ఉన్న అధికారు లకు న్యాయం జరుగుతుందని ప్రజలు అంటున్నారు.



# కేంద్రీయ విద్యాలయం, జవహర్ నవోదయ విద్యాలయం ఏర్పాటు చేయాలి

కేంద్ర పాఠశాల విద్యా శాఖ కార్యదర్శి సంజయ్ కుమార్‌ని కలిసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

ప్రభాతవార్త విద్యా విభాగం

**హనుమకొండ ఆగష్టు 13 :** స్థానిక జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కేంద్రీయ విద్యాలయం తో పాటు జవహర్ నవోదయ విద్యాలయం ఏర్పాటు చేయాలని బుధవారం ఢిల్లీలో కేంద్ర పాఠశాల విద్య శాఖ కార్యదర్శి సంజయ్ కుమార్‌ని కలిసి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కోరారు. భూపాలపల్లి జిల్లాలో సింగరేణి ఉద్యోగులు, ప్రభుత్వ, ప్రైవేట్ రంగ ఉద్యోగులు,ఎక్కువగా ఉంటారని, వారి పిల్లలకు నాణ్యమైన విద్య అవసరమని ఎంపీ డా. కావ్య అన్నారు. కేంద్రీయ విద్యాలయం వస్తే స్థానిక పిల్లలకు మంచి విద్య అందుతుందని, ఉద్యోగుల బదిలీల కారణంగా చదువులో అంతరాయం లేకుండా ఉంటుందని ఎంపీ పేర్కొన్నారు. అలాగే జయశంకర్ భూపాలపల్లిలో నవోదయ పాఠశాల ఏర్పాటు చేయాలని ఎంపీ డా. కావ్య విజ్ఞప్తి చేశారు. భూపాలపల్లి జిల్లా గ్రామీణ, ఆర్థికంగా వెనుకబడి ఉందని, జిల్లాలో ఇప్పటివరకు నవోదయ పాఠశాల లేకపోవడంతో ప్రతిభావంతులైన పిల్లలు మంచి రెసిడెన్షియల్ విద్యకు దూరమ వుతున్నారని ఎంపీ డా.కావ్య విద్యాశాఖ కార్యదర్శికి వివరించారు. జిల్లాలో నవోదయ పాఠశాల వస్తే గ్రామీణ పిల్లలకు మంచి అవకాశాలు వస్తాయని, జిల్లాలో కేంద్రీయ విద్యాలయం, జవహర్ నవోదయవిద్యాలయం కోసం అవసరమైన స్థలం, సదుపాయా లు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగాఉందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆమోదం తెలపాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు.వరంగల్ ఎంపీ డా. కావ్య విజ్ఞప్తి పట్ల సానుకూలంగా స్పందించిన విద్యాశాఖ కార్యదర్శి సంజయ్ కుమార్ కేంద్రీయ విద్యాలయం,జవహర్ నవోదయవిద్యాలయం ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు.

# ఈ నెల 16న వరంగల్ లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

ఉత్తర తెలంగాణ కేంద్రంగా గొల్లకురుమల సాంస్కృతిక సమ్మేళనం

ముఖ్యాతిథిగా హాజరవనున్న హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

వరంగల్‌కు రానున్న గొల్లకురుమ సినీ రంగ కళాకారులు

రాజకీయాలకు అతీతంగా వేడుకలు.. యాదవ వెల్ఫేర్ ట్రస్ట్‌ట్రస్ట్ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు

**ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :** ఉద్యమాల పురిటి గడ్డ ఓరుగల్లులో 'యాదవ వెల్ఫేర్ ట్రస్ట్‌వరంగల్ వేదికగా కుడా మాజీ చైర్మన్ ఎస్. సుందర్ రాజ్ ఆధ్వర్యంలో ఈ 16న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు గొల్లకురుమలు భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ఉత్తర తెలంగాణ వేదికగా గొల్లకురుమల ఐక్యతను చాటేందుకు 'గొల్లకురుమ సాంస్కృతిక సమ్మేళనం' నిర్వహణకు కసరత్తు పూర్తయింది. తెలంగాణ రాష్ట్రంలోనే వరంగల్ నగరంలోని కాళోజీ కళాక్షేత్రంలో నిర్వహిస్తున్న భారీ వేడుకలకు హర్యానా మాజీ గవర్నర్, మాజీ కేంద్ర మంత్రి దత్తాత్రేయ ముఖ్యాతిథిగా, రాష్ట మంత్రి కొండా సురేఖ, స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి విశిష్ట అతిథులుగా హాజరవనున్నట్టు కుడా మాజీ చైర్మన్, యాదవ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ ఎస్. సుందర్ రాజ్ యాదవ్ ప్రకటించారు. ఐదువేల మంది వందే జగద్గురు భక్తులు హాజరయ్యే ఈ క్రిష్ణ తత్వంలో మండలి వైస్ చైర్మన్ బండా ప్రకాశ్, మండలి ప్రతిపక్ష నేత మధుసూధనాచారి, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యే నాగరాజు, కుడా చైర్మన్ వెంకట్రామిరెడ్డి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు వినయ్ భాస్కర్ లు భక్తి పారవశ్యులవనున్నట్టు సుందర్ రాజ్ యాదవ్ తెలిపారు. సినీరంగంలో పేరు ప్రఖ్యాతులు సంపాదిస్తున్న గొల్లకురుమ వర్ధమాన సినీ సంగీత దర్శకులు, రచయితలు, కవులు, గాయకులు, జానపద కళాకారులు వేడుకల్లో గొల్లకురుమ సంస్కృతి సంప్రదాయాలను కళ్లకు కట్టనున్నారని ప్రకటించారు. హనుమకొండ రాంగనగర్ లోని బీసీ భవన్ నుంచి కాళోజీ కళాక్షేత్రం వరకు సాగే శ్రీక్రిష్ణుడి శోభాయాత్రలో వేలాది మంది గొల్లకురుమలు, భగవత్ బంధువులు శోభాయాత్ర నిర్వహించనున్నట్టు, రెండు వేల మంది యువత, జానపద కళాకారుల ఆట పాటతో శ్రీక్రిష్ణుడి శోభాయాత్ర కొనసాగుతుందని సుందర్ రాజ్ యాదవ్ ప్రకటించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని జనగాం, మహబూబాబాద్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హనుమకొండ జిల్లాలకు చెందిన గొల్లకురుమలు పెద్ద ఎత్తున పాల్గొననున్నారని దానికి తగిన విధంగా యాదవ వెల్ఫేర్ ట్రస్ట్ ఏర్పాట్లు పూర్తి చేసిందని సుందర్ రాజ్ యాదవ్ తెలిపారు. రాజకీయాలకు అతీతంగా నిర్వహించే కార్యక్రమంలో కుల, మత, వర్గాలకు అతీతంగా ప్రజలు ఈ శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగస్వాములు అవుతున్నారని అన్నారు. శ్రీకృష్ణ జన్మాష్టమి, గొల్లకురుమ సాంస్కృతిక సమ్మేళనానికి సంబంధించిన వాల్ పోస్టర్ ను గొల్లకురుమ నేతల సమక్షంలో సుందర్ రాజ్ యాదవ్ ఆవిష్కరించారు. గొల్లకురుమల సంస్కృతి, సాహిత్య నేపథ్యం కలిగిన కరపత్రాలను ఈ సందర్భంగా గొల్లకురుమ ప్రతినిధులు విడుదల చేశారు.ఈ సందర్భంగా సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణలో మూడో సారి శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని, ప్రపంచమంతా వందే జగద్గురు మార్గంలో పయనిస్తోందని అన్నారు. వెస్టన్ కల్చర్ డామినేట్ చేస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో శ్రీకృష్ణుడి గీతబోధనలు ప్రజలకు ప్రబోధాలుగా మారుతున్నాయనే సత్యాన్ని, ప్రపంచమే అబ్బురపడే హైందవ సంస్కృతిని భావితరాలకు అందించాలనే సంకల్పంతో ఈ వేడుకలను నిర్వహిస్తున్నామని అన్నారు. కురుక్షేత్ర యుద్ధాన్ని నడిపి ధర్మ పరిరక్షణకు రక్షణ కవచంగా నిలిచి భగవత్ బంధువుడిగా నిలిచిన శ్రీకృష్ణుడు గొల్లకురుమల రక్త బాంధవుడని, ఆ పరమాత్ముడి డీఎన్ఏ, మా డీఎన్ఏ ఒక్కటే నని సుందర్ రాజ్ యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో గొర్రెల పెంపకందారుల ఫెడరేషన్ మాజీ చైర్మన్ కన్నెబోయిన రాజయ్య యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గిరబోయిన రాజయ్య, యాదవ వెల్ఫేర్ ట్రస్ట్ సభ్యుడు కెంచ కుమారస్వామి, కార్పొరేటర్ బొంగు అశోక్, అఖిల భారత యాదవ మహాసభ జనగాం జిల్లా అధ్యక్షుడు సిద్ధిరాజ్ యాదవ్, యాదవ మహాసభ నేతలు బుట్టి శ్యాం యాదవ్, ఎల్లావుల కుమార్ యాదవ్, రాజేందర్ యాదవ్,మాదం రజిని కుమార్ యాదవ్, దూడయ్య యాదవ్, చెన్నమల్లు యాదవ్, సమ్మయ్య యాదవ్, టి వై ఎస్ ఎస్ రాష్ట్ర నేతలు బొంగు రాజు యాదవ్, బోయిని బిక్షపతి యాదవ్, పర్వతాలు యాదవ్,కనక రాజు యాదవ్, ప్రమోద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజానికి తీవ్రమైన సమస్యగా మాదకద్రవ్యాల వినియోగం..

రెవెన్యూ అధికారి వై.వి. గణేష్

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో మాదకద్రవ్య దుర్వినియోగంపై అవగాహన కార్యక్రమం

**ప్రభాత వార్త సుబేదారి:** సమాజానికి తీవ్రమైన సమస్యగా మాదకద్రవ్యాల వినియోగంతో కలుగుతుందని, మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని అరికట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందని హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్ అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్ అధ్యక్షతన మాదకద్రవ్య దుర్వినియోగంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వాడకం సమాజానికి తీవ్రమైన సమస్యగా మారిందని, అందరూ దీనిపై అప్రమత్తంగా ఉండాలని, జీవితాన్ని చెడగొట్టే అలవాట్లకు బదులుగా లక్ష్యాలపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి మాట్లాడుతూ మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలలో నియమితంగా నిర్వహిస్తున్నామని, సమాజం నుండి మాదకద్రవ్యాలను నిర్మూలించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను మాట్లాడుతూ మాదకద్రవ్యాలు సమాజానికి, వ్యక్తులకు ప్రమాదకరమని, వాటి వినియోగం లేదా విక్రయం ఎక్కడైనా గమనించిన పక్షంలో సంబంధిత అధికారులకు తక్షణమే తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో విద్యాలత, మెప్మా అధికారి రజిత రాణి, జిల్లా పంచాయతీఅధికారి లక్ష్మీ మ్మ రమాకాంత్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఇతర శాఖల అధికారులతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.





# నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సమీక్ష సమావేశం

నర్సంపేట, ఆగస్టు 13, ప్రభాతవార్త

నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్ జి ఓ) నర్సంపేట పట్టణంలోని కార్యాలయ ఆవరణలో జిల్లా జనరల్ సెక్రటరీ చెన్నూరి రవి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మరియు వరంగల్ జిల్లా చైర్మన్ ద్యాగల శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ద్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నెల 16న నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్ జి ఓ) హన్మకొండ జిల్లా చైర్మన్ పద్మ మహిపాల్ అధ్యక్షతన హనుమకొండ లోని కాకతీయ యూనివర్సిటీ (కేయూ) క్రాస్ రోడ్డు వద్ద ఎల్ఐసి భవనం వెనక ఉన్న ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా కార్యాలయంలో సమావేశం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశమునకు ముఖ్య అతిథులుగా నేషనల్ చైర్మన్ అయిలినేని



శ్రీనివాసరావు, విశిష్ట అతిథులుగా నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మెరుగు బాబు యాదవ్, తెలంగాణ స్టేట్ చైర్మన్ నక్క గంగారాం, తెలంగాణ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ చందా మల్లయ్య, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ సందీప్ రావు, స్టేట్ జనరల్ సెక్రెటరీ నాగరాజ్ చౌహాన్, ముఖ్య సలహాదారులు దుర్గబాల రాజేశ్వరరావు, స్టేట్ కన్వీనర్ విశ్వనాధుల రమేష్, స్టేట్ మహిళా వైస్ ప్రెసిడెంట్ సౌమ్యశ్రీ, నార్త్ జోన్ ప్రెసిడెంట్ ప్రశాంత్ రావు లు హాజరవుతున్నారు. కావున ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన వరంగల్, హన్మకొండ, భూపాలపల్లి, ములు గు, మహబూబాబాద్, జనగామ జిల్లాల చైర్మన్ లతో పాటు కమిటీ సభ్యులు సకాలంలో హాజరు కావాలని శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. జిల్లా ఉపాధ్యక్షులు భేతి భాస్కర్, జిల్లా జనరల్ సెక్రటరీ చెన్నూరి రవి, జిల్లా కౌన్సిల్ మెంబర్స్ మద్దెల శ్యామ్ కుమార్, గుండు బాబ్జీ, కర్రి శివాజీ తదితరులు పాల్గొన్నారు.




## కొత్త రేషన్ కార్డులతో లబ్దిదారుల ఆనందోత్సవం

-కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్

చెన్నారావుపేట, ఆగస్టు 13, ప్రభాతవార్త



నూతన రేషన్ కార్డుల మంజూరితో లబ్దిదారుల్లో ఆనందం వెల్లివిరుస్తుందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సిద్దెన రమేష్ అన్నారు. ప్రభుత్వం నూతనంగా అమీనాబాద్ గ్రామంలో 50 కుటుంబాలకు నూతన రేషన్ కార్డులను మంజూరి చేసింది. వాటిని బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకే కట్టుబడి పనిచేస్తుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేదలకు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వక మోసం చేసిందన్నారు. కొత్త కార్డులతో ఎంతో మంది లబ్దిదారులకు మేలు జరిగిందన్నారు. రానున్న రోజుల్లో ప్రజలకు మరిన్ని సంక్షేమ అభివృద్ధి పథకాలు అందుతాయన్నారు. ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్, మార్కెట్ కమిటి డైరెక్టర్ ధీర అశోక్, మురహరి శంకర్, మొగులోజు దామోదర్, ఊరుగొండ వెంకన్న, మిల్కూరి దామోదర్‌రెడ్డి, గుండెబోయిన రమేష్, సింగరబోయిన రాజు, బండి దిలీప్, అమ్మ ఐలుమల్లు, మేకల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డ్రగ్స్‌పై అవగాహన

నర్సంపేట, ఆగస్టు 13, ప్రభాతవార్త



పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ముందుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సంపేట (అటానమస్)లో వైస్ ప్రిన్సిపల్ డా. బైరి సత్యనారాయణ అధ్యక్షతన కళాశాల విద్యార్థిని విద్యార్థులకు డ్రగ్స్ నిర్మూలన పై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ యువత మత్తు కు అలవాటు పడి తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు అని,చెడు అలవాట్ల వల్ల శారీరకంగా, మానసికంగా దెబ్బతింటున్నారని, సరఫరాదారులు పాఠశాలలు ,కళాశాలలు మరియు విశ్వవిద్యాలయాల ను టార్గెట్ చేస్తూ డ్రగ్స్ సరఫరా చేయడంతో ముఖ్యంగా విద్యార్థులు,యువత వీటి బారిన అధికంగా పడుతున్నారని,కావున తెలంగాణ ప్రభుత్వం డ్రగ్స్ పై ఉక్కు పాదం మోపడానికి తగిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు.యాంటి డ్రగ్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ రాంబాబు మాదకద్రవ్యాల నియంత్రణ పై అవగాహన కోసం తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో రూపొందించిన ప్రతిజ్ఞ ను విద్యార్థులతో చేయించారు. యాంటి డ్రగ్ సెల్ సభ్యులు డా.రాజీరు, డాక్టర్ సంధ్య, అకాడమిక్ కోఆర్డినేటర్ డా.కందాల సత్యనారాయణ, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ రహిమొద్దీన్,ఎస్ కమలాకర్, డా.సోమయ్య డా.గాయత్రి, ఎస్.రజిత, ఆర్.రుద్రాణి, డా.భద్రు, గణేష్,రమేష్,డా.గ్లోరి,మాధవి, నిజాం, రాకేష్, సతీష్ పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు

నెక్కొండ, ఆగస్టు 13, ప్రభాతవార్త



నెక్కొండ మండల గుండ్రపల్లి గ్రామానికి చెందిన గోపగాని శ్రీనాద్ వివాహ వేడుకకి మాజీ ఎంపీపీ గటిక అజయ్ కుమార్, నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డిలు హాజరై నూతన వదూవరులను ఆశీర్వదించారు. వారితో పాటు నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవు, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదునూరి సాయి కృష్ణ నర్సంపేట కోర్టు ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్, గన్ను కృష్ణ, పులి ప్రసాద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, సోల్లేటి రవి, కారింగుల సురేష్, మైనార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి అన్వర్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సింగం ప్రశాంత్ తులసిరామ్ నూతన వధూవరులను ఆశీర్వదించారు

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

నెక్కొండ, ఆగస్టు 13, ప్రభాతవార్త



భారీ వర్షాలు పొంచి ఉన్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని వరంగల్ జిల్లా డిపిఓ కల్పన అన్నారు. బుధవారం మండలములోని వివిధ గ్రామాలను సందర్శించినారు. రానున్న 24 గంటలలో భారీ వర్షాలు ఉన్నాయి అని వాతావరణ సూచనలు ఉన్నందున మండలంలోని వివిధ గ్రామాలలో పంచాయతీకార్యదర్శులు,మల్టీపర్పస్ వర్కర్లు ప్రజలకు అందుబాటులో ఉండి సహాయక చర్యలు చేపట్టాల్సిందిగా తెలియజేసినారు. శిధిలవస్థలో ఉన్న గృహాలలో నివసిస్తున్న వారిని, వారి బంధువుల ఇళ్లకు లేదా గ్రామ పంచాయతీ ఆఫీస్ కు లేదా స్కూళ్లలో వసతి ఏర్పాటు చేసుకొని ఉండవలసిందిగా తెలిపినారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి. డ్రైనేజీలో ఎప్పటికప్పుడు చెత్తను తీసివేయాలని నీరు ఎక్కడ నిల్వ ఉండకుండా చూడాలని, నీరు నిలిచిన ప్రదేశాలలో ఆయిల్ బాల్స్ వేయాలని తెలిపినారు. ఈరోజు డిపిఓ వెంకటాపురం, తోపనపల్లి, బొల్లికొండ గ్రామాలను సందర్శించి పంచాయతీ కార్యదర్శులకు మరియు మల్టీపర్పస్ వర్కర్లకు సానిటేషన్ విషయంలో ఎవరు కూడా అలసత్వం ప్రదర్శించరాదని తగు ఆదేశాలు జారీ చేసినారు. డిపిఓ మండల పర్యటనలో మండల పంచాయతీ అధికారి జి.దయాకర్, కార్యదర్శులు శిరీష మరియు పెంటయ్య, పాల్గొన్నారు.

## ఆర్టీసీ డిపోలో మాధక ద్రవ్యాల నిర్మూలన పైన అవగాహన

నర్సంపేట, ఆగస్టు 13, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపోలో ఉద్యోగులకు మాధక ద్రవ్యాల నిర్మూలనపై డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ బుధవారం అవగాహన కల్పించారు. అందరితో వినియోగించకుండా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం రాఖీ పండుగ సందర్భంగా ఉద్యోగులు ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా డ్యూటీ చేసి డిపో ఆధాయానికి కృషి చేసినందుకు మిఠాయి పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో సూపరెండెంట్ రంజిత్, సెక్యూరిటీ హెడ్ వీరా రెడ్డి, ఆఫీస్ స్టాఫ్, గ్యారేజ్ స్టాఫ్, సూపర్ వైజర్ లు మరియు డిపో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## జీవో నెంబర్ 2ను సవరించాలి

చెన్నారావుపేట, ఆగస్టు 13, ప్రభాతవార్త



ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్‌లలో ఆటంకంగా ఉన్న జీవో నెంబర్ 2ను సవరించాలని తెలంగాణ గిరిజనుల ఉద్యోగుల సంక్షేమ సంఘం పేర్కొంది. ఈ మేరకు ఉద్యమనేత మాదిగ హక్కుల పోరాట సమితి వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగను కలిసి సమస్యను విన్నవించుకున్నారు. ఉద్యోగుల ఉపాధ్యాయుల ప్రమోషన్ల రిజర్వేషన్ల అమలులో జీవో నెంబర్ 2లోని అదక్షని అనే పదాన్ని సాకుగా చూపుతున్నారన్నారు. దీని ద్వారా ఎస్టీ, ఎస్సీ ఉద్యోగులకు ఆటంకం ఏర్పడుతుందన్నారు. కేవలం 15, 10 శాతానికే పరిమితం చేస్తున్నారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2003లో తీసుకొచ్చిన జీవోను సవరించాలన్నారు. దీనిపై ఉద్యమకారుడిగా ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు న్యాయం జరిగేలా చూడాలని వారు పేర్కొన్నారు.

## దుగ్గొండిలో ఘనంగా పోచమ్మ బోనాలు

దుగ్గొండి, ఆగస్టు 13, ప్రభాతవార్త

మండల కేంద్రంలో అంగరంగ వైభవంగా పోచమ్మ బోనాలను బుధవారం చేశారు. గృహాలను శుభ్రం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు బోనం ఎత్తుకొని ఊరిచివర ఉన్న పోచమ్మ ఆలయాలనికి వెళ్లి ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు. పిల్లా పాపలు బాగుండాలని, వర్షాలు బాగా కురిసి సమృద్ధిగా చెరువులు నిండి, పంటలు బాగా పండాలని దేవున్ని వేడుకున్నారు.




## ఆదర్శలో వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు

**-గోపికలు, శ్రీకృష్ణుడి వేషాధారణలతో ఆకట్టుకున్న చిన్నారులు**

**-ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు**

కాటారం, ఆగష్టు 13, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ఆదర్శ హైస్కూల్లో బుధవారం ముందస్తుగా కృష్ణాష్టమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు వేసిన గోపికలు, శ్రీకృష్ణుడి వేషధారణలతో పలువురిని ఆకట్టుకున్నాయి. ఉట్టి కొట్టే కార్యక్రమంలో చిన్నారులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఛైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.



## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

కాటారం, ఆగష్టు 13, ప్రభాతవార్త



కాటారం మండలంలో పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆశీర్వదింపజేశారు. మద్దులపల్లిలోని బిఎల్ఎం గార్డెన్‌లో పున్నం దేవయ్య కూతురు రాజ్యలక్ష్మి -శ్రావణ్ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదింపజేశారు. కాటారం బిఎల్ఎం గార్డెన్ లో మహదేవపూర్‌కు చెందిన చిలుముల మహేష్-హారతి వివాహ వేడుకల్లో, కాటారం దుబ్బగూడెంలో కొండ పోచయ్య పుత్రుడు సురేష్ -మల్లేశ్వరి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదింపజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. వారి వెంట బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, బిఆర్ఎస్ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, సౌజన్య రెడ్డి, పంతకాని సడవలి, కొండగోర్ల వెంకటస్వామి, జవ్వాజి తిరుపతి, తోంబర్ల వెంకట రమణ, జక్కు శ్రావణ్, ఉప్పు సంతోష్, వంగల రాజేంద్ర చారి, లక్మయ్య, గంట శ్రావణ్, మానేం రాజాబాపు, దుర్గారావు, కొండపర్తి రమేష్, పైడాకుల మహేందర్, చకినాల ప్రశాంత్, బోడ తిరుపతి, అజ్మీరా దేవా, కొండ తిరుపతి, బిఆర్ఎస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అటవీ గ్రామాల్లో నిలిచి పోయిన రాకపోకలు

**-వాగులో కొట్టుకుపోయిన ఆటో లభ్యం**

**-నీట మునిగిన పొలాలు, చేనులు**

**-ఆకలితో అటమటిస్తున్న అటవీ గ్రామాల ప్రజలు**

**-ఉగ్రరూపం దాల్చిన పెద్దవాగు, కోనంపేట అలుగు వాగు**

**-ప్రజలను అప్రమత్తం చేస్తున్న అధికారులు.**

మహాముత్తారం, ఆగష్టు 13, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలోని అటవీ గ్రామాల్లో



గల వాగులు, వంకలు కురుస్తున్న వర్షాల నేపథ్యంలో పొంగిపొర్లుతున్నాయి. గత రాత్రి కురిసిన వర్షానికి పలిమెల మండలం మోదేడు గ్రామానికి చెందిన మేకల మధూకర్ అనే వ్యక్తితో పాటు ఆటో గల్లంతైంది. కాగా మధూకర్ చాకచక్యంగా బయటపడగా ఆటో ఆచూకీ మంగళవారం లభ్యం కాలేదు. బుధవారం ఆటో వరద ఉధృతి నుండి బయటపడింది. ఇప్పటికే మండలంలోని కేశవపూర్-పెగడపల్లి మధ్యగల పెద్దవాగు ఉగ్రరూపం దాల్చుతుంది. అదేవిధంగా మండలకేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలోని కోనంపేట అలుగువాగు రోడ్డుపై నుండి ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో రవాణా వ్యవస్థ స్థంభించి పోయింది. ప్రజలు ఎక్కడి వారు అక్కడే ఉండిపోయారు. రోడ్డు దాటకుండా వాగులు ఉప్పొంగుతుండడంతో జీవన వ్యవస్థ రెండు రోజుల నుండి అస్తవ్యస్తంగా తయారైంది. రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబాలు రోజు వారీ కూలీకి పోతేనే నోట్లోకి ఇంత ముద్ద దిగాల్సిన కుటుంబాలు ఆకలితో అలమటిస్తున్నారు. మారుమూల అటవీ గ్రామంలో అనేక మంది గిరిజనులు, ఇతరుల కుటుంబాలు ఆగమ్యగోచరంగా మారిపోయాయి. విద్యార్థులు కొంతమంది సాహోసోపేతంగా వాగులు దాటి బడులకు చేరుకున్నారు. కొంతమంది మాత్రం రోడ్డుదాటలేక ఎక్కడి వారు అక్కడే ఉండిపోయారు. బడులకు వెళ్లాల్సిన విద్యార్థులకు బడులకు వెళ్లకుండా ఉండిపోయారు. అంతేగాకుండా ఏదైనా ఉపాధి దొరుకుతుందని రోజు వారి కూలీ పోయే వ్యవసాయ కూలీలు సైతం వరదల కారణంగా నిమ్మకుండి పోయారు. దీంతో ఆకలితో అలమటిస్తు పస్తులుండాల్సిన పరిస్థితి ఉంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాతో మూడు రోజుల పాటు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేయడంతో జిల్లా, మండల యంత్రాంగం అప్రమత్తమై ఎప్పటికప్పుడూ సూచనలు చేస్తోంది. కాగా ఇప్పటికే అధికార యంత్రాంగం వాగులు పొంగి ప్రవహిస్తున్న నేపథ్యంలో ఎవరూ కూడా సాహసం చేసి దాటవద్దని సూచనలు చేస్తూ గ్రామ పంచాయతీల పరిధిలోని వాగుల వద్ద పర్యటిస్తూ ప్రజలకు సూచనలు చేస్తున్నారు. అంతేగాకుండా వాగులకు అడ్డంగా రోడ్డు దాటకుండా భారీ వాహనాలను అడ్డుపెడుతూ ప్రమాద హెచ్చరికలు జారీ చేస్తున్నారు.



# రైతు శ్రేయస్సే ప్రధాన ధ్యేయం

**-ఏఎంసి ఛైర్‌ఫర్సన్**

**పంతకాని తిరుమల-సమ్మయ్య**

కాటారం, ఆగష్టు 13, ప్రభాతవార్త

కాటారం వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో బుధవారం జరిగిన మొట్టమొదటి సర్వసభ్య సమావేశంలో ఏఎంసీ పరిధిలోని రైతుల అభివృద్ధి సంక్షేమానికై చేపట్టాల్సిన అంశాలపై కమిటీ క్షుణంగా చర్చించారు. పలువురు డైరెక్టర్లు ఏఎంసి వైస్ చైర్మన్ బ్రహ్మారెడ్డిల సూచన మేరకు పలు తీర్మానాలు చేశారు. ఏఎంసి 12-9 ఎకరాల స్థలాన్ని కబ్జాదారుల నుండి స్వాధీన పరచుకొని సరిహద్దు గోడ నిర్మించాలని పాలకవర్గం తీర్మానం చేశారు. రైతులు పశువులకు వైద్య శిభిరాలు ఏర్పాటు చేయాలని, ఏఎంసిలో రైతులకు మరుగుదొడ్ల సౌకర్యం, త్రాగునీటి



సౌకర్యం కల్పించాలని, కోల్డ్ స్టోరేజ్ గోడౌన్స్, ఫుడ్ ప్రాసెస్ యూనిట్స్ నిర్మించడానికి ప్రభుత్వం నుంచి సహాయము కోరాలని తీర్మానించారు. స్టడీ టూర్ ఏర్పాటు చేసి ఉత్తమ కమిటీని సందర్శించి మెరుగైన పాలన చేయాలని నిర్ణయించారు. చెక్ పోస్టలను బలోపేతం చేస్తూ నిరంతర నిఘా పెంచి మార్కెట్‌కు ఆదాయం పెరిగేలా చూడాలని తీర్మాణం చేశారు. రైతు ట్రాన్స్ఫార్మర్ రిపేర్‌లో జరుగుతున్న ఆలస్యానికి, లూజ్ వైర్ సమస్యలపై స్పందించేలా ప్రత్యేక ప్రణాళికతో కమిటీ ముందుకు వెళ్లాలని తీర్మానించారు. ఏఎంసి ప్రాంగణంలో గార్డెనింగ్ చేపట్టి సిసి రోడ్డు నిర్మించి రైతులకు సౌకర్యాలు మెరుగుపరచాలని తీర్మానించారు. అనంతరం సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకు పిఏసిఎస్ యూరియ గోడౌన్ ను పరిశీలించి పాలకవర్గం రైతులకు సక్రమంగా పంపిణీ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. నానో యురియా వాడాలని రైతులను కోరారు. అనంతరం ఛైర్‌ఫర్సన్ తిరుమల-సమ్మయ్య మాట్లాడుతూ.. మంత్రి శ్రీధర్ బాబు సహాయ సహకారాలతో కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచి సబ్ డివిజన్ రైతుల ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. సెక్రటరీ లా షరీఫ్, వైస్ చైర్మన్ చినాల బ్రహ్మారెడ్డి, పాలకవర్గ డైరెక్టర్లు తిరుపతి రావు, శ్రీనివాస్, రమేష్, రామకృష్ణ, షరీఫ్, రాజారాం, రాజయ్య, శ్రీనివాస్ రెడ్డి, సడవలి, మహదేవపూర్ ఏడిఎ శ్రీపాల్ తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ ఛైర్‌ఫర్సన్‌కు సన్మానం

కాళేశ్వరం, ఆగష్టు 13, ప్రభాతవార్త

ఇటీవలే కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్‌ఫర్సన్‌గా ఎన్నికైన పంతకాని తిరుమల-సమ్మయ్యలను మహాదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, త్రివేణి సంగమం పురోహితులు మాడుగుల పవన్ శర్మ బుధవారం కాటారంలో శాలువాతో



సన్మానించారు. వీరి నియమానికి కృషి చేసిన ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# దొంగ ఓట్లతో గద్దెనెక్కిన బిజెపి గద్దె దిగాలి

**-ప్రజాస్వామ్య పరిరక్షణకై పోరాడుతున్న రాహుల్‌కే ప్రజా సంఘాల మద్దతు..**

**-రాజ్యాంగ శక్తుల ఐక్యతతోనే ప్రజాస్వామ్య రక్షణ..**

**-ప్రజాసంఘాల నాయకుడు పీక కిరణ్**



కాటారం, ఆగస్టు 13, ప్రభాతవార్త

దొంగ ఓట్లతో గద్దెనెక్కిన బిజెపి గద్దె దిగాలని,ప్రజాస్వామ్య పరిరక్షణకై పోరాడుతున్న రాహుల్‌కే ప్రజా సంఘాల మద్దతు ఉంటుందని, రాజ్యాంగ శక్తుల ఐక్యతతోనే ప్రజాస్వామ్య రక్షణ సాధ్యమని ప్రజాసంఘాల నాయకుడు పీక కిరణ్ అన్నారు. ఈసందర్భంగా కిరణ్ మాట్లాడుతూ..ప్రజాస్వామ్యంలో ఎన్నికలు లేవని, ఎన్నికల్లో ప్రధాన పాత్ర పోషించే ఓట్లను తారుమారు చేసి దొంగ ఓట్లతో గద్దెనెక్కిన బిజెపి ప్రభుత్వం వెంటనే దిగిపోవాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా జరగాల్సిన సార్వత్రిక ఎన్నికలను ఇవిఎంల ద్వారా నాశనం చేయడంతో పాటు దొంగ ఓట్లను నమోదు చేసి అక్రమ పద్ధతిలో గెలిచి రాజ్యమేలుతున్న బిజెపి ప్రభుత్వం వెంటనే గద్దె దిగి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కిరణ్ డిమాండ్ చేశారు. దొంగ ఓట్ల కుంభకోణాన్ని కళ్ళకు కట్టినట్లు బట్టబయలు చేసిన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి దేశంలోని ప్రగతిశీల ప్రజాస్వామ్య శక్తులు అండగా నిలవాలని వారు పిలుపునిచ్చారు. భారతదేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడుతున్న శక్తులన్ని ఐక్యం కావాలని, ఇవిఎంలు రద్దయ్యేవరకు పోరాడాలని పిలుపునిచ్చారు. గత 20సంవత్సరాల నుండి బ్యాంగెఫ్ లాంటి సంస్థలు ఇవిఎంల రద్దు కోసం పోరాటం చేస్తున్న దొడ్డి దారిన అధికారంలోకి రావడానికి అలవాటుపడిన పాలకవర్గాలు ఇవిఎంలను వీడడం లేదని అన్నారు. దేశంలో బలమైన ప్రతిపక్ష స్థానంలోనున్న కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి నేడు ఇవిఎంలను రద్దు చేసి బ్యాలెట్ ద్వారా ఎన్నికలు నిర్వహించాలని పోరాడడం మంచి పరిణామమని అన్నారు. ఇవిఎం రద్దుతో పాటు దొంగ ఓట్లను తొలగించడం కోసం జరిగే పోరాటంలో రాజ్యాంగ శక్తులు రాహుల్‌కు అండగా నిలవాలని కిరణ్ పిలుపునిచ్చారు. దొంగ ఓట్ల కుట్ర, రాజ్యాంగ రక్షణ, ఇవిఎంల రద్దుకై గ్రామ గ్రామాన జరిగే చైతన్య పోరాటంలో ప్రజా సంఘాలు ముందు వరుసలో ఉంటాయని తెలిపారు. దొంగ ఓట్ల కుట్రలో భాగమైన అధికారులను అరెస్టు చేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని అన్నారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు అక్కల బాపు యాదవ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## నల్లబెల్లం, పటిక ధ్వంసం

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్, గూడూరు స్టేషన్‌లలో గత సంవత్సరం నుండి నాటు సారాయి తయారీ కొరకు రవాణా చేస్తూ పట్టుబడిన 500కిలోల నల్లబెల్లం, 50కిలోల పటికను వరంగల్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ అంజన్‌రావు ఆదేశాల మేరకు జిల్లా ఎక్సైజ్ అధికారి బి.కిరణ్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక మున్నేరు వాగులో నల్లబెల్లం, పటికను పారవేసి ధ్వంసం చేశారు. డిఎస్పి తిరుపతిరావు, రూరల్ సిఐ, దోర్నకల్ సిఐ, గార్ల-బయ్యారం సిఐలు, ఎస్సైలు, మహబూబాబాద్, గూడూరు ఎక్సైజ్ సిఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## వర్షాల వేళ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

పర్వతగిరి, ఆగస్టు 13, ప్రభాతవార్త



వర్షాల వేళ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో మాలోతు శంకర్ నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పోలుకమ్మ చెరువును సందర్శించి పరిశీలించారు. నీటిమట్టం కట్టకు సమాంతరంగా ఉన్నందున ప్రజలు ఎవరు చెరువు వైపు వెళ్లకూడదని సూచించారు. కల్లెడ వైపు వెళ్లే బైపాస్ రోడ్ లో కాలువలో ఉన్న పిచ్చి చెట్లు చెత్తను జెసిబి తో తొలగించేసారు. పంచాయతీ కార్యదర్శి రఘు, కారోబార్ మేడిశెట్టి కరుణాకర్ పాల్గొన్నారు.

## నీటిలో కొట్టుకుపోయిన మృతదేహం లభ్యం

పర్వతగిరి, ఆగస్టు 13, ప్రభాతవార్త



పర్వతగిరి మండలం రోల్లకల్ గ్రామానికి చెందిన కందికట్ల ఉప్పలయ్య(70) సోమవారం రోజున సాయంత్రం ఆరు గంటల ప్రాంతంలో బర్లను కొట్టుకొని వాగు దాటుతుండగా ప్రమాదవశాత్తు వాగులో పడిపోయాడు. సమయం అవుతున్న కానీ ఇంటికి రాకపోవడంతో కుటుంబీకులు ఆందోళన చెంది పోలీసులకు సమాచారం ఇచ్చి గ్రామస్తుల సహాయంతో నిన్నంతా గస్తీకాసిన కనిపించకపోవడంతో పోలీసు వారు ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలను పిలిపించి గాలింపు చేపట్టగా బాడీ మూడో రోజు గుర్తించడం జరిగింది. స్వేరోస్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల ప్రవీణ్, గోగుల బాబు, ఎర్రవెల్లి వెంకటేశ్వరరావు, గ్రామస్తులు సహకారంతో బుధవారం మృతదేహం ఆచూకీ లభ్యమయింది.

## హిస్టరీ అండ్ కల్చర్ ఆఫ్ గొల్లాస్ ఇన్ తెలంగాణ పుస్తకావిష్కరణ

*ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 13 ప్రభాతవార్త :*



కాకతీయ విశ్వవిద్యాలయ చరిత్ర విభాగ పరిశోధకుడు డాక్టర్ పోతర్నేని తిరుపతి సంపాదకీయంలో వచ్చిన హిస్టరీ అండ్ కల్చర్ ఆఫ్ గొల్లాస్ ఇన్ తెలంగాణా పుస్తకాన్ని వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం, సోషల్ విభాగాల డీన్ ఆచార్య బి.సురేష్‌లాల్, డాక్టర్ పి.తిరుపతి గైడ్, కాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి.మనోహర్ పాల్గొన్నారు. డాక్టర్ తిరుపతిని పలువురు బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

## పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

దుగ్గొండి, ఆగస్టు 13, ప్రభాతవార్త



పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని రేకంపల్లి గ్రామంలో బుధవారం నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను ఇజ్జగిరి జయ చేరాలు గృహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ గృహాలను అందేవిధంగా చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నిరుపేదలకు వరం లాంటిదన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేయగానే ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన పరుచాలన్నారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే విధంగా నిరంతరం పాటుపడాలన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష్, మాజీ సర్పంచ్ ఎర్రల్ల బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ల చెన్నూరి కిరణ్‌రెడ్డి, ఒలిగె నర్సింగరావు, హింగోలి రాజేశ్వర్‌రావు, నాయకులు మట్ట రాజు, రొట్టె రమేష్, దంజ్యానాయక్, రామారావు, జంగిలి రవి, అజ్మీర రవీందర్, నల్ల వెంకటయ్య, పొగాకు వెంకటేశ్వర్లు, బొమ్మినేని భరత్‌రెడ్డి, మాదాసి సాంబయ్య, రాజేష్, సుకినె నాగరాజు, సుకినె శ్రీను, ప్రశాంత్, సురేందర్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.



## చిన్నపిల్లలకు టీకాలు వేయించాలి

దుగ్గొండి, ఆగస్టు 13, ప్రభాతవార్త



చిన్నపిల్లలకు టీకాలు తప్పకుండా వేయించాలని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండలంలోని వెంకటాపురం గ్రామంలో బుధవారం టీకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నపిల్లలు తప్పిపోకుండా ప్రతి ఇంటికి వెళ్లి టీకాలు వేయించే విధంగా చేయాలన్నారు. చిన్న పిల్లలకు టీకాలు వేయిస్తే దనుర్వాతం, కోరింతదగ్గు రావన్నారు. గ్రామాల్లో గర్భిణీ స్త్రీల నమోదు తప్పకుండా చేయాలన్నారు. ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన పరుచాలన్నారు. కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. దోమలు రాకుండా దోమతెరలు వాడాలన్నారు. కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. హెచ్ఈవో సాంబయ్య, ఏఎన్ఎం రజిత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా ముత్యాలమ్మ బోనాల పండుగ

చిన్నగూడూరు,ఆగస్టు13,ప్రభాతవార్త:

చిన్నగూడూరు మండలకేంద్రంతో పాటు పగిడిపల్లి గ్రామంలో బుధవారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని మహిళలందరు ఉదయాన్నే తలంటు స్నానాలు ఆచరించి మట్టికుండను అందంగా అలంకరించుకొని నైవేద్యాన్ని తయారుచేసుకున్నారు. బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా ముత్యాలమ్మ ఆలయానికి చేరుకొని తమ వెంట తెచ్చిన నైవేద్యం, చీరె, సారెతో బోనాలు చెల్లించుకున్నారు. పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని, గ్రామస్తులందరూ సుఖసంతోషాలతో జీవించాలని తల్లిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# జాతీయ రహదారి మరమ్మత్తులు వేగవంతం. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

## మల్లంపల్లి,ములుగు జాతీయ రహదారి పనులను పర్యవేక్షిం చిన కలెక్టర్.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** , ఇటీవలి భారీ వర్షాల ప్రభావంతో జాతీయ రహదారి163 పై మల్లంపల్లి మరియు జాకారం మధ్య ఉన్న ఎస్ ఆర్ ఎస్ పి కెనాల్‌పై పాత వంతెన ధ్వంసమైన సంగతి పాఠకులకు విధితమే. దీంతో వాహన రాకపోకలకు అంతరాయం ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు గురవు తున్నారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని నేషనల్ హైవే అధికారులు తాత్కాలిక వంతెన నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించి రెండు రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. తాత్కాలిక వంతెన పూర్తయ్యే వరకు డైవర్షన్ మార్గాలు తాత్కాలిక వంతెన పనులు పూర్తయ్యే వరకు మల్లంపల్లి–ములుగు మార్గంలో వాహన రాకపోకలు వివిధ మార్గాలలో మళ్లించ బడతాయని, ప్రయాణికులు ట్రాఫిక్ పోలీసులకు సహకరించి, వారు సూచించిన మార్గాలను అను సరించాలన్నారు. 1. వరంగల్ నుండి ములుగు భారీ వాహనాలువెళ్లే దారి: గూడెప్పాడు, పరకాల,రేగొండ, జంగాలపల్లి మీదుగా ప్రయాణించాలి.తిరుగు దారి: జంగాలపల్లి, రేగొండ, పరకాల, గూడెప్పాడు మీదుగా ప్రయా ణించాలి.2. వరంగల్ నుండి ములుగు,ఏటూరునాగారం ఆర్టీసీ బస్సులు, కార్లు,టూ వీలర్లు వెళ్లే దారి: మల్లంపల్లి, శ్రీనగర్, పందికుంట, ములుగు మీదుగా ప్రయాణించాలి.తిరుగు దారి: జాకారం, అబ్బాపూర్, గోరుకొత్తపల్లి, వరంగల్ వెళ్లాలి.3.నర్సంపేట నుండి ములుగు ఆర్టీసీ బస్సులు, కార్లు వెళ్లే దారి: మల్లంపల్లి,శ్రీనగర్, పందికుంట మీదుగా వెళ్లాలి. తిరుగు దారి: పందికుంట, శ్రీనగర్, మల్లంపల్లి రావాలి.4. నర్సంపేట నుండి ములుగు వెళ్లే భారీ వాహనాల దారి:వరంగల్, గూడెప్పాడు, పరకాల, రేగొండ, జంగాలపల్లి. తిరుగు దారి: జంగాలపల్లి, రేగొండ, పరకాల, గూడెప్పాడు, వరంగల్ వెళ్లాలి.ఆర్టీసీ ప్రయాణికుల సౌకర్యం, ఆర్టీసీ బస్సులు మల్లంపల్లి, శ్రీనగర్, పందికుంట గ్రామాల ద్వారా మళ్లించబడతాయి. ఈ మార్గంలో భారీ వాహనాలకు అనుమతి లేదని సంబంధిత అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో డి.ఎస్.హెచ్. కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం..

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో(వెంకటాపురం) ప్రభాత వార్త,**



జిల్లా కలెక్టర్ ఆదేశాలతో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వెంకటాపురం మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మండలంలో ఉన్న ప్రతి మహిళ స్వయం సహాయసంఘంలో చేరాలని రాష్ట్రం ప్రభుత్వం ఈనెల 15 వ తారీకు నుండి 30 తేదీ వరకు పక్షోత్స వాలు మండలంలో నిర్వహిస్తుందని డిఆర్డిఏ,ఎస్ఈఆర్పి,ఏపిఎం కాల్వ అప్పారావు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో స్పెషల్ డ్రైవ్ చేపట్టి ప్రతి మహిళను స్వయం సహాయక సంఘంలో చేర్పించాలన్నారు.వృద్ధుల సంఘాలు, దివ్యాంగ సంఘాలు, కిషోర బాలికల సంఘాలు కొత్తగా ఏర్పాటు చేస్తామన్నారు.మహిళలు సంఘాల్లో చేరడం వలన తక్కువ వడ్డీకి రుణాలు వస్తాయన్నారు.రుణానికి వడ్డీ లేని రుణం(విఎల్ఆర్) రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వర్తింప చేస్తుందన్నారు.సంఘంలో ఉన్న సభ్యురాలికి మరణం సంభవించినట్లయితే 2 లక్షల వరకు రుణ భీమా,10 లక్షల వరకు ప్రమాద బీమా రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని తెలియ జేశారు. ఈ సదవకాశాన్ని మండలంలో ఉన్న ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు పాయల నాగమణి ,సిసిలు నరసయ్య, సమ్మయ్య, కుడికాలు వెంకటలక్ష్మి, కోటిపల్లి వెంకటలక్ష్మి, ఎం ఎం ఎస్ సిబ్బంది స్వప్న వివోఏలు, గ్రామ సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

# అందరికీ చదువు మనందరి బాధ్యత

## మండల విద్యాధికారి జి వి వి సత్య నారాయణ



**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం),ప్రభాతవార్త** మడల కేంద్రం లో మండల విద్యాధికారి జివివి సత్యనారాయణ ఆధ్వర్యంలోనవ భారత్ సాక్షరాత (ఉల్లాస్ )కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధి కారి జివివి సత్యనారాయణ మాట్లాడారు.భారత ప్రభుత్వం సహకారం తో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రజలందరికి(18 సం నిండిన వయోజనులు) చదవడం రాయడం వచ్చి ఉండాలనే ఉద్దేశంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉల్లాస్ అనే కార్యక్రమాన్ని ముందుకు తీసుకు వచ్చిందని ఆయన తెలిపారు. దీనిలో భాగంగా ఆవాస ప్రాంతాలలో చదవడం,రాయడం రాని వారిని గుర్తించడం జరుగుతుందన్నారు. చదువు నేర్పించడానికి వాలంటరీ టీచర్స్ ను గుర్తించడం జరిగిందని అన్నారు. గ్రామ స్థాయి లో శిక్షణ ఇవ్వడానికి గ్రామస్థాయి ఉత్సాహం వున్న టీచర్ కు ఉత్సాహ వివో కి మండల స్థాయిలో శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు.ఇందులో భాగం గానే 10 వ తరగతి, ఇంటర్ పూర్తి చేయలేక పోయిన వారు ఓపెన్ స్కూల్ ద్వారా అవకాశం కల్పిస్తున్నారని పేర్కొన్నారు. తక్కువ ఫీజు తో పదవతరగతి, ఇంటర్ పూర్తి చేసుకోవచ్చు అని తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంకటాపురం లో ఓపెన్ స్కూల్ సెంటర్ ఉందని తెలియ చేశారు.ఈ కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్ ఎల్ రాజు,బి అశోక్ ,పి సూర్య నారాయణ,సి ఆర్పీ, సిసిఎస్ సెర్ప్, ఏపిఎం అప్పారావు,పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దు

## చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

## ములుగు జిల్లా రవాణా శాఖ అధికారి బొరగడి శ్రీనివాస్

**ప్రభాతవార్త, ములుగు జిల్లా బ్యూరో:** యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని ములుగు జిల్లా రవాణా శాఖ జిల్లా అధికారి బొరగాడి శ్రీనివాస్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మాదక ద్రవ్యాల నిరోధక అవగాహన కార్యక్రమంలో రవాణా శాఖ జిల్లా అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ.. యువత మత్తు పదార్థాలకు బానిసై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని యువతకు సూచించారు. గంజాయి అలాంటి మత్తు పదార్థాలు సరఫరా చేస్తున్నా వ్యక్తుల సమాచారం తెలిస్తే పోలీసులకు తెలపాలని అన్నారు. ఈ సమావేశానికి హాజరైన వారందరితో నేను మాదక ద్రవ్యాలపై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని, నేను డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ నాతో పాటు ఏ ఒక్కరు డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని, డ్రగ్స్‌అమ్మకం, కొనుగోలు, అక్రమ రవాణా చేసే వ్యక్తులు సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తానని, నేను డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని యువతతో కలిసి మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ కార్యాలయ సిబ్బందిలు, యువత, తదితరులు పాల్గొన్నారు.





# ములుగు వార్త

# క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షల పై అవగాహన

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో (వెంకటాపురం) ప్రభాత వార్త,**



ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సమగ్ర క్షయ నిర్మూలనా కార్యక్రమం నూగూరు గ్రామ పంచాయతీలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మధుమేహం, రక్తపోటు,పూర్వ వ్యాధిగ్రస్తులుఅనుమానిత లక్షణాలు ఉన్న వారిని గుర్తించి సమగ్ర క్షయ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ నిర్ధారణ పరీక్షలు 22 మందికి నిర్వహించి ఎక్స్రే కొరకు 9 మందిని బుధవారం రోజు 9 గంటలకు నూగూరు నుండి సిహెచ్ఎంసి ఏటూరు నాగారం పంపుతున్నామని క్షయ సూపర్ వైజర్ కోటిరెడ్డి తెలిపారు. వ్యాధి లక్షణాలు రెండు వారాలు మించి దగ్గు, జ్వరం, ఆకలి మంద గించుట, నీరసం, లాంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్య శాలకు రావాలని వారికి ఏఎన్ఎం,ఆశ కార్యకర్తలు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్య క్రమంలో పాల్గొన్నవారు పంచాయతీ సెక్రెటరీ వేణు,డిపిసి రాజు,పి హెచ్ ఎన్ ఏకలక్ష్మీ, హెచ్ ఇ ఓ కోటిరెడ్డి, క్షయ సూపర్వైజర్ వెంకటేశ్వర రావు, ఏఎన్ఎంస్వరూప,సరస్వతి,ఆశా కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# జాతి ఐక్యత కోసం అందరూ కలిసి రావాలి

## మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్

## నూతన వధూవరులకు పెద్దమ్మతల్లి చిత్రపటం బహుకరణ



**ప్రభాతవార్త, ములుగు జిల్లా బ్యూరో:** జిల్లాలోని ఇంచెర్ల గ్రామానికి చెందిన మామిడి అశోక్ వసంత దంపతుల కూతురు వాణి ముదిరాజ్ వివాహ వేడుకకు ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్ లు ముఖ్య అతిథిలుగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి ముదిరాజుల కుల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి చిత్రపటం బహుకరించారు. అనంతరం పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. కుల బంధువులతో ముచ్చటించి యోగక్షేమాలు అడిగి తెలుసుకొని కులస్థితిగతులను వివరించారు. ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్, మెపా ములుగు జిల్లా అధ్యక్షులు అచ్చునూరు కిషన్ ముదిరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల నాగరాజు ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షుడు భూమా నరేష్ ముదిరాజ్, సతీష్, ఎర్ల వెంకన్న ముదిరాజ్, కళాళి అనిల్ ముదిరాజ్, మామిడి రాములు ముదిరాజ్, కడాసుల రామన్న ముదిరాజ్, రాజు, శ్రీనివాస్ లతో పాటు బంధువులు, స్నేహితులు, పాల్గొన్నారు.

# ఘనంగా ముత్యాలమ్మ బోనాల పండుగ

**గోవిందరావుపేట ప్రభాతవార్త**

పసర రాంపూర్ లో గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లికి ప్రజలు బోనమెత్తారు. ఉత్తరాభాద్ర నక్షత్ర యుక్త బహుళ పంచమి ఆశ్లేష కర్తే రెండవ పాదం బుధవారం ఉదయం విశ్వ బ్రాహ్మణులు ముత్యాలమ్మ అమ్మవారికి శుద్ధోదక స్నానం, వస్త్రా భరణములు, అలంకరణ చేసి ఘనంగా బోనాలు,ధూప దీప నైవేద్యములు సమర్పించారు. అలాగే మధ్యాహ్నం రెండు గంటల సమయంలో గ్రామంలో ప్రతి ఇంటి నుంచి బోనం తయారు చేసుకొని మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలతో, డప్పుల ,చప్పుళ్లతో, వాయిద్యాల డీజే సందడితో, ముత్యాలమ్మ ఆలయానికి గ్రామస్తులంతా చేరుకున్నారు. గ్రామస్తులు వర్షాలు బాగా కురిపించి, పంటలు బాగా పండాలని, ప్రజలు సుఖసంతోషాలతో ఉండేలా చూడాలని, మొక్కులు చెల్లించామని గ్రామ పెద్దలు గ్రామస్తులు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు, విశ్వబ్రాహ్మణులు పాల్గొన్నారు.

# పేదింటి కల నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు



**ప్రభాతవార్త వాజేడు** పేదింటి కల నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్య యమని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు అన్నారు. బుధవారం వాజేడు మండలంలో పర్యటించిన ఆయన పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో మంజూరైన ఇందిరమ్మ గృహాలపై సమీక్ష నిర్వహించి పురోగతి ని అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పై సంతృప్తి చెందిన ఆయన సిబ్బంది ని అభి నందించారు. ఇంకా అర్హులైన వారు ఉంటే దశల వారీగా ఇల్లు మంజూరు చేపిస్తానని అన్నారు. మంజూరు అయినా వాటిలో ఆగిపోయిన వాటిని అర్హులకు కేటాయించాలని అధికారులకు సూచించారు. అంతకు ముందు పేరూరు ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన సరస్వతి దేవి విగ్రహాన్ని ఆవిష్క రించిన ఆయన మాట్లాడుతూ చదువుల తల్లి సరస్వతి దేవి విగ్రహం పాఠశాల ఆవరణలో పెట్టడం శుభసూచకమని అన్నారు. విగ్రహ దాత గొడ్డె శరత్ తన తండ్రి గొడ్డె నాగేశ్వర రావు జ్ఞాపకార్థం విగ్రహాన్ని బహు కరించడం మంచి సంప్రదాయమని అన్నారు. ఈ సందర్భంగా గొడ్డె నాగేశ్వరరావు సేవలను కొనియాడారు. 80 దశకంలో గొడ్డ నాగేశ్వరరావు సమితి ప్రెసిడెంట్ గా సేవలందించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు, పేరూరు సర్పంచ్ గా ఎక్కువకాలం సేవలందించి చిరస్మరణీయులుగా మిగిలి పోయారని అన్నారు. డ్రగ్స్ యువత పాలిట పెనుభూతం యాంటీ డ్రగ్స్ దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే మరియు అధికారులు, గ్రామస్తులు విద్యార్థులు ప్రతిజ్ఞ చేసిన అనంతరం వెంకటాపురం సిఐ ముత్యం రమేష్ మాట్లాడుతూ డ్రగ్స్ తీవ్రవాదం కంటే పెను ప్రమాదమని హెచ్చరించారు. యువత విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఒకసారి అలవాటు పడితే మత్తు లో ఏం చేస్తున్నామో తెలియకుండా బానిసలు అయి పోతారని అన్నారు. డ్రగ్స్ నాడీ వ్యవస్థ పై పనిచేసి మనిషిని తమ ఆధీనంలోకి తీసుకెళ్తుందని ఈ సందర్భంగా తెలియ జేశారు. కాబట్టి విద్యార్థులు డ్రగ్స్ కి దూరంగా ఉండడంతో పాటు ఎవరైనా అమ్మిన కొన్న సమాచారాన్ని పోలీసులకు అందజేయాలని తెలిపారు. మండల పరిషత్ ఉన్నత పాఠశాల చంద్రుపట్ల ను భద్రాచలం శాసనసభ్యుల తెల్లం వెంకట్రావు సందర్శించి గ్రామ ప్రజలు యువత స్వచ్ఛందం గా పాఠశాలకి సమకూర్చిన బెంచీ లను ప్రారంభించారు. ఎమ్మెల్యే గమాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన దాతలను అభి నందించడం జరిగి నది. అదే విధంగా ప్రభుత్వపరంగా మేము కూడా తగిన సహకారాన్ని అందిస్తామని హామీ ఇవ్వడం జరిగినది. ఇందులో భాగంగా పాఠశాల మౌలిక సౌకర్యాల కల్పన గూర్చి పాఠశాల ప్రధానో పాధ్యాయులు సంతోష్ మరియు ఉపాధ్యాయులు బిక్షపతి ,నజీమ్ ఎమ్మెల్యే గారికి వినతి పత్రాన్ని అందించగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే పాఠశాల అభివృద్ధిపై హామీ ఇస్తూ సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖధికారి వెంక టేశ్వర్లు, ఎంపిడిఓ శ్రీకాంత్, తహశీల్దార్ శ్రీనివాస్ , పి ఏ సి యస్ ఛైర్మన్ ఎగ్గడి అంజయ్య, ఆయా ఆయా కార్యక్రమాలలో ఐ టి డి ఏ డి డి పోచం, ఏ టి డబ్ల్యూ ఓ క్షేత్రయ్య, ఆశ్రమ పాఠశాల ప్రధానో పాధ్యాయుడు భద్రాచలం, ఉపాధ్యాయులు చేలే ప్రసాద్, ఎస్సై జక్కుల సతీష్, కాంగ్రెస్ నాయకులు కాకర్లపూడి విక్రాంత్ వర్మ, కాకర్లపూడి కళ్యాణ్, తల్లడి ఆదినారాయణ, వాసు, కాళీ కృష్ణ, ఖాజావలి పాల్గొన్నారు.

# అటవీ శాఖ టోల్ గేట్‌లు ఎత్తివేయాలి

## సిపిఎం ఆధ్వర్యంలో తహశీల్దార్ కి వినతి...



**ప్రభాతవార్త వాజేడు** ఏటూరునాగారం, పసర కేంద్ర లలో ఏర్పాటు చేసిన అటవీ శాఖ టోల్ గేట్ లను ఎత్తివేయాలని సిపిఎం వాజేడు మండల కమిటీ ఆధ్వర్యంలో డిప్యూటీ తహశీల్దార్ రాము కి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం సిపిఎం మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు మాట్లాడుతూ జాతీయ రహదారి పై అటవీ శాఖ టోల్ గేట్ ఎలా పెట్టారని జాతీయ రహదారి కి అటవీ శాఖ కు ఎటువంటి సంబంధం ఉందని టోల్ గేట్ పెట్టి ప్రజల దగ్గర వసూలు చేస్తున్నారని స్కూల్ బస్సు లను కూడా వదలకుంట టోల్ చార్జీలు వసూలు చేస్తున్నారు అని వారు అన్నారు. నిరుద్యోగులు పొట్టతిప్పలకోసం కారు, టాటా మ్యాజిక్, ట్రాలీ బులెరో కొనుకొన్ని నడిపేవారిపై ఈ అధిక భారం వేస్తున్నారని వాటిని ప్రజలదగ్గర కిరాయిలు పెంచి వసూలు చేయాల్సి వస్తుందని 60 కిలో మీటర్ల పరిధిలో 2 టోల్ గేట్ లు పెట్టి ప్రజలపై బారాలు మోపుతున్నారని వారు మాట్లాడుతూ అన్నారు, ములుగు జిల్లా వాసి అటవీ శాఖ కు ఛైర్మన్ గా, ఈ జిల్లా నుండి స్థానిక ఎమ్మెల్యే, క్యాబినెట్ మంత్రి వీరు ఇరువురు ఆదివాసులు ఐవుండి ఇక్కడ ఆదివాసుల దగ్గర, పేదల దగ్గర టోల్ గేట్ చార్జీలు వసూలు చేస్తుంటే ఎందుకు నోరు మే దపరం లేదని వారు మాట్లాడుతూ విమర్శించారు, టోల్ పేరుతో కొన్ని కోట్ల రూపాయిలు వసూలు చేస్తున్నారని ఆ డబ్బులతో ఎక్కడ రోడ్లు బాగుచేసింది కూడా లేదని ఆ డబ్బులు ఇష్టాను సారంగా ఖర్చులు చేస్తున్నారని వారు మాట్లాడుతూన్నారు, ఇకనైనా ప్రభుత్వం స్పందించి అక్రమ టోల్ లను ఎత్తివేయాలని లేని యడల పోరాటం ఉధృతం చేస్తామని వారు మాట్లాడుతూ అన్నారు, ఈ కార్యక్రమం లో నాయకులు జాజ్జరీ దామోదర్, బచ్చల కృష్ణబాబు, గుగ్గిళ్ల దేవయ్య, బలుసుపాటి నరేష్, తాటి బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

# బుంగపడిన నర్సింగాపురం కాంబోజ చెరువు





**మేడారం ప్రభాతవార్త ఆగస్టు 13** ఎడతెరిప లేకుండా కుండపోతగా వర్షాలు కురుస్తున్నాయి, అడవుల్లోని వాగులు, తోగులు వరదతో పొంగి ప్రవహిస్తున్నాయి. ఈక్రమంలో మండలం పరిలోని నర్సింగా పురం లోని కాంబోజచెరువుకు బుధవారం తూమువద్ద బుంగపడిందని రైతులు తెలిపారు. గడసిన నాలుగురోజులుగా కురుస్తున్న బారీవర్షాలకు చెరువులోకి నీరుచేరింది. వరదప్రవాహనికి బుంగపడింది. నీరంతావృదాగా పోతుందని తెలిపారు. బుంగద్వారపోతున్న నీరంతా నాట్లువేసిన పంటపై వరదపడుతుందని రైతులు లబో దిబోమని ఆందోళన చెందుతున్నారు. వేలాదిరూపాయలు ఖర్చుచేసి నాట్లు వేస్తున్నామని తెలిపారు. వరదనీటితో నాట్లుకొట్టుక పోతె తామంతా పంటనష్ట పోతామనె ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. చెరువు కింద ఉన్నటువంటి పోలాల్లో ఈఖరీప్ సీజన్ లొ సాగులోకి వచ్చేపంట సాగుకోల్పోతాయని అంటున్నారు, సుమారుగా 450 ఎకరాలు భూములు పంటలు సాగవుతాయని తెలిపారు. చెరువునీళ్ల రెండుపెద్ద కాలువల ద్వారపంటలకు చేరుతాయన్నారు. ఇప్పుడు ఈబుంగ పడటంతో నీరంతా వరినాట్లపై పడికొట్టుకు పోయె అవకాశం ఉందని వాపోతున్నారు. చెరువును అధికారులు పట్టించు కోకపోవడమె కారణమన్నారు. అంతెకాకుండా బుంగద్వార నీరంతావృథాగ పోతుందని తెలుపారు. కాకతీయరాజెలు 12 వశతాబ్దంలో నిర్మించారని నర్సింగా పురం రైతులు తెలిపారు. చెరువుతుము వద్దలీకేజితో కుడ మరికొంతనీరు బయటకు పోతుందన్నారు. వర్షాలు పెరిగితె కట్టకుడ ప్రమాదం అంచుల్లో ఉందని రైతులు అన్నారు...చెరువును సందర్సించిన అధికారులు అధికారులు కాంబోజ చెరువును బుధవారం రాత్రి సందర్సించారు తహశీల్దార్ సురేష్ బాబు, ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తనబలగాలతో సందర్సించారు. చెరువుకు పడినబుంగను పరశీలించారు. రైతులసాయంతో సేవలందించారు. రాత్రి8 గంటలకు విషయం తెలవడంతో వెల్లారు. చీకటి ఉన్నప్పటికి వేల్లడం సాహసించారు. ..రైతులసాయంతో బుంగను పూడ్చారు!!!!!!! రైతులసాయంతో చెరువుకు పడినబుంగను పూడ్చినట్లు తహశీల్దార్ తెలిపారు 200 ఇసుకబస్తాలను వేయించితె పూడింది వర్షం కురుస్తున్న సాహసించారు ప్రభాతవర్త వివరణకొరితె పోన్ లొ పైవిధంగా తెలిపారు. ..రైతుసంపత్ వివర! !!!!!!!!చెరువుకు ప్రమాదం పొంచి ఉన్నదని బుదవారం రాత్రి 6 గంటలకు అధికారులు తహశీల్దార్, ఎస్సై, లకు తెలిపాము వెంటనె స్పందించి వర్షంకురుస్తున్నా చెరువు వద్దకు వచ్చారు. పరిస్థితిని పరశీలించి రైతులసాయంతొ ఇసుకబస్తాలలొ నింపించారు. ఇనుపరాడ్లను సైతం అబుంగలొ వేయించి పూడ్చారు. అప్పుడు నీరుపోవడం నిలిచింది ప్రమాదం తప్పిపోయింది. ..రైతుపిట్టల సారయ్య వివర!!!!!!!!అధికారులు రాపోతె చెరువు తెగిపోయెది అన్నారు. నాట్లువేషిన పంట కొట్టుక పోయెది. తూమువద్దపడిన బుంగను పూడ్చడం ఎంతొమేలు చేశారు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికైన నీటిపారుదల అధికారులు స్పందించి మరమ్మత్తులు చేయించాలి

# ఏటూర్‌నాగారం వార్త

## మాదకద్రవ్యాల నిర్మూలన మన అందరి బాధ్యత

### వెంకటాపూర్ ఎస్సై చల్లా రాజు

### మాదకద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన



**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):** మాదకద్రవ్యాల నిర్మూలన మన అందరి సామాజిక బాధ్యత అని వెంకటాపూర్ ఎస్సై చల్లా రాజు అన్నారు. బుధవారం మండలంలోని జవహర్ నగర్ ఆదర్శ పాఠశాలలో ఏర్పాటు చేసిన మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సులో ఎస్సై చల్లా రాజు మాట్లాడుతూ.. విద్యార్థులు మాదకద్రవ్యాలను నిర్మూలించడంలో ముందుండాలని, విద్యార్థులు చైతన్యవంతులు అవుతూ దానిని నిర్మూలించడానికి మన వంతుగా అందరికీ దాని వల్ల కలిగే నష్టాలను ప్రతి ఒకరికి తెలియచేయవలసిన బాధ్యత మన అందరి పైన ఉందని విద్యార్థులను చైతన్యపరిచారు. విద్యార్థులు డ్రగ్స్ నిర్మూలనలో ముందు ఉండాలని, దానికోసం విద్యార్థులు చెడు మార్గంలో వెళ్లకుండా దానిని నివారించడానికి ప్రత్యేకంగా చైతన్యవంతులై అందరికి తెలియ జేయాలని కోరారు. మాదకద్రవ్యాల వల్ల అనేకమంది అనారోగ్యానికి గురవుతున్నారని, దీంతో కుటుంబం నాశనం అవుతుందని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత వాటికి దూరంగా ఉండాలని, చెడు వ్యసనాలకు అలవాటు కావద్దని, విద్యార్థులు మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు పాటుపడాలని కోరారు. అనంతరం మాదకద్రవ్యాల నిర్మూలనకై విద్యార్థులందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు, పోలీసు సిబ్బందీలు పాల్గొన్నారు.

## వేతనాలు చెల్లించండి లేదా విధులు బహిష్కరిస్తామంటూ మిషన్ భగీరథ కార్మికుల బహిరంగ లే ఖ



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం ఆగస్టు 13:** గత మూడు నెలల వేతనాలు చెల్లించండి లేదా విధులు బహిష్కరిస్తామంటూ నాలుగు మండలాల సూపర్వైజర్లు ,మరియు లైన్ మెన్ లు ,మరియు డబ్ల్యూ టి పి లో విధులు నిర్వహించేమిషన్ భగీరథ కార్మికులు, బుధవారం మిషన్ భగీరథ ఏఈ మరియు కేబీఎన్ఆర్ యాజమాన్యానికి బహిరంగ లేఖరాశారు .ఈ సందర్భంగా మిషన్ భగీరథ కార్మికులు తమ లేఖలో ప్రతి కార్మికునికి ఈఎస్ఐ సదుపాయం కల్పించాలని మరియు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విధులను బహిష్కరిస్తామని తెలిపారు. కార్మికులు విధులను బహిష్కరించిన సమయంలో సైటుకు ఎలాంటి ఇబ్బంది కలిగిన కార్మికుల బాధ్యత ఉండదని, యాజమాన్యమే బాధ్యత వహించాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. తమకు ద్విచక్రవాహనాల్లో పెట్రోలు కూడా డబ్బులు లేని పరిస్థితి ఏర్పడిందని , కార్మికులకుటుంబలా ఆర్థికపరిస్థితిని అర్థం చేసుకొని వెంటనే వేతనాలు చెల్లించి తమ డిమాండ్లను నెరవేర్చాలని ఈ సందర్భంగా వారు కోరారు.

## అతి భారీ వర్షాల దృష్ట అధికారులతో ఫోన్లో మాట్లాడి అప్రమత్తం చేసిన ఎమ్మెల్యే

*రాయపర్తి ప్రభాతవార్త ఆగస్టు 13*

రానున్న 72 గంటలపాటు వర్ష ప్రభావం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు అత్యవసర ఆదేశాలు అధికారులకు అప్రమత్తత సూచనలు ప్రజలకు జాగ్రత్త సూచనలు నాయకులకు దిశానిర్దేశం.రాష్ట్ర వ్యాప్తంగా రానున్న మూడు రోజులపాటు (72 గంటలు) వర్షాల ప్రభావం ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో, పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి ముందస్తు చర్యలు ప్రారంభించారు.అధికారులతో సమీక్ష, ఫోన్ ద్వారా ఆదేశాలు. నియోజకవర్గంలోని అన్ని మండలాల ఉన్నతాధికారులు, వివిధ శాఖల రెవెన్యూ, పంచాయతీ రాజ్, విద్యుత్, పబ్లిక్ హెల్త్, అగ్నిమాపక, పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడుతూ తక్షణ సూచనలు ఇచ్చారు.



## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

*ఆగస్టు 13, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:మాదక ద్రవ్యాల వినియోగం నిర్మూలనే లక్ష్యంగా"నశా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమంలో భాగంగాబుధవారం వాగ్దేవి డిగ్రీ కాలేజీలో యాంటీ డ్రగ్స్ మీద విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హనుమకొండ సిఐ మచ్చ శివకుమార్ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల/డ్రగ్ మహమ్మారి బారిన పడకుండా జాగ్రత్త పడాల్సిన అవసరం ఉందని, మత్తు పదార్థాల వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక, చట్టపరమైన సమస్యలు, వాటి వల్ల కలిగే అని అనార్థాలు దాని పర్యవసనాలు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతి విద్యాసంస్థలో యాంటీ డ్రగ్ కమిటీలు ఏర్పాటు చేసి, డ్రగ్ వినియోగం ఆనవాళ్లు ఉన్నట్లయితే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కాలేజీ మేనేజ్మెంట్ వారిని కోరారు, డ్రగ్ బానిసలైన వారిని డీఅడిక్షన్ సెంటర్లకు



పంపించి, కౌన్సిలింగ్ అందించబడుతుందని తెలియజేశారు. విద్యార్థులందరూ సామాజిక బాధ్యతగా వ్యవహరించాలని ఎవరైనా ఈ డ్రగ్స్ అమ్ముతున్న కొనుక్కుంటున్న లేదా తాగుతున్నరని తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని మన వరంగల్ కమిషనరేట్ ని డ్రగ్స్ ఫ్రీ సిటిగా చేయడంలో విద్యార్థుల పాత్ర ఉండాలని వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది విద్యార్థులు మరియు బ్లూకోల్ట్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి అంగసంస్థగా కేంద్ర ఎన్నికల కమిషన్



*ఆగస్టు 13, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:బిజెపి అంగసంస్థగా కేంద్ర ఎన్నికల కమిషన్ వ్యవహరిస్తుందని, దొంగ ఓట్లతోనే కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిందని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ఆరోపించారు. బుధవారం సిపిఐ హనుమకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఈనెల 20, 21, 22 తేదీల్లో మేడ్చల్ జిల్లాలో జరిగే సిపిఐ రాష్ట్ర 4వ మహాసభల జయప్రదంకై హన్మకొండ వెయ్యి స్తంభాల గుడి నుండి ఆర్ట్స్ కాలేజీ వరకు బైక్ ర్యాలీ చేపట్టిన జరిగింది. ఈ బైక్ ర్యాలీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు హాజరై జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ బిజెపి అంగసంస్థగా కేంద్ర ఎన్నికల కమిషన్ వ్యవహరిస్తూ దేశ వ్యాప్తంగా ఓటర్ల జాబితా నుండి ఓటర్లను తొలగించడం మరియు కొత్త ఓటర్లను సృష్టించడం జరిగిందని, ఈ దొంగ ఓట్లతోనే కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిందని అన్నారు. కేంద్ర ఎన్నికల కమీషన్ తీరు ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదమని వారు అన్నారు. దేశంలో పాలకులు మతం పేరుతో, కులం పేరుతో ప్రజలను విడదీస్తూ పాలన సాగిస్తున్నారని విమర్శించారు. గడిచిన ఈ మూడేళ్లలో బిజెపి అనుసరిస్తున్న మతోన్మాద, ఫాసిస్టు విధానాలను వెలుగులోకి తీసుకురావడంలో కమ్యూనిస్టులు కీలక పాత్ర పోషించారన్నారు. దేశంలో బిజెపి కి వచ్చిన వ్యతిరేక భయంతో కేంద్ర ఎన్నికల కమిషన్ తో కుమ్మక్కై దొంగ ఓట్లను సృష్టించుకోని అధికారంలోకి రావడం జరిగిందని ఆరోపించారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో వేలాదిమంది బలిదానం చేసిన వీరోచిత పోరాటాల చరిత్ర సిపిఐ సొంతం అని, పార్టీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా జరుగుతున్న రాష్ట్ర 4వ మహాసభలు ఈనెల 20 నుంచి 22 తేదీ వరకు మూడు రోజులు పాటు మేడ్చల్ జిల్లా గాజుల రామారంలో ఘనంగా జరగనున్నాయని, ఈ మహాసభలను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## పింగిళి మహిళా కళాశాలలో మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ

*ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ ఆగస్టు13*

:స్థానిక ప్రభుత్వ పింగిళి డిగ్రీ అండ్ పీజీ మహిళా కళాశాల, హనుమకొండలో బుధవారం రోజున ఎన్ఎస్ఎస్, ఎన్ సి సి మరియు ఆంటీ డ్రగ్ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమోళి అధ్యక్షతన నశా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా "మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ " చేయించడం జరిగింది. ముఖ్య అతిథి కాకతీయ యూనివర్సిటీ, వరంగల్ వైస్ ఛాన్సలర్ కే ప్రతాపరెడ్డి మాట్లాడుతూ, మాదకద్రవ్యాలు యువత శారీరక మరియు మానసిక ఆరోగ్యంపై!!దీర్ఘకాలిక ప్రభావాన్ని చూపి ప్రమాదాన్ని కలిగిస్తాయని అన్నారు. ప్రిన్సిపల్ చంద్రమోళి చంద్రమోళి మాట్లాడుతూ, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. .ఈ కార్య క్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా. జి సుహాసిని, ఐ క్యూ ఏసీ కోఆర్డినేటర్ డా. సురేష్ బాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ఈ. కవిత, రామా రత్నమాల, డా. వి. మమత, ఆంటీ డ్రగ్ కమిటీ కోఆర్డినేటర్ డా.సువర్ణ, జ్యోతి, బోధన బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




## ప్రపంచ అవయవ దాన దినోత్సవం సందర్భంగాశరీర దానానికి అంగీకారం తెలిపిన దాతలు

*..ప్రభాతవార్త సుబేదారి:*

ప్రపంచ అవయవదాన దినోత్సవం సందర్భంగా ఆదర్శ కాలనీకి చెందిన మర్రిపెల్లి కవిత, బ్రాహ్మణవాడకు చెందిన వేముల మార్కండేయలు తమ మరణానంతరం తమ దేహాలను మట్టిలో వృదా పోనీయకూడదని తలచి తమ మరణానంతరం ఉపయోగపడాలనే సదాశయంతో తమ దేహాలను కాకతీయ మెడికల్ కాలేజీకి అందజేయడానికి అంగీకారం తెలుపుతూ సంతకం చేసిన అంగీకార పత్రాలను తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ కు బుధవారం నాడు అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ తెలంగాణ ముద్దు బిడ్డ కాళోజి నారాయణరావు తాను జీవించినంత కాలం సమాజోద్ధరణకు పాటుపడి, మరణానంతరం తన నేత్రాలు, శరీరం దానం చేసి మానవ మనుగడకు తోడ్పడి ఆదర్శంగా నిలిచారని,..ఆయన స్ఫూర్తితో మన హనుమకొండ వాసులు కవిత, మార్కండేయ గార్లు తమ శరీర దానానికి ముందుకు రావడం శుభ పరిణామం, స్ఫూర్తి దాయకమని కొనియాడాతు ప్రజలందరూ నేత్ర శరీర అవయవ దానంపై అవగాహన కలిగి ఉండాలని కోరినారు.ప్రజలందరికీ అవయవ దానం అవసరమని చాటి చెప్పేటందుకే "ప్రపంచ అవయవదాన దినోత్సవం" అని అందరూ తెలుసుకోవాలి,

ఈ కార్యక్రమంలో తెలంగాణ నేత్ర అవయవ శరీరధాతల అసోసియేషన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు పరికిపండ్ల వేణు, ప్రధాన కార్యదర్శి టి జనార్దన్ రెడ్డి, ఉపాధ్యక్షులు వైద్యం రాజగోపాల్, సభ్యులు వెలిదండి సుమలత తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత సంక్లిష్టమైన టివిఅర్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించిన వైద్యులు



*ప్రభాతవార్త సుబేదారి:*

వరంగల్ ప్రాంతంలో గుండె చికిత్సలో ఒక కీలక మైలురాయిగా, మెడికవర్ హాస్పిటల్స్ అధునాతన గుండె వైఫల్యంతో బాధపడుతున్న 71 సంవత్సరాల వ్యక్తికి ప్రక్రియను విజయవంతంగా నిర్వహించింది. ఈ ప్రక్రియతో ఆ వ్యక్తికి అత్యంత ప్రమాదకరమైన ఓపెన్‌హార్ట్ సర్జరీ అవసరం లేకుండా పోయింది.ఈ సంక్లిష్టమైన, ప్రాణాలను రక్షించే ప్రక్రియను మెడికవర్ హాస్పిటల్స్ చీఫ్ ఆఫ్ కార్డియాలజీ ! డైరెక్టర్, స్ట్రక్చరల్ హార్ట్ !! అడ్వాన్స్‌డ్ కరోనరీ ఇంటర్వెన్షన్స్ అయిన డాక్టర్ ప్రమోద్ కుమార్ కుచులకంటి నేతృత్వంలో నిర్వహించారు. వరంగల్‌కు చెందిన ఈ 71 ఏళ్ల రోగి గత మూడు సంవత్సరాలుగా శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బందులు, ఛాతీ నొప్పి వంటి సమస్యలతో బాధపడుతున్నారు. వైద్య పరీక్షల అనంతరం ఆయనకు తీవ్రమైన కాల్షిఫిక్ ఏయోర్టిక్ స్టెనోసిస్ (గుండెలోని ప్రధాన కవాటం ఇరుకై, కాల్షియం పేరుకుపోవడం) ఉన్నట్లు నిర్ధారణ అయింది.ఆసుపత్రిలో చేరినప్పుడు, ఆ రోగికి తీవ్రమైన శ్వాస ఆడకపోవడం, ఛాతీ నొప్పి, కళ్లు తిరగడం వంటి లక్షణాలతో పాటు కిడ్నీ, కాలేయ సంబంధిత సమస్యలు కూడా ఉన్నాయి.

## బీసీ యువజన సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా పాండవుల సురేందర్ నియామకం

*ప్రభాతవార్త సుబేదారి :*

హన్మకొండ వడ్డేపల్లికి చెందిన పాండవుల సురేందర్ ముదిరాజ్ గారిని బీసీ యువజన సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా నియమిస్తూ, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ నియమక పత్రం అందజేయడం జరిగింది. సురేందర్ మాట్లాడుతూ గత 10 సం. నుండి ముదిరాజ్, బీసీ కులాల ఐక్యత కోసం నేను చేస్తున్న కృషిని గుర్తించి నన్ను బీసీ యువజన సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా నియమించినందుకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్ గార్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వరంగల్ ఉమ్మడి జిల్లాలో బీసీ కులలాలో ఐక్యత కోసం, రాబోయే స్థానిక ఎన్నికలలో ఉమ్మడి జిల్లాలో బీసీలు ఎక్కువ సంఖ్యలో సీట్లు సాధించ్చేటేట్లు కృషి చేస్తానని అన్నారు.



## విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ప్రభాతవార్త హనుమకొండ విద్యా విభాగం ఆగస్టు 13




:స్థానిక ఏవి వి జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కోడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం మత్తు పదార్థాల వ్యతిరేకంగా "నష ముక్త్ భారత్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్ సుమన్ మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు, ఇతర దుర్వ్య సనాలకు దూరంగా ఉండాలని తద్వారా తమ లక్ష్యాన్ని క్రమశిక్షణతో, పట్టుదలతో సాధించి ఉన్నత పౌరులుగా ఎదగాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ భుజేందర్ రెడ్డి ఎన్ఎస్ఎస్ అధికారి కోడిమాల శ్రీనివాస రావు మాట్లాడుతూ ఏ వి వి కళాశాల విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుంటారని ముఖ్యంగా సమాజ రుగ్మతలపై ప్రజలకు చైతన్య, అవగాహన కార్యక్రమాలు కలిగిస్తారని, "నష ముక్త భారత్" లోనూ విద్యార్థులు పాల్గొని చుట్టు పక్కల వారికి కూడా మత్తు పదార్థాల యొక్క అనర్థాలను తెలియజేసి, ఎవరైనా మత్తు పదార్థాలు అమ్మినచో, కలిగినచో వారి యొక్క సమాచారం స్థానిక అధికారులకు తెలియ జేస్తామని ప్రతిజ్ఞ చేశారు.అనంతరం డ్రగ్ వ్యతిరేక పోస్టర్లను ఆవిష్క రించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టరే ఎస్ అనిత ,సంజీవ, డాక్టర్ శ్రీధర్, సప్న ,డాక్టర్ బి గోపి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# వరద ముంపు ప్రాంతాల్లో కలెక్టర్, ఎమ్మెల్యే ,మేయర్, కమిషనర్ పర్యటన

**భద్రకాళి బండ్ వెనక వైపు నీటి ప్రవాహ తీరు పరిశీలన**

**మర్వాడి భవన్ లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో వరద బాధితులకు బరోసా**

**భారీ వర్షాల నేపధ్యంలో అధికారులు, ప్రజలు అప్రమత్తం గా ఉండాలని విజ్ఞప్తి**

**వరంగల్ బ్యూరో 13 ఆగస్టు, ప్రభాత వార్త**

భారీ వర్షాల నేపధ్యంలో బుధవారం నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద, వర్ధన్నపేట శాసనసభ్యులు కే ఆర్ నాగరాజు, కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ లతో కలిసి భద్రకాళి బండ్ వెనక వైపు నీటి ప్రవాహ తీరు, పరిశీలన తో పాటు బల్దియా పరిధి 14 వ డివిజన్ బాలాజీ నగర్ 100 ఫీట్ల రోడ్, పోతన రోడ్ లో గమర్వాడి భవన్ లో ఏర్పాటు చేసిపునరావాస కేంద్రం, చింతల్ మైసమ్మ గుడి వద్ద డ్రైన్ వాటర్ వసలను పరిశీలించి సమర్ధవంతం గా చేపట్టుటకు అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా వారు పోతన రోడ్ లో గల మర్వాడి భవన్ లో ఏర్పాటు చేసిన



పునరావాస కేంద్రం లో వరద బాధితులను పరామర్శించి భోజన వసతులు అందుతున్నాయా అని అడిగి తెలుసుకుని బాధితులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని అధికారులను సూచించారు. అనంతరం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ ఎస్ఆర్ నగర్ 100 ఫీట్ల రోడ్ ప్రాంతం లో కురిసిన అకాల వర్షానికి వర్షపు నీళ్ళు ఇళ్లల్లోకి చేరి అలాగే నాలాలు పూర్తిగా జలమయమై సందర్భంగా మేయర్, ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, బల్దియా కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించి కచ్చా నాలా తీస్తున్న ప్రాంతాలను పరిశీలించి, నీరు నిలువ ఉన్న ప్రాంతాల్లో జేసిబిలతో తక్షణమే కచ్చా నాలాలు తీసి వరద నీరు వెళ్లేలా చూడాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు....నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ నగరంలో ముంపు నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. వరంగల్ నగరం లోని సుమారు 30 కు పైగా ముంపునకు గురైన ప్రాంతాలు నిర్వాసితుల కోసం ముందస్తుగా పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి వారిని సురక్షి తం గా తరలించి ఆయా కేంద్రాల్లో వారికి మంచి నీరు, ఆహారం, దుప్పట్లు అందజేస్తున్నామని ప్రస్తుతం పరిస్థితి నియంత్రణలో ఉందని ఇందుకు శాశ్వత పరిష్కారం గా భద్రకాళి బండ్ ప్రాంతం లోముంపు సమస్య కు శాశ్వత పరిష్కారం కొరకు నిర్మాణ పనులతో పాటు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ రానున్న 72 గం.లు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అధైర్య పడవద్దని భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రతికూల పరిస్థితుల నేపధ్యం లో ఆయా ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని, ఆహారం తో పాటు మెడిసిన్స్ సౌకర్యాలు కల్పించడం జరిగిందని స్థానికులకు సూచించారు. అలాగే కచ్చా నాలా తీస్తున్న ప్రాంతాలను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేస్తూ నాలాలు ఎవరైనా కబ్జా చేస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భద్రకాళి వెనుక భాగంలో 2018 లో నిర్మించిన రిటైనింగ్ వాల్ ను, కన్వెన్షన్ వద్ద గల భద్రకాళి కట్టను కూడా ఈ సందర్భంగా వారు పరిశీలించారు. అడిషనల్ కలెక్టర్ సంధ్య రాణి, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య,బల్దియా ఎస్ఈ మహేందర్, ఈఈ సంతోష్ బాబు, తహసీల్దార్ ఇక్బాల్, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రూ. కోటి 50 లక్షలతో బుగులోని జాతర అభివృద్ధి పనులు

**పాండవుల గుట్ట ప్రాంగణంలో హెలికాప్టర్ స్థలం**

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**జిల్లా కలెక్టర్, డీఎఫ్ఓతో కలిసి గుట్టలను సందర్శించిన ఎమ్మెల్యే జిఎస్ఆర్**

**రేగొండ ఆగస్టు 13 ప్రభాతవార్త :**

మండలంలోని తిరుమలగిరి శివారులో ఉన్న బుగులోనీ జాతరలో పలు అభివృద్ధి పనులు చేసేందుకు కోటి 50 లక్షల రూపాయల నిధులను కేటాయించనున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే గండ్ర



సత్యనారాయణ రావు పాండవుల గుట్టలను, బుగులోని జాతర ప్రాంగాణాన్ని పరిశీలించారు. అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వన మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ పర్యాటక ప్రాంతాలు, దేవాలయాల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. రేగొండ మండలంలోని తిరుమలగిరి గ్రామ శివారులో పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందిన బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర అభివృద్ధిలో భాగంగా భక్తుల సౌకర్యార్థం కొండమీదికి ఎక్కె మెట్లు కోటి 50 లక్షల రూపాయలతో వెడల్పు చేస్తున్నామని అన్నారు. జాతర ప్రాంగణంలో స్వామివారి కల్యాణ మండపం, భక్తుల విశ్రాంతి హాల్, కోనేరు వెడల్పు, మంచినీటి బావి మరమ్మత్తు చేపట్టనున్నట్లు తెలిపారు. త్వరలోనే ఈ పనులన్నీ చేపడుతామని అన్నారు. పాండవుల గుట్ట సమీపంలో హెలికాప్టర్ దిగేందుకు ఫారెస్ట్ అధికారులు వెంటనే రెవెన్యూ అధికారులకు స్థలాన్ని కేటాయించాలని కోరారు. అటవీ శాఖ అధికారులు వెంటనే రెవెన్యూ అధికారులకు బదలాయింపు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, అభయ శాఖ అధికారులు, మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు మోడం ఉమేష్ గౌడ్, కట్ల మధుసూదన రెడ్డి, మండల నాయకులు నిమ్మల విజేందర్, రమణారెడ్డి, పల్నాటి శ్రీను, ఆకుతోట తిరుపతి, పాత పెల్లి సంతోష్, పొన్నగంటి బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ

**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 13 ప్రభాతవార్త :**

యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్మెంట్ శాఖ ఆదేశానుసారం నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమములో భాగంగా మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞను బుధవారం ఆర్ట్స్ కళాశాలలో చేశారు. నేను మాదకద్రవ్యాలపై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని, నేను డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ నాతోపాటు ఏ



ఒక్కరు డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని, డ్రగ్ అమ్మకం కొనుగోలు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తానని, నేను డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా పోరాడుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పములో భాగస్వామి అవుతానని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ రెహమాన్ డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ శ్రీలత, డాక్టర్ చందర్‌లతోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వరంగల్ వార్త

# వివాహ మహోత్సవ కార్యక్రమానికి హాజరైన బి.ఆర్.ఎస్ నాయకులు

**నడికూడ, ఆగస్టు 13,ప్రభాతవార్త:**



పరకాల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సోదరుడు చల్లా రఘుపతి రెడ్డి అనిత ల కుమార్తె మన్విత రెడ్డిచందన్ రెడ్డి వివాహ మహోత్సవం హైదరాబాద్ లోని నిధి కన్వెన్షన్ సెంటర్ లో జరుగగా బి.ఆర్.ఎస్ జిల్లా నాయకులు నేతాని శ్రీనివాస్ రెడ్డి , నడికూడ మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమోళి(చందు), ప్రధానకార్యదర్శి నందికొండ గణపతి రెడ్డి , పరకాల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చింతిరెడ్డి మధుసూధన్ రెడ్డి , పరకాల మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి, పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి సారంగపాణి , బిఆర్ఎస్ నాయకులు మునిగాల సురేందర్ రావు తదితరులు హాజరయ్యారు.

# మొక్కలు నాటిన ఎంపిడిఓ, మాజీ సర్పంచ్

**నడికూడ, ఆగస్టు 13,ప్రభాతవార్త:**



హరితహారం కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని చర్లపల్లి గ్రామంలో ఎంపీడీవో విమల గ్రామ మాజీ సర్పంచ్ చాడ తిరుపతి రెడ్డి పంచాయతీ కార్యదర్శి అరుణ్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రభాకర్ తో కలిసి మొక్కలు నాటారు. హరితహార కార్యక్రమంలో నాటిన ప్రతి మొక్క ఎదిగేలా పర్యవేక్షి ంచాలని అధికారులకు సూచించారు.

# తెలంగాణ హిస్టరీ కాంగ్రెస్ జాయింట్ సెక్రటరీగా డాక్టర్ రాజకుమార్

**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 13 ప్రభాతవార్త :**



తెలంగాణ హిస్టరీ కాంగ్రెస్ జాయింట్ సెక్రటరీ గా డా. రాజ్ కుమార్ చిలువేరు ఏకగ్రీవ ఎన్నికయ్యా రు. హైదరాబాద్‌లోని వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇటీవల నిర్వహించిన తెలంగాణ హిస్టరీ కాంగ్రెస్ 8వ సదస్సులో, కాకతీయ యూనివర్సిటీ హిస్టరీ అండ్ టూరిజం మేనేజ్మెంట్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా సేవలందిస్తున్న డాక్టర్ రాజ్ కుమార్ చిలువేరు జాయింట్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం ఆయన కాకతీయ యూనివర్సిటీ హిస్టరీ అండ్ టూరిజం మేనేజ్మెంట్ విభాగానికి హెడ్‌గా, యూనివర్సిటీ హాస్టళ్లకు జాయింట్ డైరెక్టర్‌గా, డాక్టర్ బీఆర్.అంబేద్కర్ స్టడీస్ సెంటర్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. తన ఎన్నికకు మద్దతుగా నిలిచిన కాకతీయ యూనివర్సిటీ క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి. మనోహర్, తెలంగాణ హిస్టరీ కాంగ్రెస్ సభ్యులకు డాక్టర్ రాజ్ కుమార్ చిలువేరు కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ రాజ్ కుమార్ చిలువేరు ఎన్నికపై యూనివర్సిటీ బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

జనగామ వార్త



# యువతిపై సామూహిక అత్యాచారం

- పదిమంది యువకుల అరెస్ట్
- రిమాండ్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : జనగామ జిల్లాకేంద్రంలో ఓయువతిపై అత్యాచారానికి పాల్పడిన సంఘటనలో పదిమంది యువకులను పోలీసులు అరెస్ట్‌చేసి రిమాండ్ చేశారు. సంఘటనకు సంబంధించి జనగామ జిల్లాకేంద్రంలోని ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ పండరి చేతన్ నితిన్ బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నిందితులు జనగామ బాలాజీనగర్‌కుచెందిన మహమ్మద్ ఒవైసీ (25), గీతానగర్‌కు చెందిన ముత్యాల పవన్‌కుమార్(24), బాణాపురంకు చెందిన బొద్దుల శివకుమార్ (26), లింగాలఘణపురం మండలం నెల్లుట్లకు చెందిన నూకల రవి అలియాస్ పులి (38), జనగామ మండలం పసరమడ్లకు చెందిన జెట్టి సంజయ్(25), జనగామ బాలాజీనగర్‌కు చెందిన ఎండి.అబ్దుల్ కయ్యూం(20), జనగామ పట్టణంలోని కుర్మవాడకు చెందిన పుస్తకాల సాయితేజ (22),



పట్టణంలోని హనుమాన్‌స్ట్రీట్‌కు చెందిన ముత్తడి సుమంత్‌రెడ్డి (21), బాలాజీనగర్‌కు చెందిన గుండ సాయిచరణ్‌రెడ్డి (24), హనుమాన్‌స్ట్రీట్‌కు చెందిన ఒరుగంటి సాయిరాం(25) లను అరెస్టును వారి వివరాలను వెల్లడించారు. ఈసందర్భంగా ఏసీపీ పండరి చేతన్ నితిన్ తెలిపిన వివరాల మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. జూన్ నెలలో ఓబాధితురాలును ప్రేమ, స్నేహం పేరుతో కారులో ఎక్కించుకుని జనగామ-సూర్యాపేట రోడ్డులోగల టీ వరల్డ్ వెనుక గల ఉన్న ఒకరూమ్‌లోకి తీసుకువెళ్లి పై పేర్లుగల నిందితులు ఒకరితరువాత ఒకరు అత్యాచారానికి పాల్పడినట్లు ఒప్పుకున్నారని తెలిపారు. కాగా, అందులోని ఒక వ్యక్తి బాధితురాలును ప్రేమిస్తున్నానని మాయమాటలు చెప్పి గోవాకు తీసుకెళ్లాడన్నారు. ఈవిషయమై బాధితురాలు చిన్నమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జనగామ పోలీస్‌స్టేషన్‌లో జనగామ సీఐ పి.దామోదర్‌రెడ్డి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వరంగల్ సీపీ సన్‌ప్రీత్‌సింగ్ ఉత్తర్వుల మేరకు వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్ సూచనల మేరకు ఏసీపీ పండరిచేతన్ నితిన్ పర్యవేక్షణలో పక్కా సమాచారం మేరకు నిందితులు సిద్దిపేట రోడ్డులోగల హాలో పూడీస్ వద్ద ఉండగా ఏసీపీ ఉత్తర్వుల మేరకు జనగామ సీఐ దామోదర్‌రెడ్డి, ఎస్ఐ ఎం.భరత్‌లు సిబ్బందితో వెళ్లి వారిని పట్టుకుని వారినుంచి మూడు మొబైల్ ఫోన్లు, ఒక టయోట గ్లాంజ్‌కారును స్వాధీనం చేసుకుని నిందితులను విచారించగా వారు అత్యాచారానికి పాల్పడినట్లు ఒప్పుకోగా వెంటనే నిందితులను ఏసీపీ కార్యాలయానికి తరలించినట్లు తెలిపారు. కాగా, నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన జనగామ సీఐ పి.దామోదర్‌రెడ్డి, ఎస్ఐలు ఎం.భరత్, ఎన్.చెన్నకేశవులు, కానిస్టేబుళ్లు బి.రామక్రిష్ణ, బి.కరుణాకర్, బి.క్రిష్ణ, జె.మహేందర్, పి.అరవింద్, పి.చరణ్ తదితరులను సీపీ అభినందించినట్లు తెలిపారు.

## జిల్లాలో రైతుబీమా గడువు పొడగించాలని కలెక్టర్‌కు వినతి

రఘునాథపల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త :



జనగామ జిల్లా పరిధిలో రైతు బీమా నమోదు గడువును పొడగించాలని సామాజిక నేత బానోతు జితేందర్ నాయక్ జిల్లా కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారులకు బుధవారం వేర్వేరుగా వినతిపత్రాలు సమర్పించినట్లు తెలిపారు. ఈసందర్భంగా జితేందర్‌నాయక్ మాట్లాడుతూప్రస్తుతం రైతుబీమా నమోదు కోసం కేవలం మూడు వర్కింగ్ డేస్ మాత్రమే గడువు నిర్ధారించడం వల్ల అన్ని గ్రామాల్లో నమోదు పూర్తి చేయడం అసాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రతి మండలానికి కేవలం 6-7మంది వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓలు) మాత్రమే ఉండటం వల్ల, అన్ని అర్హులైన రైతులను గడువులోపు నమోదు చేయించడం సాధ్యం కాదని వివరించారు.రైతులు లబ్ది నుంచి వంచితులుకాకుండా ఉండేందుకు కనీసం 7-10 వర్కింగ్ డేస్ వరకు గడువును పొడగించాలని, గ్రామాల వారీగా తినివీ హాజరు తేదీలను ముందుగానే ప్రకటించాలని, అవసరమైతే అదనపు సిబ్బందిని తాత్కాలికంగా నియమించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.రైతుల సంక్షేమం దృష్ట్యా ఈ విషయాన్ని అత్యవసరంగా పరిగణించి తగిన ఆదేశాలు ఇవ్వాలని జితేందర్ నాయక్ కోరారు.

## విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

బచ్చన్నపేట, ఆగస్టు 13 ప్రభాతవార్త :

విద్యార్థులు మాదక ద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలని వ్యవసాయశాఖ జిల్లా అధికారి అంబికసోని, ఎస్ఐ హమీద్ సూచించారు. ఈ



సందర్భంగా విద్యార్థినీలకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. మత్తు విషవలయాన్ని ఛేదించి, ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు యుక్త వయసులో ఉత్సాహంగా, చురుకుగా ఉంటారని కొత్త అలవాట్లు వైపు మొగ్గు చూపుతారని, ఫలితంగా ప్రమాదకర వ్యక్తుల ద్వారా మాదకద్రవ్యాల బారినపడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. తల్లిదండ్రులు, గురువుల మార్గదర్శకత్వంలో మంచి చెడును అవగాహన చేసుకుని ప్రవర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు రామానుజాచారి, ఎంపిడివో వెంకట మల్లికార్జున్, ఎంఈవో వెంకట్‌రెడ్డి, ఎవో విద్యాకర్‌రెడ్డి, డాక్టర్ సృజన తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో తిరంగ ర్యాలీ

రఘునాథపల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త:

బీజేపీ యువ మోర్చా మండల అధ్యక్షులు బోల్ల రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో "హర్ ఘర్ తిరంగా" బైక్ ర్యాలీని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా నాయకులు కల్నల్ డా.బిక్షపతి పాల్గొని వారు మాట్లాడుతూ ప్రతీఒక్క భారతీయులు ప్రతీఇంటిపై జాతీయజెండా ఎగురవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కల్వగూరి ప్రభాకర్, మర్కాల వెంకట్‌రెడ్డి, వల్లాల ఉపేందర్, యామంకి కొమురెల్లి, వల్లపు తిరుమల్ ప్రసాద్, కట్ల సదానందం, లెక్కల దామోదర్ రెడ్డి, ద్యావర రాజు, మల్కాపురం శ్రీకాంత్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు ఉడుత రంజిత్ యాదవ్, తుమ్మలపల్లి సోమేశ్వర్, మండల ఉపాధ్యక్షులు వాసుదేవరెడ్డి, గాదె ఉపేందర్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి బోల్ల అఖిల్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు తోట మహేష్, కట్ల రాజేష్, బూత్ అధ్యక్షులు మహేందర్, బిక్షపతి, శ్రీనివాస్, గణేష్, ప్రవీణ్, జంపి, యువ మోర్చా కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సాగుకు సరిపడా యూరియా నిల్వలు

- జిల్లాలో సాగుచేసే రైతులకే అమ్మకం జరపాలి
- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

జనగామ టౌన్, ఆగస్టు 13 ప్రభాతవార్త :



జిల్లాలో సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని, అవి సద్వినియోగం య్యేలా పర్యవేక్షణ జరగాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. బుధవారం సాయంత్రం క్యాంపు కార్యాలయం నుండి జిల్లాస్థాయి నుండి మండలస్థాయి వరకు ప్రతీఒక్క వ్యవసాయ అధికారులతో అలాగే పిఏసిఎస్ అధికారులతో గూగుల్ మీటింగ్ ద్వారా యూరియా అమ్మకాల మీద కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మన జిల్లాలో అన్ని ఏజెన్సీలలో కలిపి 1788మెట్రిక్ టన్నుల నిల్వలు ఉన్నాయని, వాటిని మన జిల్లాలో సాగు చేసుకునే రైతులకే అమ్మకం జరిగేలా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు.ప్రతీ ఫర్టిలైజర్ షాప్, పీఏసీఎస్ షాప్ ముందు యూరియా నిల్వలను తెలిపే బోర్డు తప్పకుండ ఏర్పాటు చేయాలన్నారు.ప్రతీ ఒక్క యూరియా బస్తా అమ్మకానికి సంబందించిన రైతు పూర్తి సమాచారం నమోదు అయ్యేలా చూడాలన్నారు.పాస్ బుక్‌ను తప్పకుండ పరిశీలించాలని, అందులో ఉన్న సాగు భూమికి తగ్గట్టుగానే యూరియాను ఆరైతుకు ఇవ్వాలని, ఒక బస్తా కూడా ఎక్కువ ఇవ్వకుండా వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలన్నారు.సాగుకు సరిపడా యూరియా నిల్వలు ఉన్నప్పుడు ఎక్కడైనా కొరత సమస్య ఎదురైతే సంబంధిత అధికారుల మీద చర్యలు తప్పవన్నారు.యూరియా ఫర్టిలైజర్‌షాప్ లోనే కాక పీఏసీఎస్‌లో అలాగే ఆగ్రో షాప్, ఓడీసీఎంఎస్, హక షాప్ లోనో, ఎఫ్‌పీఓ లోకూడా యూరియా అందుబాటులో ఉంటుందని, రైతులు అక్కడ కూడా కొనుగోలు చేసుకోవచ్చన్నారు.

## వర్షాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

బచ్చన్నపేట, ఆగస్టు 13 ప్రభాతవార్త :

భారీవర్షాల కారణంగా మండలప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే తప్ప బయటికి రాకూడదని ఎస్ఐ హమీద్ సూచించారు. బుధవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు, ప్రజలు విద్యుత్ స్తంభానికి, విద్యుత్తు పరికరాలకు దూరంగా ఉండాలని అన్నారు. వాహనదారులు రోడ్డుమీద అత్యంత వేగంగా ప్రయాణించవద్దని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కల్వర్టుల పరిసర ప్రాంతంలో ఉండవద్దని కోరారు. యువకులు చెరువులు వాగుల్లో చేపలు పట్టేందుకు వెళ్ళావద్దన్నారు. గొర్ల కాపర్లు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. చెట్ల కింద ఉండరాదని, రైతులు వ్యవసాయ బావుల వద్దకు వెళ్ళేటప్పుడు కరెంటు మోటార్లతో జాగ్రత్తగా ఉండాలని అన్నారు. సహాయం కోసం దయల్ వంద నంబర్‌కు దయల్ చేసి పోలీసులను సంప్రదించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## పారిశుధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

-మండల ప్రత్యేకాధికారిణి అంబికాసోని

బచ్చన్నపేట, ఆగస్టు 13 ప్రభాతవార్త :



వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పారిశుధ్య పనులపైనా, సీజనల్ వ్యాధులపై ప్రత్యేక శ్రద్ద చూపాలని బచ్చన్నపేట మండల ప్రత్యేక అధికారి, వ్యవసాయశాఖ జిల్లా అధికారిని అంబికసోని అధికారులను ఆదేశించారు. బుధవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో తహశీల్దార్లు, ఎంపిడిఒలు, ఎస్ఐ, ఎఇలు, మెడికల్ ఆఫీసర్లతో మండల ప్రత్యేక అధికారి వ్యవసాయ శాఖ జిల్లా అధికారి అంబిక సోని సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్షలో సీజనల్ వ్యాధులు, మలేరియా స్ప్రేయింగ్, గ్రామాలు, పట్టణాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక డ్రైవ్, ఉపాధి హామీ - లేబర్‌టర్న్ అవుట్, నగటు వేతనం, తాగునీటి సమస్యలు కొనసాగుతున్న పనులు, మ్యుటేషన్లపై తదితర అంశాలపై సమీక్షించారు.వారు మాట్లాడుతూ మండలంలో గ్రామ పంచాయతీలలో పారిశుధ్య డ్రైవ్‌ను నిర్వహించాలన్నారు. కాలువల్లో పూడిక తీత, దోమల లార్వా నివారణ పిచికారీ (ఏఎల్ఓ) కార్యకలాపాలు, తుప్పల తొలగింపుతో సహా బావులు, కుళాయిలు, బోరుల వద్ద మురుగు నీరు నిల్వ ఉండకుండా వివిధ పనులు చేపట్టారు. కీటకాల నాశనానికి బ్లీచింగ్ చల్లారు. మలేరియా దోమల వ్యాప్తి నివారణకు స్ప్రేయింగ్ కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ అధికారులకు, మలేరియా అధికారి సమన్వయంతో పనిచేస్తూ సంబంధిత సిబ్బంది క్షేత్ర స్థాయిలో పలు కార్యక్రమాలు చేయాలన్నారు. జిల్లాలో మలేరియా, డెంగీ వంటి వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు దోమల నివారణ ఆవశ్యమని, అందుకు ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా ప్రతీఇంటిలో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మ్యుటేషన్స్, ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్ల జావ్యంలో వేగవంతం చేయాలన్నారు. వర్షాలు రాకముందే ఉపాధి హామీ పనులు పూర్తి చేయాలని పేర్కొన్నారు.వ్యవసాయ అనుబంధ శాఖలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో వ్యవసాయశాఖ శాఖకు సంబంధించి విత్తనాలు, ఎరువులు, వివిధ పంటల వివరాలు, రైతులకు ఉన్న సమస్యలు, ఎరువుల వివరాలు, పశుసంవర్ధకశాఖకు సంబంధించి వాక్సిన్లు, సీజనల్ వ్యాధులు, హాస్పిటల్, సిబ్బంది పనితీరు వివరాలు, పలు శాఖలకు సంబందించి పలు అంశాలపై వారు సమీక్షించారు. పారిశుధ్య నిర్వహణ, మలేరియా నివారణ చర్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో తహసీల్దార్ రామానుజాచారి,ఎంపిడివో వెంకట మల్లికార్జున్,ఎస్ఐ హమీద్, వ్యవసాయశాఖ మండల అధికారి విద్యాకర్ రెడ్డి, విద్యాశాఖ మండల అధికారి ఇఠి వెంకట్‌రెడ్డి, మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ సృజన వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

# రైతులను అరిగోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**ఖానాపురం, ఆగస్టు 13, ప్రభాతవార్త**

రైతులకు సకాలంలో యూరియా అందించకుండా రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం అరిగోస పెడుతుందని మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నరసయ్య మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్లు అన్నారు. వరంగల్ జిల్లా ఖానాపురం మండలంలో రైతులకు సరిపడా యూరియా అందించకుండా ప్రభుత్వం ఇబ్బంది పెడుతుంటే మరోవైపు యూరియా బస్తాలకు టోకెన్ల పేరుతో వ్యవసాయ శాఖ అధికారులు రైతులను అటూఇటూ తిప్పుతూ అరిగోస పెడుతున్నారని బిఆర్ఎస్ మండల పార్టీ నాయకత్వం తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఖానాపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చినప్పటి నుండి కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వంగా మారిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అంటేనే యూరియా కొరత అని నానుడి ఉందని గుర్తు చేశారు. ఖానాపురం మండలంలో సాగు విస్తీర్ణంలో ఉన్న 30 వేల ఎకరాల్లో సగం భూములకు పట్టాలు లేవని గుర్తు చేశారు. పోడు భూముల్లో గిరిజనులకు మాత్రమే ఆర్ఓఎఫ్ఆర్ హక్కు పత్రాలు కలిగి ఉన్నారని, అనేక ఏండ్లుగా బీసీ, ఓసీలు సైతం పోడు భూములు సాగు చేస్తున్నారని వారిని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులుగా గుర్తించడం లేదా అని మండిపడ్డారు. ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియా అందించడం చేతకాక పట్టా పాస్ పుస్తకం,



ఆధార్ కార్డు, కౌలు కాగితం తేవాలంటూ కొర్రీలు పెట్టడం ఎంతవరకు సమంజసం అని మండిపడ్డారు. 10 ఏండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులను ఏనాడు గోసపెట్టిన చరిత్ర లేదని రైతే రాజుగా నడిపిన ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమని అన్నారు. ఖానాపురం మండలంలో యూరియా కోసం రైతు వేదిక వద్ద వ్యవసాయ శాఖ అధికారుల టోకెన్ల కోసం మూడు గంటలు, సహకార సంఘంలో రశీదు బిల్లు కోసం మరో మూడు గంటలు, యూరియా బస్తాల కోసం గోదాం వద్ద మరో మూడు గంటలు నిలబడితే ఒక్క రైతుకు వచ్చేది 2 యూరియా బస్తాలేనని దీనికి నానో యూరియా లింకు పెట్టడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. వ్యవసాయ శాఖ అధికారులు సామాన్య రైతాంగాన్ని ఎండలో వానలో యూరియా కోసం లైన్లల్లో ఉంచి.. అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుల ఇండ్లకు వెళ్లి మరి యూరియా బస్తాల టోకెన్లు ఇస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని దీన్ని పూర్తిగా మార్చుకోవాలని అధికారులను హెచ్చరించారు. అధికారులు ఇదే పద్ధతిని అవలంబిస్తే ఆధారాలతో సహా ప్రజాక్షేత్రంలో బయటపెట్టి రైతుల చేతిలో గుణపాఠం చెప్పిస్తామని హెచ్చరించారు. రైతుగా తల్లిదండ్రులు యూరియా కోసం పడుతున్న కష్టాలను చూసి బడులకు పోతున్న పసిపిల్లలు సైతం యూరియా కోసం లైన్లల్లో ఉంచిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని అన్నారు. నర్సంపేట నియోజకవర్గం లో అత్యధిక వ్యవసాయ విస్తీర్ణం గల పాకాల ఆయకట్టు కింద యూరియా కోసం రైతులు ఇబ్బంది పడుతుంటే స్థానిక ఎమ్మెల్యే ఏం చేస్తున్నాడని కనీసం యూరియా తెప్పించలేని పరిస్థితుల్లో ఉన్నాడా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన సొసైటీ చైర్మన్లను తప్పుడు మార్గం తొలగించడం కోసం కుచల బుద్ధి ప్రయోగించి జీవోలు తీసుకవచ్చిన స్థానిక ఎమ్మెల్యే కు రైతులకు యూరియా సరిపడా యూరియా అందించే స్థితిలో లేదా అని ప్రశ్నించారు. రైతుకు ఇచ్చే రెండు బస్తాలకు ఒక నానోయూరియా అంటగడుతున్నారని ఇలా ఇవ్వాలని ఏమైనా ప్రభుత్వం నుండి జీవో వచ్చిందా అనేది వ్యవసాయ శాఖ అధికారులు తెలుపాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన ధాన్యానికి బోనస్ వెయ్యకుంటే రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు షేక్ మోలానా, జాటోత్ బాలు నాయక్, గుగులోతు బాలు నాయక్, భూక్య వెంకన్న, బోడ పూలు నాయక్, బండారపు శ్రీనివాస్, మునిందర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరు జాతీయ జెండాను ఎగురవేయాలి

**నర్సంపేట, ఆగస్టు 13, ప్రభాతవార్త**

హర్ ఘర్ తిరంగా లో భాగంగా ప్రతి ఒక్కరు వారి ఇంటి మీద జాతీయ జెండాను ఎగరేయాలని పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, నర్సంపేట మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్లు అన్నారు. బుధవారం బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు వార్ మెమోరియల్ పరిశుభ్రత డ్రైవ్ లో భాగంగా నర్సంపేట పట్టణంలోని సుభాష్ చంద్ర బోస్ విగ్రహాన్ని శుద్ధిచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధులు దేశం కోసం వారి ప్రాణాన్ని సైతం త్యాగం చేసినటువంటి గొప్ప మహనీయులు సుభాష్ చంద్ర బోస్ విగ్రహాన్ని శుద్ధి చేసే అదృష్టం మాకు దక్కిందని గర్విస్తున్నాం అన్నారు మోదీ పిలుపునిచ్చినట్టుగా హర్ ఘర్ తిరంగా లో భాగంగా ప్రతి ఒక్కరు వారి ఇంటి మీద జాతీయ



జెండాను ఎగరేయాలని. దేశం పట్ల ప్రతి ఒక్క పౌరునికి దేశ భక్తి, గౌరవం ఉండాలి అని దేశం పట్ల అంకిత భావంతో ఉండాలని ప్రతి భారతీయునికి తను సగర్వంగా జాతీయ జెండాను తమ ఇంటి పై ఆవిష్కరణ చేసే వెసులుబాటు చట్టాన్ని ప్రవేశ పెట్టిన అవకాశం కల్పించిన ఘనత గౌరవ శ్రీ ప్రధాని నరేంద్ర మోదీదే అని అన్నారు. దేశాన్ని విచిన్నం చేసే శక్తుల పట్ల యువత జాగ్రత్తగా ఉండాలని. దేశ స్వతంత్రం కోసం అతి చిన్న వయసులోనే ఉరి కోయ్యను ముద్దాడిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్దేవ్ లను యువత ఆదర్శంగా తీసుకోవాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రాంచందర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్లా రాంచందర్, జూలూరి మనీష్ గౌడ్, సుంకరి రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సూత్రపు సరిత, ఉపాధ్యక్షులు కాసుల నాగేంద్ర బాబు, రూరల్ ఉపాధ్యక్షులు భూసాని సుదర్శన్, సీనియర్ నాయకులు, గాదగోని అనిల్, పానుగోటి రవీంద్ర చారి, ముత్యల శ్రీనివాస్, వినోద్, యువమోర్చ జిల్లా కార్యదర్శి చిలువేరు అన్వేష్, పట్టణ యువమోర్చ అధ్యక్షులు తప్పెట్ల సతీష్, గోలి యుగంధర్, వెంకటేశ్వర్లు, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# పదో వార్డులో సానిటేషన్ పనులు

**నర్సంపేట, ఆగస్టు 13, ప్రభాతవార్త**

గత రెండు మూడు రోజులుగా కురుస్తున్నటువంటి అకాల వర్షాలకు పదో వార్డులో గల పెద్ద కాలువ లో గుర్రపు డెక్క కొట్టుకొని వచ్చి కాలువ జాము అవడంతో వర్షపునీరు సకాలంగా వెళ్లిపోకపోవడంతో పెద్ద కాలువ ముందు ఉన్నటువంటి రోడ్డుపైకి నీరు చేరుకొని ఇండ్లలోకి వస్తున్నదని చెప్పి అక్కడివాసులు స్థానిక మాజీ కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్కు చెప్పడంతోవెంటనే స్పందించి నటువంటి మాజీ కౌన్సిలర్ మున్సిపల్ అధికారులకు కమిషనర్కి అదేవిధంగా సానిటేషన్



ఇనస్పెక్టర్ కిరణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించినటువంటి అధికారులు అక్కడికి చేరుకొని జెసిబి సహాయంతో అక్కడున్న కాలనీవాసుల సహాయంతో ఆ యొక్క గుర్రపు డెక్కన్ తొలగించి కాల్వకు అడ్డంకులు ఉన్నటువంటి వాటిని చెట్లను అక్కడ జామ్ అయినటువంటి పరిసరాలను మొత్తం శుభ్రం చేసి నీరు సజావుగా వెళ్ళేటట్లు చేశారు. వార్డులోని ప్రజలు స్పందించిన నాయకులకు, మున్సిపల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎదురబోయిన రామస్వామి, వస్తం కృష్ణ గుగులోతు గణేష్, మల్యాల శ్రీను, తోటకూరి నర్సింహరాములు, మద్దెల శ్రీను, కోటసురేష్ వార్డులోని తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## నేడు మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు రాక

**నర్సంపేట, ఆగస్టు 13, ప్రభాతవార్త**



నేడు నర్సంపేట పట్టణానికి మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు రానున్నట్లు బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణగౌడ్ తెలిపారు. మాజీ ఆర్థిక ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు, మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి చేతుల మీదుగా నేడు ఉదయం 11 గంటలకు నర్సంపేట పట్టణంలోని నెక్కొండ రోడ్డులో గల గ్రీన్ స్టార్ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు కావున నియోజకవర్గంలోని అన్ని వార్డుల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## వదూవరులకు ఎమ్మెల్యే ఆశీర్వాదం

**నర్సంపేట, ఆగస్టు 13, ప్రభాతవార్త**



పట్టణం లోని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి రథసారథి రంగు హరికృష్ణ-రమల వివాహానికి ఎమ్మెల్యే దొంతి కుటుంబ సభ్యులు వచ్చి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల ఆహ్వాన పత్రికలు ఆవిష్కరించిన సిఐ

**నర్సంపేట, ఆగస్టు 13, ప్రభాతవార్త**



త్రైత సిద్ధాంతం ఆధ్వర్యంలో పట్టణంలోని సర్వాపూర్‌లో శ్రీ కృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని ఆగస్టు 16 తేదీ నుండి 24 వరకు జరుగు చివరి రోజు ఊరేగింపు వేడుకలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను సీఐ రఘుపతిరెడ్డి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ తప్పక వస్తామని వేడుకలు ఘనంగా సంతోషంగా చేసుకోమని సూచించారు. 24 తేదీ మధ్యాహ్నం 1 గంటలకు ఊరేగింపు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రైతసిద్ధాంతంప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక మహబూబాబాద్ కమిటీ అధ్యక్షురాలు సభ్యులు కృష్ణవేణి, విజయలలిత, సుమలత, సుష్మ, వీరస్వామి లు పాల్గొన్నారు.

## సోలార్ లైట్ బ్యాటరీల చోరీ

**నర్సంపేట, ఆగస్టు 13, ప్రభాతవార్త**

రోడ్డుపై ఉన్న సోలార్ విద్యుత్ స్తంభం బ్యాటరీలు చోరికి గురైన సంఘటన నర్సంపేట మండలంలోని బాంజిపేట గ్రామంలో సోమవారం అర్ధరాత్రి నెలకొంది. గ్రామస్తులు, గ్రామ పంచాయితీ సెక్రటరీ స్నేహలత తెలిపిన వివరాల ప్రకారం బాంజిపేట గ్రామంలో ప్రధాన కూడలి బొడ్రాయి వద్ద గల సోలార్ లైట్ విద్యుత్ స్తంభంకు ఉన్న సుమారు 20 వేల రూపాయల విలువ గల రెండు బ్యాటరీలను స్తంభం బాక్సులు ధ్వంసం చేసి దొంగతనం చేశారని తెలిపారు. దొంగతనం పట్ల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తానని కార్యదర్శి స్నేహలత పేర్కొన్నారు.

# ఘనంగా హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

## మొక్కులు చెల్లించుకున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**రేగొండ ఆగస్టు 13 ప్రభాతవార్త :**

మండలంలోని రంగయ్య పల్లి గ్రామంలో హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపురం మహోత్సవం అంగరంగ వైభవంగా సాగింది. మూడవరోజు హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై ముక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ హనుమాన్ ఆలయానికి ప్రహరీ గోడ నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలను మంజూరు చేయనున్నట్లు తెలిపారు. పోచమ్మ ఆలయానికి ఇప్పటికే నిధులు మంజూరు చేశానని అన్నారు. గ్రామంలో ఉన్న రేణుక ఎల్లమ్మ ఆలయానికి ప్రహరీ గోడ నిర్మాణం కోసం త్వరలోనే నిధులు కేటాయిస్తానని తెలిపారు. గ్రామంలో మధ్యలోనే



ఆగిపోయి ఉన్న అంగన్వాడి భవనానికి, సబ్ సెంటర్ భవన నిర్మాణం కోసం నిధులు కేటాయించి భవన నిర్మాణ పనులు పూర్తి చేస్తానని తెలిపారు. ఆలయాల్లో నిత్యం ప్రజలు పూజలు చేయాలని కోరారు. దేవుళ్ళు ప్రజలను సుఖసంతోషాలతో, పాడి పంటలతో అభివృద్ధి చెందించాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు ఆలయ కమిటీ తరఫున శాలువాతో సన్మానించారు. అనంతరం ఆలయంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన జరిగింది. గ్రామ ప్రజలంతా విగ్రహ ప్రతిష్టాపన లో పాల్గొని అనుమానికి పూజలు నిర్వహించారు. ఆలయంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గుర్రాల వెంకట్ రెడ్డి, సలహాదారుడు నూనె మురళీధర్, ఉపాధ్యక్షుడు బండి నిరంజన్, మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, పిఎస్ఎ చైర్మన్ నడిపెల్లి విజన్ రావు, మాజీ ఎంపీపీ పున్నం లక్షీ ్మ రవి, జిల్లా నాయకులు పుల్లూరి బాబురావు, మోడం ఉమేష్ గౌడ్, బొజ్జం రవి, ఆలయ కమిటీ సభ్యులు గంధం శ్రీనివాస్, గుర్రాల శ్రీనివాస్ రెడ్డి, అసాల కిషన్ రావు, జమలాపురం మోహన్ రావు, నాయకులు కొమ్మరాజు భాస్కర్, దేశిని రంజిత్, గ్రామస్తులు పాల్గొన్నారు.



**జయశంకర్ వార్త**

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# ఘనంగా జనక్ ప్రసాద్ జన్మదిన వేడుకలు

**భూపాలపల్లి, ఆగస్టు 13, ప్రభాతవార్త**




ఎన్‌టియుసి సెక్రెటరీ జనరల్ మరియు తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ గౌరవ జనక్ ప్రసాద్ 73వ జన్మదినన్ని పురస్కరించుకొని భూపాలపల్లి ఐఎన్టియుసి కార్యాలయంలో జనక్ ప్రసాద్ జన్మదిన వేడుకలను జనరల్ సెక్రటరీ పసునూటీ రాజేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన భూపాలపల్లి ఎన్‌టియుసి శ్రేణులు ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్య అతిథిలు గా కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు జోగ బుచ్చయ్య , రఘుపతి రెడ్డి హాజరైనారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ వేణుగోపాల్ యాదవ్ , సెంట్రల్ సెక్రటరీ సదయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజేష్ ఠాకూర్, బ్రాంచ్ సెక్రటరీ కుడుదుల శంకర్ బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీ బాబుమియా, ఫిట్ సెక్రటరీలు గట్టురాజు, చిరుత లక్షి ్మ నారాయణ ,హరి కృష్ణ , సీనియర్ నాయకులు మండల శ్రీనివాస్ , అప్పం రాములు, కోట శ్రీను, మధిర కొమరయ్య వివిధ గనుల సేఫ్టీ కమిటీ,మైన్స్ కమిటీ , టెంపుల్ కమిటీ నాయకులు ఎన్‌టియుసి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూపాలపల్లి ఏరియా ఉత్తమ కార్మికులు వీరే

**భూపాలపల్లి, ఆగస్టు13, ప్రభాతవార్త**



భూపాలపల్లి ఏరియా ఉత్తమ కార్మికులను ఎంపిక చేయటం జరిగిందని పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి తెలిపారు. ప్రతి ఏటా మాదిరిగా ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలను కనబరచిన వారిని యాజమాన్యం తరపున ఆగస్టు 15న నిర్వహించే వేడుకల సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి చేతుల మీదుగా సన్మానించటం జరుగుతుందని వెల్లడించారు. కేటికే 1లో ఓవర్‌మెన్ కొలిపాక అజయ్, సపోర్ట్‌మెన్ సిద్ద సమ్మయ్య, కేటికే 5లో పంప్ ఆపరేటర్ ఎండి సర్వర్‌మియా, కోల్‌కట్టర్ బర్ల రవీందర్, కేటికే 6లో సపోర్ట్‌మెన్ నల్లాల ప్రభాకర్‌రెడ్డి, హాలర్ ఆపరేటర్ గేడెపు ధర్మయ్య, కేటికే 8లో ఫోర్‌మెన్ బండ అచ్యుత్‌రెడ్డి, కోల్‌కట్టర్ పండరి సారంగం, కేటికే ఓసీపీ 03లో హెడ్ ఓవర్‌మెన్ గండి నరేందర్, యాక్టింగ్ చైన్‌మెన్ ఆకుల మహేందర్, కేటికే ఓసీపీ 02లో హెడ్ ఓవర్‌మెన్ ఎండి సలీమ్, జనరల్ అసిస్టెంట్ బర్ల నారాయణ, ఉప్పల్ సీహెచ్‌పిలో మచ్చ శివ కుమార్‌లు ఉత్తమ కార్మికులుగా ఎంపికయినట్లు తెలిపారు. మెరిటోరియస్ స్టూడెంట్స్‌గా శ్రీ లక్ష్మి శివాణి, విజయలక్ష్మిలకు అవార్డులను ప్రధానం చేయటం జరుగుతుందన్నారు. అదే విధంగా భూపాలపల్లి ఏరియా నుండి కేటికే 1వ గనికి చెందిన ట్రామర్ మిద్దెపాక మురళి ఎన్‌సిడబ్ల్యూఏ ఉత్తమ కార్మికుడుగా ఎంపిక కాగా కొత్తగూడెంలో జరిగే కార్యక్రమంలో సీఎండీ చేతుల మీదుగా సన్మానం పొందనున్నట్లు వెల్లడించారు.

# మాదక ద్రవ్య నిరోధంలో అందురూ పాలు పంచుకోవాలి

**భూపాలపల్లి, ఆగస్టు13, ప్రభాతవార్త**



మాదక ద్రవ్య నిరోధంలో అందరూ పాలు పంచుకోవాలని భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మాదక ద్రవ్యాల వినియోగ వ్యతిరేక కార్యక్రమం భూపాలపల్లి ఏరియాలోని కేటికే 8వ గని ఆవరణలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా సింగరేణి కార్మికులు, అధికారులు, కార్మిక సంఘాల నాయకులు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం జీఎం మాట్లాడుతూ మత్తు మన శరీరంను మనసును నాశనం చేస్తుందని, మొదట చిన్న కిక్కు ఇచ్చి తదనంతరం మనల్ని నియంత్రించేస్తుందన్నారు. చదువు మీద దృష్టి పోతుందని, దీంతో ఆరోగ్యం దెబ్బ తినటంతో పాటు జీవితం ప్రమాదంలో పడుతుందన్నారు. ఒకసారి అలవాటు పడితే బయట పడటం చాలా కష్టమని, అందుకే మొదటి దశలో ఈ విషయం గురించి చైతన్యం చేయటం కోసం ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఎస్‌ఓటుజీఎం కవీంద్ర, ఏజీఎం జోతి, ఎర్రన్న, డిజిఎం రాజేశ్వర్, పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, సెక్యూరిటి ఆఫీసర్ మురళీమోహన్, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు మోటపలుకుల రమేష్, బేతెల్లి మధుకర్‌రెడ్డి పాల్గొన్నారు.

# అందరి టీవీ జానపద జాతరను విజయవంతం చేయాలి

**భూపాలపల్లి, ఆగస్టు13, ప్రభాతవార్త**



అందరి టీవీ జానపద జాతర ఈనెల 21న హన్మకొండ కాళోజీ కళాక్షేత్రంలో నిర్వహిస్తున్నందున విజయవంతం చేయాలని ఈ కార్యక్రమం ఇంచార్జీ గోల్కొండ బుచ్చన్న కోరారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద బుధవారం పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, అంజలీ మీడియా గ్రూప్ అందరి టీవీ ఆద్వర్యంలో ఓరుగల్లు జానపద కళా శిఖరాలు వరంగల్ శంకర్, సారంగపాణి స్మరణలో జానపద పురస్కారాలు ఈనెల 21న నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంకు కళాకారులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు అంబాల చంద్రమౌళి, సీనియర్ కళాకారులు కొలుగూరి సంజీవరావు, డాక్టర్ వెన్నెల శ్రీనాథ్, పుల్యాల నరేష్, దుప్పటి రవి, కమ్మల ప్రవీణ్‌కుమార్, కందుకూరి బ్రహ్మచారి, పుల్లా ప్రతాప్, రేలా కుమార్, చింతల లక్ష్మినారాయణ, కాస స్వాతి, నోముల శ్రీనివాస్, గాజుల బిక్షపతి, పుల్యాల తిరుపతి, దోర్నాల రాజేందర్, ఎర్ర సూర్య, నేర్పటి అశోక్, మంద కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల నిరక్ష్యం వల్లే వర్షపు నీరు

## -భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**



మంగళ వారం కురిసిన భారీ వర్షానికి జిల్లా ప్రధాన ఆసుపత్రిలోని పలు వార్డులలోకి వరదనీరు చేరి రోగులు ఇబ్బంది పడిన ఘటనపై బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి జిల్లా ప్రధాన ఆసుపత్రిని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పరిశీలించారు.వైద్యరోగ్య శాఖ ఇంజనీరింగ్ అధికారుల నిరక్ష ్యం వల్లే వర్షపు నీరు చేరిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆసుపత్రి పై అంతస్తు నిర్మాణం జరుగుతున్న క్రమంలో ఇంజనీరింగ్ అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుండా నిర్మాణం చేపట్టడం వలన వరద నీరు ఆసుపత్రి లోని వార్డులలో చేరడం జరిగిందని వెంటనే ఇంజనీరింగ్ శాఖ అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు వహించాలని హెచ్చరించారు. త్వరలోనే ఆసుపత్రి ఆవరణలో గార్డెనింగ్ పనులు చేపట్టి సుందరంగా తీర్చిదిద్దుతామని రోగులు ఎవరు ఆందోళన చెందే అవసరం లేదని అన్నారు. ఆసుపత్రిని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఆసుపత్రి సూపరిన్ టెన్డెంట్ రాజేంద్ర ప్రసాద్, ఆర్.ఎం.ఓ దివ్య, టి జిఎంఐడిసి ఏ.ఈ రవి కిరణ్ పాల్గొన్నారు.

# కార్యాలయ బ్యాంకు అకౌంట్స్ వివరాల కోసం తాసిల్దార్ కు దరఖాస్తు

## ఆర్టీఐ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు

**చిట్యాల, ఆగస్టు 13 ప్రభాతవార్త:**



కార్యాలయ బ్యాంకు అకౌంట్స్ వివరాలు ఇవ్వాలని సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం ఇవ్వాలని సమాచార హక్కు చట్టం జిల్లా అధ్యక్షుడు చర్లపల్లి వెంకటేశ్వర్లు తాసిల్దార్ కు బుధవారం దరఖాస్తు చేశారు.2023 జూలై నుండి 2025 జూలై వరకు కార్యాలయ బ్యాంకు అకౌంట్స్ స్టేట్మెంట్ వివరాలను అందించాలని సమాచార హక్కు చట్టం ఫార్మెట్లో దరఖాస్తు చేశారు. ఆయన వెంట సమాచార హక్కు చట్టం సహ కార్యకర్తలు సత్యనారాయణ, రామ్ రెడ్డి ఇతరులు ఉన్నారు.

# జిల్లా కలెక్టర్‌ను సన్మానించిన రిటైర్డ్ ఉద్యోగులు

**భూపాలపల్లి, ఆగస్టు13, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ ఆద్వర్యంలో శాలువా కప్పి సన్మానం చేశారు. నీతి అయోగ్ అభియాన్‌లో భాగంగా ఉత్తమ సేవలను అందించిన కలెక్టర్ రాహుల్‌శర్మను ఇటీవల తెలంగాణ రాష్ట్ర గవర్నర్ ఘనంగా సన్మానించిన సందర్భంగా అసోసియేషన్ జిల్లా అద్యక్షులు కట్టా రాంచంద్రమూర్తి, ఉపాధ్యక్షులు గాదం పోచయ్య ఆద్వర్యంలో సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు అసోసియేషన్ ఆద్వర్యంలో విశ్రాంతి భవనం, సమావేశ మందిరం కోసం స్థలం కేటాయించటం జరిగిందని, నిర్మాణం చేపట్టుటకు నిధులను కేటాయించాలని కోరారు.

# జిల్లాకేంద్రంలో కంట్రోల్ రూం ఏర్పాటు

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:** భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా కేంద్రంలో ప్రత్యేక కంట్రోల్‌రూం ఏర్పాటు చేసినట్లు జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పొ తెలిపారు. బుధవారం మహబూబాబాద్-మరిపెడ రోడ్డులోని పురుషోత్తమాయగూడెం బ్రిడ్జి, బైపాస్ రోడ్డును పరిశీలించారు. గతేడాది భారీ వర్షాల వలన వచ్చిన వరదలను దృష్టిలో ఉంచుకొని చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా పట్టణంలోని బంధంచెరువు, నిజాం చెరువులను అధికారులతో కలసి పరిశీలించారు. ప్రమాదకరంగా ప్రవహించే చెరువులు, కుంటల వద్దకు ప్రజలు వెళ్లకుండా అధికారులు



అందుబాటులో ఉండి అప్రమత్తం చేయాలన్నారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లరాదని, రాత్రి వర్షం కురిస్తే సహాయక చర్యలు చేపట్టేందుకు రిలీఫ్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రతి విభాగం సిబ్బంది సమన్వయంతో కలసి పనిచేసి భారీ వర్షాల వలన ఆస్తి, ప్రాణనష్టం, పశునష్టం జరుగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేయడం జరిగిందని అత్యవసర సమయాల్లో 7995074803నెంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. అనంతరం మహ్మాత జ్యోతిరావుపూలే బాలికల వసతిగృహాన్ని సందర్శించి వర్షాకాలంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, రుచికరమైన వేడి ఆహారాన్ని వడ్డించాలని, శానిటేషన్ చేయాలని, పిల్లలకు షెడ్యూల్డ్ ప్రకారం వైద్యపరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్లు కృష్ణవేణి, రాజేశ్వర్‌రావు, మున్సిపల్ కమిషనర్‌లు విజయానంద్, రాజేశ్వర్, ఎంపిడిఓ వేణుగోపాల్, పంచాయతీ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-వరద ఉధృతిని పరిశీలించిన జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్**

**గార్ల,ఆగస్టు13,ప్రభాతవార్త:**



వరుసగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ సూచించారు. బుధవారం స్థానిక పాకాల చెక్‌డ్యాంను డిఎస్పి తిరుపతిరావుతో కలసి భారీవర్షంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ అత్యవసరమైతే తప్పా బయటకు రావోద్దన్నారు. రాష్ట్ర వాతావరణ కేంద్రం ఇప్పటికే జిల్లాకు రెండురోజుల రెడ్‌అలెర్ట్ జారీ చేసిందని, ప్రజలు భారీ వర్షాలకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అత్యవసరమేతే తానే స్వయంగా హాజరవుతానన్నారు. ప్రజల ప్రాణాలకు నష్టం వాటిల్లకుండా, వరదనీటి ప్రాంతాల సందర్శనకు ప్రజలు రాకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఈ పరిశీలనలో ఎస్పి వెంట గార్ల-బయ్యారం సిఐ రవికుమార్, బయ్యారం ఎస్సై తిరుపతి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ

**గార్ల,ఆగస్టు13,ప్రభాతవార్త:**



నషా ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాదక ద్రవ్య వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాదక ద్రవ్యాలకు వ్యతిరేక ఉద్యమంలో క్రియాశీల భాగస్వాములం అవుతామని, మాదక ద్రవ్యాల బారిన పడకుండా వ్యతిరేకంగా పోరాడుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ నాగూర్, డ్రగ్స్ వ్యతిరేక కమిటీ కన్వీనర్ రామ్మోహన్‌రావు, అధ్యాపకులు చార్లీ, పొన్నం చందర్, సుందరయ్య, రాజేష్, స్వరూప, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజంకై కృషిచేయాలి

**-జిల్లా అధనపు రెవెన్యూ కలెక్టర్ అనిల్‌కుమార్**

**మహబూబాబాద్ టౌన్,ఆగస్టు13,ప్రభాతవార్త:**




జిల్లాలో డ్రగ్స్ రహిత సమాజంకై ప్రతి ఒక్కరు కృషిచేయాలని మహబూబాబాద్ అధనపు రెవెన్యూ కలెక్టర్ కె.అనిల్‌కుమార్ అన్నారు. బుధవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ప్రతి ఒక్కరితో మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్తు పదార్ధాలకు యువత దూరంగా ఉండాలన్నారు. నేను మాదకద్రవ్యాలపై జరుగుతున్న పోరాటంలో క్రీయాశీలక భాగస్వామిని అవుతానని, డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ నాతో పాటు ఏ ఒక్కరు డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషిచేస్తానని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు, అక్రమ రవాణా చేస్తే వ్యక్తుల సమాచారాన్ని సంబందిత అధికారులకు తెలియజేస్తానని ప్రతిజ్ఞ చేయుచున్నానని అధనపు కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ వెల్ఫేర్ అధికారిని శిరీష, బిసి వెల్ఫేర్ నర్సింహస్వామి, ఎస్సీ కార్పోరేషన్ ఈడి శ్రీనివాసరావు, మైనార్టీ అధికారి శ్రీనివాస్, ప్రోగ్రాం అధికారులు, ఐసిడిఎసన సిబ్బంది రాజు, కొప్పు ప్రసాద్, ఆయా విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## బంధం చెరువుకు మరామత్తు పనులు

**మహబూబాబాద్ టౌన్,ఆగస్టు13,ప్రభాతవార్త:**



భారీ వర్షాల నేపథ్యంలో మున్సిపాలిటిలోని బంధం చెరువు మత్తడి పైనుండి వచ్చే నీరు బయటకు వెళ్లేలా మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్‌రావు ఆదేశాల మేరకు బుధవారం మరామత్తు పనులు చేపట్టారు. జెసిబి సహాయంతో మత్తడి కింద ఉన్న చెత్తను తొలగించారు. వాగు చుట్టూ చెత్తచెదారంతో కూరుకపోయి ఉండడంతో వర్షపు నీరు, మత్తడి నీటీతో ప్రజలకు ఎలాంటి ఆస్థి, ప్రాణ నష్టం జరుకుండా నీటిని బయటకు వెళ్లేలా జెసిబితో తొలగించివేశారు. మత్తడి కింద ఉన్న చెత్తను తొలగించకపోవడం వలన భారీ వర్షాల నేపథ్యంలో వరద ఉధృతి ఎక్కువై రోడ్లపైకి, ఇండ్లలోకి రావడంతో అపార నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ముందస్తుగా మరామత్తు పనులు చేపట్టినట్లు తెలిపారు. మున్సిపాలిటి అధికారులు ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తూ ఎలాంటి నష్టం వాటిల్లకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి మున్సిపల్ కమిషనర్ సూచించారు. వర్క్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్, మున్సిపాలిటి సిబ్బంది తల్లు, గౌరారం శ్రీను తదితరులు ఉన్నారు.

**మహబూబాబాద్ వార్త**

**మహబూబాబాద్, తొర్రూరు**

## బురదమయమైన రోడ్డు

**-వరి నాటు వేసి నిరసన తెలిపిన స్థానికులు**

**బయ్యారం,ఆగస్టు13,ప్రభాతవార్త:**



మండలకేంద్రంలోని రామచంద్రాపురం వెళ్లే ప్రధాన రహదారిలో రుద్రమాదేవి వీది బండ్లమాంబ ఆలయ సమీపంలో రోడ్డు అధ్వన్న స్థితికి చేరుకోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ మేరకు బుధవారం స్థానికులు బురదమయమైన రోడ్డుపై చింతమొద్దులు అడ్డుగా పెట్టి రోడ్డుపైనే నాటు వేసి నిరసన తెలిపారు. అధికారులకు అనేకసార్లు పిర్యాదు చేసినా మరామత్తులు చేయకపోవడం విచారకరం అన్నారు. రోడ్డు స్థంభించిపోవడంతో నిరసన వ్యక్తం చేస్తున్న విషయాన్ని తెలుసుకున్న బయ్యారం ఎస్సై తిరుపతి సంఘటనా స్థలానికి చేరుకొని నిరసనకారులకు నచ్చజెప్పారు. పంచాయతీ కార్యదర్శి, ఆర్‌అండ్‌బి అధికారులతో చరవాణిలో మాట్లాడినట్లు తెలిపారు. నిరసన తెలిపిన వారిలో బైరు అర్జున్, వీరభద్రం, దేశాయి రాము, నాగేష్, అర్జున్, బిక్షం, నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ నిబంధనల మేరకు ఎరువులు విక్రయించాలి

**-జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి విజయనిర్మల**

**గార్ల,ఆగస్టు13,ప్రభాతవార్త:**



ప్రభుత్వ నిబందనల మేరకే ఎరువులను విక్రయించాలని మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి విజయనిర్మల అన్నారు. బుధవారం మండలకేంద్రంతో పాటు పుల్లూరు ఎరువుల దుకాణాల్లో ఎవో రామారావుతో కలసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. లైసెన్స్ ప్రకారం వారికి అనుమతి వున్న ఎరువులను మాత్రమే విక్రయించాలన్నారు. స్టాక్‌బోర్డులో ఎరువుల నిల్వలు, ధరలు రైతులకు కనబడే విధంగా ప్రదర్శించాలన్నారు. ఈ పాస్ మిషన్‌లో ఉన్న ఎరువులు, స్టాక్ రిజిస్టర్, గోడౌన్‌లో ఉన్న స్టాక్‌తో సరిపోవాలని హెచ్చుతగ్గులు ఉంటే సంబందిత డీలర్లపై చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు ఆందోళన చెందవద్దని యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. అదేవిధంగా యూరియాకు బదులుగా పర్యావరణానికి ముప్పు లేని నానో యూరియా అందుబాటులో ఉందని ఎకరాకు అరలీటర్ నానో యూరియాను అన్ని పంటలకు పిచికారి చేయవచ్చున్నారు. భూమిలో అవసరానికి మించి కరగలేని స్థితిలో భాస్వరం నిల్వలు ఉన్నాయని, వాటిని కరిగించి మొక్కలకు అందేలా పాస్పో బాక్టీరియాను ఎకరాకు ఒక లీటర్ చొప్పున నీటిలో కలిపి వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

## లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణ కార్యక్రమం

**మహబూబాబాద్ అగ్రికల్చర్,ఆగస్టు13,ప్రభాతవార్త:**

మహబూబాబాద్ జిల్లాలోని రెండవ విడత ట్రైనింగ్ లైసెన్స్ సర్వేయర్లకు ఈ నెల 18నుండి సర్వే శిక్షణ అకాడమి ఆదేశాల ప్రకారం శిక్షణ కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని జిల్లా ల్యాండ్ సర్వేయర్ అసిస్టెంట్ డైరెక్టర్ నర్సింహమూర్తి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి విడతలో 181మందికి గాను తియరీ, ప్లాటింగ్, ప్రాక్టికల్ పరీక్షలకు హాజరైన వారు మాత్రమే అప్రెంటిషిప్‌కు అర్హులన్నారు. అర్హులైన వారు 134మంది జిల్లాలోని 10మండల సర్వేయర్లు, ఒక డిప్యూటి ఇన్‌స్పెక్టర్‌కు అప్రెంటిస్ కొరకు కేటాయించడం జరిగిందని తెలిపారు.

# పాఠశాలల అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**-చికెన్‌పల్లి, గొల్లబుద్ధారంలో నీట మునిగిన ఇండ్లు, పాఠశాలల పరిశీలన**

భూపాలపల్లి రూరల్, ఆగస్టు 13, ప్రభాతవార్త

గొల్ల బుద్దారం ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్రసత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం చికెన్‌పల్లి గ్రామంలో నీటి మునిగిన ఇళ్లను, గొల్ల బుద్దారం ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం. కురిసిన వర్షాలకు చికెన్ పల్లి గ్రామంలో ఇళ్ళులోకి నీరు చేరిన కుటుంబాల సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రత్యేక కేటగిరి క్రింద ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేస్తామని తెలిపారు.



రహదారిపై వరద నీరు చేరకుండా కల్వర్ట్ లు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆర్ అండ్ బి ఇంజినీరింగ్ అధికారు లను ఆదేశించారు. పంట కాలువలు పిచ్చి మొక్కలతో ఇరుకుగుగా మారడం వల్ల నీరు వెళ్ళడానికి ఆటంకం కలుగుతుందని కాలువలు పరిశుభ్రం చేసేందుకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అనంతరం పాఠశాల పరిశీలించిన శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాఠశాలలో నీళ్లు నిలిచిన ప్రాంతాన్ని, ప్రహరిని, పరిసరాలను పరిశీలించారు. పాఠశాలలో వర్షపు నీరు చేరకుండా తీసుకోవాల్సి న చర్యలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పీఆర్ ఇంజినీరింగ్ అధికారు లను ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న వంట శాల నిర్మాణం పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సౌకర్యాలు కల్పనపై విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మంటమనిషి మా పట్ల దురుసుగా వ్యవహరిస్తుందని, మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించట్లేదని తెలుపగా తక్షణమే వంట మనుషులను తొలగించాలని విద్యాశాఖ అధికారికి సూచించారు. విద్యార్థులు ఆంగ్లంలో అనర్గళంగా మాట్లాడటం పట్ల అభినందించారు. 400 మంది విద్యార్థులు ఈ పాఠశాలలో విద్య నభ్యసించడం, గత సంవత్స రం ఉత్తమ ఫలితాలు సాధించడం పట్ల ప్రధానోపాధ్యాయుడు రవీందర్ రెడ్డిని, ఇతర ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈ ఈ రమేష్, పీఆర్ ఈఈ వెంకటేశ్వర్లు, డీఈఓ రాజేందర్, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా సేవా తరుణి

తొర్రూరు ఆగస్టు 13 ప్రభాత వార్త




పేద విద్యార్థులకు, అవసరార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవా తరుణి అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని సేవా తరుణి క్లబ్ అధ్యక్షురాలు లయన్ తుమ్మూరు శ్రీదేవి రెడ్డి అన్నారు. బుధవారం మాట్లాడుతూ తొర్రూరు మండలం తో పాటు వివిధ మండలాల్లో సేవా తరుణి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తాజాగా తుమ్మూరు కావ్య రెడ్డి సహకారంతో 1 నుంచి 10వ తరగతి వరకు అన్ని సబ్జెక్టులకు సంబంధించిన సుమారు 2 లక్షల విలువ గల బ్రెయిలీ మెటీరియల్ ను అంధ విద్యార్థినీ విద్యార్థులకు జిల్లా గవర్నర్ లయన్ చంద్రశేఖర్ ఆర్య, ఎఫ్ విడిజి సుధాకర్ రెడ్డిల చేతుల మీదుగా అందించినట్టు తెలిపారు. సేవా తరుణి ఆధ్వర్యంలో చేస్తున్న ప్రతి ఒక్క కార్యక్రమం చాలా విలువైందన్నారు. అవసరార్థులను గమనించి వారి అవసరాలు తీరుస్తున్నామని, ఇలాంటి సేవా కార్యక్రమాలను పర్మినెంట్ ప్రాజెక్టుగా తీసుకోవడం జరుగుతుందన్నారు. సేవా కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కార్యకర్తలు కష్టం వస్తే కాపాడుకుంటాం

నరసింహుల పేట.... ప్రభాతవార్త ఆగస్టు 13...



కార్యకర్తకు కష్టం వస్తే కంటికి రెప్పలా కాపడుకుంటామని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షుడు మహబూబ్ ఖాన్ బీసీ సెల్ అధ్యక్షులు గుండ గాని వెంకన్న అన్నారు. బుధవారం నరసింహుల పేట మండలం రామన్నగూడెం గ్రామానికి చెందిన దడిగల పద్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పరామర్శించి నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు గ్రామంలో ఎవరికి కష్టమొచ్చినా ముందు వరుసలో ఉండి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లారెడ్డి అలవాల శ్రీనివాస్ మేక శ్రీనివాస్ మాజీ సర్పంచ్ వెంకన్న చెన్నయ్య కృష్ణయ్య రామ్మూర్తి వీరయ్య బిక్షం శీను వెంకన్న యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయుల కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రెడ్యా

నరసింహుల పేట... ప్రభాతవార్త. ఆగస్టు 13..



నరసింహుల పేట మండలం కొమ్ములవంచ గ్రామానికి చెందిన నమస్తే తెలంగాణ పాత్రకేయులు సలుగు నాగన్న తల్లి నాగమ్మ గారు బుధవారం మృతి చెందడంతో వారి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ వారి కుటుంబాన్ని పరామర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు మాజీ ఎమ్మెల్యే వెంటా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మైదం దేవేందర్ నాయకులు దేవేందర్ నాయక్ కుంభం సుధీర్ రెడ్డి వెంకటేశ్వర్లు లింగా నాయక్ రామన్న సురేష్ పాల్గొన్నారు.

## భారీ వర్షంతో కుంటలుగా మారిన తారు రోడ్డు

నర్సింహులపేట, ప్రభాతవార్త

రెండు రోజుల నుండి కురుస్తున్న అకాల వర్షంతో మండలంలోని అన్ని గ్రామాల్లో రోడ్లన్నీ నీటితో జలమయమే కుంటలుగా దర్శనమిస్తున్నాయి.

## స్వాతంత్ర్య వేడుకలకు ముఖ్య అతిథిగా బెల్లయ్య నాయక్

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర గిరిజన సహకార ఆర్థిక అభివృద్ధి సంస్థ చైర్మన్ (ట్రైకార్) బెల్లయ్య నాయక్‌ను నియమిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం సూచించింది. వేడుకల కార్యక్రమములో జాతీయ పతాక ఆవిష్కరణ, గౌరవ వందనం, సాంస్కృతిక ప్రదర్శనలు, విశిష్ట సేవలకుగాను అధికారులకు మరియు ప్రజలకు పురస్కార ప్రదానం వంటి కార్యక్రమాలు నిర్వహించబడనున్నాయి.

# తొర్రూరు వార్త

## ఝాన్సీ రెడ్డిని కలిసిన నూతన మసీదు కమిటీ సభ్యులు

తొర్రూరు ఆగస్టు 13 ప్రభాతవార్త



తొర్రూరు పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ని తొర్రూర్ జమా మసీద్ నూతన కమిటీ సభ్యులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పుష్ప గుచ్ఛంతో ఘనంగా సత్కరించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన మజీద్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ అలీమ్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అమీర్, కోశాధికారి గౌస్ మొహినుద్దీన్, కమిటీ సభ్యులనుశాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం ల సంక్షేమానికి కట్టుబడి ఉంటుందని, తొర్రూరులోని ముస్లిం కమ్యూనిటీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ముస్లింల అభ్యున్నతికి తమ సహకారం ఎప్పటికి ఉంటుందని తెలిపారు. నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం సోదరులు మహమ్మద్ మోలానా పాషా, యం డి షబ్బీర్ అలీ, ఎండి యాకూబ్ పాషా, ఎస్ డి చాంద్ పాషా, ఎండీ యాకుబ్, ఎండి ఎజాస్, ఎండి గని, మహమ్మద్ ఇస్లాం, గుంశావలి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## జన వికాస ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ

తొర్రూరు ఆగస్టు 13 ప్రభాతవార్త



పర్యావరణ పరిరక్షణ కోసం జన వికాస ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని సుమారు 28 గ్రామాలలో పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. ఆయా గ్రామాలలో పూనాస, మామిడి, బనగానపల్లి, కొబ్బరి, నిమ్మ, వాటర్ ఆపిల్ లాంటి సుమారు 1500 మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కో ఆర్డినేటర్ ఎం. రమా మాట్లాడుతూ గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన గాలి మంచి వాతావరణం పొంద వచ్చని, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అన్నారు. గ్రామాలలో ఆరోగ్య సంరక్షణ ఉండాలంటే మనం మొక్కలు నాటి చూపించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా మన బాల థెరిసా జింగ్రాష ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడంతో తాము పాల్గొనే అదృష్టం కలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్స్ జె. శైలజ, ఎం. శోభ రాణి, ఎం. సరిత, లీడర్స్ మహిళలు పాల్గొన్నారు.

## ఆకేరు వరద ప్రభావాన్ని పరిశీలిస్తున్న తహసిల్దార్

నరసింహుల పేట... ప్రభాత వార్త..



గత రెండు రోజుల నుండి కురుస్తున్న అకాల వర్షాలతో మండలంలోని కౌశల్యదేవిపల్లి ఆఖీరువాగు ఉప్పొంగి అలుగు పోయడంతో బుధవారం తాసిల్దార్ రమేష్ బాబు ఆకేరు వాగు వరద ప్రభావాన్ని పరిశీలించి అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే రెండు రోజుల్లో వర్ష ప్రభావం అధికంగా ఉన్నందున ఎవరు కూడా అత్యవసరం ఉంటే తప్ప బయటికి వెళ్ళకూడదని తాసిల్దార్ మండల ప్రజలకు సూచించారు.

# ప్రజా పాలన అంటూ రైతులను అరిగోస పెడుతున్న ప్రభుత్వం

కొత్తగూడ ఆగస్టు 13 ప్రభాతవార్త

గత నెల రోజులుగా రైతులు యూరియా కోసం పడుతూ తెల్లవారుజామున 5 గంటలకు వచ్చి ఆధార కార్డులు జిరాక్సులు భూమిపై పోగుళ్లపల్లి సొసైటీలో దోరు దగ్గర నుండి దాదాపు 100 మీటర్ల పొడుగు ఆధార్ కార్డు జిరాక్స్ లు లైన్ పెట్టినా యూరియా అందడం లేదని రైతులను అరిగోస పెట్టడమే ప్రజా పాలన అని ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు రామస్వామి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైన్లో పెట్టిన ఆధార్ కార్డులు గాలికి లేచిపోతూ, వరదలో కొట్టుకపోతు తడిసి, చినిగి, ముద్దవుతున్నాయి. అయినా కూడా మళ్లీ జిరాక్స్ తీసి మళ్లీ లైన్లో పెడితే రెండు రోజులకు లేదా మూడో రోజుకు సీరియల్ వస్తుంది. మీరు ఇచ్చే రెండు బస్తాల కోసం రైతులు గత నెల రోజుల నుండి రెండు రోజులు మూడు రోజులు పనులు వదులుకొని ఎండనక వాననక ముసలి వాళ్లు ముడిగా వాళ్ళు లైన్లో నిలబడలేక నానా ఇబ్బందులు



ఎదుర్కొంటున్నారన్నారు. ఇలాంటి ఇబ్బందులు ఏ ప్రభుత్వంలో కూడా రైతులు ఎదుర్కోలేరు అని అన్నారు. మండలంలో పోగుల్లపల్లి సొసైటీకి రైతులు 15 నుండి 20 కిలోమీటర్ల దూరం నుండి రైతులు రావాల్సి వస్తుంది. సొసైటీ మండలంలో ఒక్క దగ్గర కాకుండా జీపీల వైజగా యూరియా లారీ లోడ్లు పంపించి సేల్స్ మేన్ ల ద్వారా రైతులకు యూరియాను రైతులకు పంచ్ అవుట్ స్తే రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోలేరని ప్రభుత్వానికి తెలియజేస్తూ డిమాండ్ చేశారు.




# ఘనంగా ముత్యాలమ్మతల్లి బోనాలు

గంగారం, ఆగస్టు 13 ప్రభాతవార్త



గంగారం మండలంలోని పెద్దయెల్లపురం మర్రిగూడెం జంగాలపల్లి పలు గ్రామాల్లో బుధవారం ముత్యాలమ్మతల్లి బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు మధ్యాహ్నం నుండే ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించే వేడుక ప్రారంభమైంది తొలుత విశ్వబ్రాహ్మణ కుటుంబాలు ముత్యాలమ్మ తల్లి ఆలయాలకు చేరుకొని పూజలు నిర్వహించారు ఆ తరువాత సాయంత్రం మహిళలు బోనాలతో ఊరేగింపుగా డప్పుచప్పుళ్లకు అనుగుణంగా కొనసాగిన శివసత్తుల విన్యాసాలు చేసుకుంటు,ఆలయానికి చేరుకొని తల్లులకు బోనాలు సమర్పించే వేడుక ఆదివారం రాత్రి 8గంటల వరకు ఆనందోత్సవం మధ్య కొనసాగింది బోనాలు చెల్లించి మొక్కులు మొక్కుకొని వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ నాయకులు గ్రామస్థులు పాల్గొన్నారు

# గూడూరులో ఘనంగా తీజ్ వేడుక



గూడూరు, ఆగస్టు 13, ప్రభాతవార్త

గూడూరులో బుధవారం తీజ్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోతు హుసేన్‌నాయక్ ఈ సంబురాల్లో పాల్గొని సందడి చేసారు. ప్రతి సంవత్సరం నిర్వహించే తీజ్ వేడుకల్లో భాగంగా ఉత్సవకమిటీ ఆధ్వర్యంలో గూడూరులో ఈనెల 4 నుండి ఉత్సవాలు ప్రారంభించారు. వేడుకల కొరకు బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై వెదురు బుట్టల్లో నానబెట్టిన గోధుమలను ప్రతి నిత్యం పవిత్ర జలంతో తడపుతూ పూజలు నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు కొనసాగిన ఈ ఉత్సవాల ముగింపు సందర్భంగా బుధవారం ఏపుగా ఎదిగిన గోధుమనారుతో ఉన్న తీజ్ బుట్టలను ధరించి పట్టణంలో ఊరేగింపు నిర్వహించారు. ఈ వేడుకల్లో ప్రత్యేక అతిథిగా పాల్గొన్న జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడు వేడుకనుద్దేశించి మాట్లాడుతూ ఇలాంటి పండుగలు జరుపుతూ బంజార సంస్కృతి సాంప్రదాయాలను కాపాడే ప్రయత్నం చేయడం అభినందనీయమన్నారు. ఈ ఉత్సవాలను అధికారికంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని భారత ప్రభుత్వానికి విన్నవించడం జరిగిందన్నారు. దేశంలో సుమారు పది కోట్ల జనాభాగా ఉన్న బంజారాల సంస్కృతి సాంప్రదాయాలను వెలుగులోకి తెచ్చే అనేక కార్యక్రమాలు ఇప్పటికే నిర్వహించడం జరుగుతున్నదన్నారు. ఇకముందు కూడా ఇలాంటి కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించాలని ఆయన ఉత్సవకమిటీని కోరారు. స్థానికంగా సేవాలాల్ గుడి నిర్మాణం కొరకు కృషి చేస్తామన్నారు. వేడుకలో భాగంగా తీజ్ బుట్టలను మహిళలకు అందజేసి వారితో పాటు ఊరేగింపులో పాల్గొన్న హుసేన్‌నాయక్ అందరితో కలిసి నృత్యాలు చేసి ఆకట్టుకున్నారు. అనంతరం తీజ్‌లను పట్టణ సమీపంలోని పాకాలవాగులో నిమజ్జనం చేసారు. ఈ వేడుకల్లో పలువురు తీజ్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు, బంజార మహిళలు, యువతులు, ఇతర ఆహ్వానితులు పాల్గొన్నారు.

# పాడి రైతులు జర జాగ్రత్త

కొత్తగూడ ఆగస్టు 13 ప్రభాత వార్త

నున్న మూడు రోజుల్లో భారీ వర్షాలు ఉండనున్నాయని వాతావరణ శాఖ ప్రకటించిందని, అందువల్ల, మీ పాడి పశువులను, గొర్రెలు, మేకలను లోతట్టు ప్రాంతాల్లో మేపుకు తీసుకెళ్ళకుండా జర జాగ్రత్త అని మండల పశువైద్యాధికారి శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నేను మాట్లాడుతూ భారీ వర్షాలతో పాటు ఈదురు గాలులు, పిడుగులు పడే అవకాశం ఉంది. కాబట్టి, పశువులను వర్షం పడేటప్పుడు చెట్ల కింద కట్టేయకుండా, పశువుల పాకల్లో ఉంచి మేత మరియు నీరు అందుబాటులో ఉంచలన్నారు. వర్షంలో తడిసిన కరెంట్ పోల్స్ లేదా వైర్లు దగ్గర పశువులను ఉంచితే, షాక్ కొట్టే ప్రమాదం ఉందన్నారు.కావున పశువులను వాటి దగ్గరికి వెళ్లనివ్వకుండని సూచనలు ఇచ్చారు.

# పిఎసిఎస్‌లో యూరియా లొల్లి



గూడూరు, ఆగస్టు 13, ప్రభాతవార్త

ప్రస్తుత వ్యవసాయ సీజన్‌లో రైతులకు యూరియా లభ్యత ఇబ్బందికరంగా మారింది. తమ పంటల సాగుకు అవసరమైన యూరియా బస్తాలు ఖరీదు చేసేందుకు రైతులు లైన్లు కడుతున్న క్రమంలో తోపులాటలు చోటు చేసుకుంటున్నాయి. అందుబాటులో ఉన్న స్టాకు, యూరియా కోసం వేచి ఉన్న రైతుల సంఖ్యను బట్టి ఒక్కో రైతుకు బస్తాల పంపిణీని ఒకటి లేదా రెండింటికి పరిమితం చేస్తున్నారు. సీజన్ ప్రారంభమైననాటి నుండి ఎక్కువగా పిఎసిఎస్ కేంద్రంగానే యూరియా విక్రయాలు కొనసాగుతున్నాయి. అయితే డిమాండ్‌కు తగిన విధంగా పిఎసిఎస్ నుండి ఇండెంట్ పెట్టిన మేరకు కాకుండా తక్కువ మొత్తంలో యూరియా సరఫరా అవుతుండడంతో యూరియా బస్తాలు రైతులకు అందజేయడంలో పిఎసిఎస్ వర్గాలు ఇబ్బందులు పడుతున్నాయి. యూరియా అందుబాటులో ఉన్నప్పుడల్లా ఖరీదు కోసం పెద్ద సంఖ్యలో మహిళలతో సహా రైతులందరు పిఎసిఎస్ వద్దకు చేరుకొని లైన్లు కడుతున్నారు. యూరియా దొరుకుతుందో లేదోనన్న ఆందోళనతో కొన్ని సందర్భాల్లో తోపులాటలు చోటు చేసుకుంటున్నాయి. వందల సంఖ్యలో వస్తున్న రైతులను నియంత్రించడం ఒక దశలో పోలీసులు కూడా ఇబ్బంది పడే పరిస్థితి ఏర్పడుతున్నది. రెండు రోజుల క్రితం కూడా ఇదే పరిస్థితి ఎదురు కావడంతో తోపులాటల నియంత్రణకు పోలీసుల సూచన మేరకు బుధవారం పిఎసిఎస్ ప్రాంగణంలో కర్రలతో బారికేడ్లను ఏర్పాటు చేసారు. స్టాకు అందుబాటులో లేనప్పటికీ యూరియా కోసం రైతులు పిఎసిఎస్ ముందు వేచి ఉండడం గమనార్హం. మండలంలో ఇప్పటి వరకు 846 మెట్రిక్ టన్నుల యూరియా విక్రయించినట్లుగా వ్యవసాయశాఖాధికారులు చెపుతుండగా అందులో ఒక పిఎసిఎస్ కౌంటర్ల ద్వారానే 745 మెట్రిక్ టన్నుల యూరియా విక్రయం జరిపినట్లు చెపుతున్నారు. ఇది గత సంవత్సరం ఈ సమయంలో అమ్మిన యూరియా కన్నా ఎంతో ఎక్కువని పిఎసిఎస్ వర్గాలు తెలిపాయి. ఏదిఏమైనా రైతులు యూరియా గురించి ఆందోళన చెందవద్దని, రైతుల అవసరాలకు సరిపడా అందుతుందని వ్యవసాయాధికారులు చెప్పడం కొసమెరుపు!

# ఘనంగా బీ జే పీ ఆధ్వర్యంలో హర్ గర్ తీరంగా ఉత్సవాలు కొత్తగూడ

ఆగస్టు 13 ప్రభాతవార్త



79 వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హర్ గర్ తీరంగా కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో బుధవారం ర్యాలీ నిర్వహించి మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు యాదగిరి మురళి మాట్లాడుతూ 79 సంవత్సరాల స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రపంచ దేశానికి భారతదేశం యొక్క శక్తిని చాటిన సైనికుల వీరత్వానికి ప్రతీకగా నిలిచిన సైనికుల వీరత్వానికి ఆపరేషన్ సింధూర్ పట్ల గర్వంతో ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటుదాం అని అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యం లో భారత దేశం విశ్వ గురుగా ఆవిర్భవించి ప్రపంచదేశాలు అన్ని కూడా భారత దేశానికి తలవంచే పరిస్థితి ఉంది అని అన్నారు మేకిన్ ఇండియాతో ప్రపంచంలోనే మూడవ ఆర్థిక వ్యవస్థగా భారత దేశం నిలవడం మనందరి ఉమ్మడి విజయం అని పేర్కొన్నారు. భారత సంస్కృతి సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనమని అన్నారు. ప్రపంచ దేశాలలో కూడా ఈరోజు జై శ్రీరామ్ అనే నినాదాలతో రామ నామం ఉండాలని కోరుకుంటూ ప్రపంచ దేశాలు కూడా హిందుత్వాన్ని స్వీకరించిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఈ రోజు ఆపరేషన్ సింధూర్ విజయాలతో ప్రపంచ దేశాలకు కూడా భారతదేశం యొక్క ధైర్య సాహసాలను ప్రపంచ దేశాలకు చూపించిన ఘనత భారత సైన్యందని అన్నారు. భారతదేశాన్ని హిందూ భారతదేశంగా తీర్చిదిద్దడమే భారతీయ జనతా శ్రీనివాస్, పెనక రామన్న, రూప్లా, అనిల్, నరేంద్ర విజయ్, పరుశురాం, బోడ సుమన్, మరియు గంగారం మండల అధ్యక్షుడు నరేందర్, జాడి దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో బోనాల పండుగ

గూడూరు, ఆగస్టు 13, ప్రభాతవార్త



మండలంలో బోనాల పండుగ సందడి కొనసాగుతోంది. పవిత్ర శ్రావణమాసంలో ముత్యాలమ్మతల్లి, పోచమ్మతల్లి దేవతలకు గ్రామగ్రామాన బోనాలు సమర్పించడం ఆనవాయితిగా వస్తున్న క్రమంలో మండలంలో ఈ శ్రావణమాసారంభం నుండి ఒకో గ్రామంలో ఒకో రోజు బోనాల వేడుకలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం మండలంలోని నాయకపల్లి, అప్పరాజుపల్లి, గోవిందాపురం, బొద్దుగొండ, మట్టెవాడ, గొల్లగూడెం గ్రామాల్లో కూడా ముత్యాలమ్మతల్లి బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. మహిళలు డప్పుచప్పుళ్లు, నృత్యాలు, పూనకాల మధ్య భారీ ఊరేగింపులతో బోనాలను అమ్మవారి ఆలయాలకు తరలించి భక్తి ప్రపత్తుల మధ్య సమర్పించారు. అప్పరాజుపల్లి గ్రామంలో నిర్వహించిన ఊరేగింపులో ప్రదర్శించిన నృత్యాలు ప్రత్యేకతను సంతరించుకున్నాయి. ఈ వేడుకలు గ్రామాలో రాత్రి వరకు కొనసాగాయి.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

ఆత్మకూరు(ఎం), ఆగస్టు 13 ప్రభాతవార్త:

మండలంలోని పారుపల్లి గ్రామానికి చెందిన ఈదులకంటి సత్తయ్య అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందాడు. అలాగే మొరిపిరాల గ్రామం మధిర చిన్నగూడెంకు చెందిన బెజ్జరబోయిన సిద్దయ్య మృతి చెందాడు. మృతి చెందిన కుటుంబాలను గ్రామశాఖ ఆధ్వర్యంలో ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ బీఆరెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కేహెచ్‌ఆర్ ఫౌండేషన్ అమేష్ గౌడ్, ఎంపిటిసి సత్యనారాయణ, కదిరం ఆంజనేయులు, బట్టమేకల లింగయ్య, కొసని రాములు, రేగోటి నరసింహ గ్రామశాఖ అధ్యక్షులు ముద్దసాని లక్ష్మీనారాయణ, నిమ్మల దశరథ, మాజీ సర్పంచ్ లు పంజాల స్వామి, బద్దం వెంకట్ రెడ్డి, మండల సెక్రటరీ జనరల్ మామిడి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ముప్పిడి రాజయ్య, సామ వెంకట్ రెడ్డి, మల్లెపూల సత్తయ్య, గోనె సత్తిరెడ్డి, దేవల్ల శ్రీధర్, బెజ్జరబోయిన ప్రశాంత్, కావాటి ఐలయ్య, ముప్పిడి భాష, నిమ్మల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు క్షేత స్థాయిలో అధికారులు అందుబాటులో ఉండాలి

## కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

అధికారులు క్షేత్ర స్థాయిలో అధికారులు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. జిల్లాకు వాతావరణ శాఖ సూచన మేరకు భారీ వర్ష సూచన వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో బుధవారంఐడిఓసి కార్యాలయం నుండి ఎస్పీ కిరణ్ ఖరే తో కలిసి రెవెన్యూ, పంచాయతి రాజ్, ఇరిగేషన్, వైద్య, విద్యుత్తు, వ్యవసాయ, ఆర్ అండ్ బి, మున్సిపల్ శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ 72 గంటల పాటు భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉన్న సందర్భంగా ప్రజలు బయటికి రాకుండా ఇంటిపట్టనే ఉండేలా గ్రామాలు, మున్సిపాలిటీలో టాం టాం వేయించాలి ఆదేశించారు. ఏ సమయంలో క్లౌడ్ బరెస్ట్ అయ్యే అవకాశం ఉందని అన్ని శాఖల అధికారులు గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇబ్బందులు ఎదురైతే కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన 9030632608 కంట్రోల్ రూము నంబర్ కు ఫోన్ చేయాలని ప్రజలకు సూచించారు. రానున్న 3 రోజులు వాతావరణ శాఖ భారీ వర్షసూచన చేసిన నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. భారీ వర్షాల సూచన మేరకు మంగళవారం ముఖ్యమంత్రి వీడియో కాన్ఫెరెన్స్ నిర్వహించి తగు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలను అన్ని శాఖల అధికారులు తప్పక పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రతీ శాఖ అధికారులు, సిబ్బంది వారి పరిధిలో గల



విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. నిరక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కాజ్ వే లపై ప్రజలు ప్రయాణం చేయకుండా నిలుపుదల చేయాలని భారీ కేడింగ్, ట్రాక్టర్లు అడ్డు పెట్టాలని పోలీస్, రెవెన్యూ, పంచాయతి, ఆర్ అండ్ బి సిబ్బంది పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. చెరువులు తెగే పరిస్థితి ఉంటే వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు అధికారులు, సిబ్బంది కార్యస్థానాల్లో అందుబాటులో ఉండి ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు విద్యుత్తు ప్రమాదాలు వాటిల్లకుండా సంబంధిత శాఖల అధికారులు రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. శిధిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసించే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి వసతి, భోజన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. అన్ని సంక్షేమ హాస్టల్ లో విద్యార్థులు పట్ల జాగ్రత్తగా ఉండాలని, బయటకు వెళ్లకుండా పర్యవేక్షణ చేయాలన్నారు. పొంగి పోర్లే వాగులు, చెరువులు, రిజర్వాయర్లు, నదుల వద్దకు ప్రజలు వెళ్లకుండా నియంత్రణ చేయాలని సూచించారు. వర్షాల వల్ల నీరు కలుషితమై దోమలు ప్రబలి సీజనల్ వ్యాధులు ప్రబల కుండ వైద్య సిబ్బంది ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రసవ సమయం దగ్గర ఉన్న గర్భిణి లను, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వ్యక్తులను గుర్తించి ముందస్తుగా ఆసుపత్రిలో చేర్పించాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. ప్రతి శాఖ అధికారులు వారి వారి సిబ్బంది సమావేశం ఏర్పాటు చేసి అప్రమత్తం చేయాలని పేర్కొన్నారు. టామ్ టామ్ వేపించి ప్రజలను అలర్ట్ చేయాలన్నారు. మున్సిపల్, రెవెన్యూ డివిజన్ పరిధిలోని కాటారం సబ్ కలెక్టర్, ఆర్డిఓ కార్యాలయాల్లో కంట్రోల్ రూములు ఏర్పాటు చేస... ప్రజలకు కంట్రోల్ నెంబర్లు ఏర్పాటు చేయాలని వివరించారు. భారీ వర్షాలు వల్ల వరదలు, ఇళ్లకు నష్టం, రహదారులు ధ్వంసం, చెట్లు కూలిపోవడం వంటి విపత్కర పరిస్థితులు ఎదురైన సందర్భంలో వెంటనే కంట్రోల్ రూములకు సమాచారం అందించాలని కలెక్టర్ తెలిపారు జిల్లా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, యంత్రాంగం సలహాలు, సూచినలు పాటించి యంత్రాంగానికి సహకరించాలని సూచించారు. అనంతరం మండల వారిగా సంసిద్ధత వివరాలను అడిగి తెలుసుకున్నారు. యంత్రాంగం, ప్రజలు వాతావరణ శాఖ ముందస్తు ఇస్తున్న అప్ డేట్స్ గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ అకస్మాత్తుగా వర్షం వచ్చే అవకాశం ఉన్న దృష్ట్యా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. 25మంది ఎస్ డిఆర్ ఎఫ్ సిబ్బంది సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఎలాంటి సమస్యలు వచ్చిన ఎదుర్కోడానికి యంత్రాంగం సంసిద్ధంగా ఉండాలని సూచించారు. అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఇరిగేషన్, విద్యుత్తు, పంచాయతీరాజ్, వైద్య, మత్స్య శాఖ, అధికారులతో పాటు అన్ని మండలాల తహసిల్దారులు, ఎంపీడీఓలు, డివిజన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు అలర్ట్‌గా ఉండాలి

- వర్షం నేపథ్యంలో ముందస్తు చర్యలు
- వైద్యులు అందుబాటులో ఉండాలి
- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అలర్ట్‌గా ఉండాలని, అదేవిధంగా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని, వైద్యులు 24గంటలు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆదేశించారు. బుధవారం జిల్లాలోని కొడకండ్ల మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఈసందర్బంగా ముందుగా రామారం చెరువును పరిశీలించి భారీవర్షాలు కురిసి చెరువు నిండిపోయినప్పుడు తీసుకోవాల్సిన చర్యల గురించి పోలీసు, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. అనంతరం మండలంలోని పలు ఫర్టిలైజర్ షాపులను, పీఏసీఎస్‌ను సందర్శించి ఇప్పటివరకు జరిగిన అమ్మకాల వివరాలను, స్టాక్ వివరాలను కలెక్టర్



క్షుణ్ణంగా పరిశీలించారు. రిజిస్టర్‌లో నమోదు చేసిన వివరాల ఆధారంగా ఏ రైతుకు ఎంత భూమి ఉంది, ఎన్ని యూరియా బస్తాలు ఇచ్చారని కలెక్టర్ చూశారు. రైతుకు ఉన్న ఎకరాలను బట్టి యూరియాను అమ్మాలని, అవసరాని కంటే ఎక్కువ యూరియాను అమ్మి కొరతను సృష్టించవద్దని ఆదేశించారు. జిల్లాలో సాగుకు సరిపడా యూరియా ఉన్నదని, దానిని సద్వినియోగం చేసుకోవాలని, ఏ రైతుకు ఎంత అవసరమో వారిసాగు భూమికి తగ్గట్టుగా మాత్రమే యూరియా అమ్మాలన్నారు. ప్రతీ అమ్మకంకి సంబందించిన వివరాలు రిజిస్టర్‌లో పక్కగా నమోదు కావాలన్నారు. అనంతరం పిహెచ్‌సిని సందర్శించి అటెండెన్స్ రిజిస్టర్ ప్రకారంగా సిబ్బంది ఉన్నారా లేదా అని ముందు కలెక్టర్ తెలుసుకున్నారు. మందులు సరిపడా నిలువలు ఉన్నాయి లేదా అని కూడా చూశారు. అనంతరం వైద్యాధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అలర్ట్‌గా ఉండాలని 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండాలన్నారు. వర్షాల నేపథ్యంలో మరింత అలర్ట్‌గా ఉండాలని, సమయానికి వైద్య సేవలు అందాలన్నారు. చివరిగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి ఇసుక, మొరం, కంకర తదితర మెటీరియల్ సమస్యలు ఏమైనా ఉన్నాయా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. కంకర, మొరం అలాగే మేస్త్రీ ల విషయంలో అధిక దరల సమస్యలు ఏర్పడితే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. అనంతరం లింగాలఘనపూర్ మండలంలోని కుందారం బ్రిడ్జ్ మీద నుండి భారీ వాహనాలు వెళ్లేందుకు వీలుగా జరుగుతున్న పనులను కూడా కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, వ్యవసాయ, వైద్య తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అనివెట్టి మండపంలో మహా లింగార్చన

కాళేశ్వరం, ఆగష్టు 13, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి దేవాలయంలో బుధవారం సాయంత్రం ఉప ప్రధాన అర్చకులు పనకంటి ఫణీంద్ర శర్మ ఆధ్వర్యంలో అర్చకులు, వేద పండితులు దేవస్థాన అనివెట్టి మండపంలో మహ లింగార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ప్రతాప మారుతి భజన మండలి చెన్నూరు వారిచే భజన కార్యక్రమంను నిర్వహించినట్లు కార్యనిర్వహణాధికారి ఎస్.మహేష్ తెలిపారు. మహ లింగార్చన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు అర్చక స్వాములు తీర్థప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.మహేష్, సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, భక్తులు, కాళేశ్వరం గ్రామస్థులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్టీఐను ధిక్కరించిన మెజిస్ట్రేట్‌లు

## ఈనెల 19న కమిషన్ ఎదుట

## హాజరుకావాలని నోటీసుల జారి

## మెజిస్ట్రేట్ స్థాయి అధికారుల ధిక్కరణపై పెదవి విరుపు

## సమాచార హక్కు చట్టాన్ని దిగజార్చడంపై

## మండిపాటు

చిట్యాల, ఆగస్టు 13 ప్రభాతవార్త :

సమాచార హక్కు చట్టం 2005 ప్రజల చేతిలో వజ్రాయుధమని పౌరులు అడిగిన సమాచారాన్ని చట్టం లో పొందుపరిచిన గడువు లోపు ఇవ్వాల్సిన బాధ్యత ఉంటుందని కేంద్ర ప్రభుత్వం సమాచార హక్కు చట్టాన్ని పటిష్ఠంగా అమలుపరిచి ంది . ఇందుకు భిన్నంగా చిట్యాల , టేకుమట్ల మండలాలకు చెందిన తహసిల్దారులు వ్యవహరించిన తీరు విమర్శలకు దారి తీసింది. మెజిస్ట్రేట్ గా పిలువబడుతున్న అధికారులు సరియైన సమాచారం గడువులోగా అందించకపోవడంతో కమిషన్ ఎదుట హాజరుకావాలనే పిలుపును అందుకున్నారు. వివరాల్లోకి వెళితే మండలంలోని చింతకుంట రామయ్య పల్లి గ్రామానికి చెందిన రామ్ రెడ్డి అనే రైతు ఆగస్టు 23 2022 న 6(1) సెక్షన్ ప్రకారం సమాచార హక్కు చట్టం కింద తనకు చెందిన భూమి వివరాలను ఇవ్వాల్సిందిగా ఏడు అంశాలతో దరఖాస్తు చేసినట్టు చెప్పారు. రైతు కోరిన సమాచారాన్ని చట్టం ప్రకారం గడువులోగా అప్పటి తాసిల్దార్ ఇవ్వకుండా జాప్యం చేశారు. దీంతో రైతు రాంరెడ్డి సెప్టెంబర్ 30 2022 న 19(1) సెక్షన్ కింద ఆర్డీవోకు అప్పీల్ చేసినట్లు చెప్పారు. ఆర్డీవో సైతం సరియైన సమాచారం ఇవ్వలేదని పేర్కొన్నారు. అనంతరం తహసిల్దార్, ఆర్డీఓ ల పై అప్పటి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా 28 అక్టోబర్ 2022 న 20(2) సెక్షన్ కింద దరఖాస్తుదారుడు రాష్ట్ర సమాచార కమిషన్ ఫిర్యాదు కావచ్చునని జిల్లా కలెక్టర్ చెప్పినట్లు తెలిపారు. దరఖాస్తుదారుడైన రామ్ రెడ్డి 19(3) సెక్షన్ కింద పూర్తి సమాచారాలతో సమాచార హక్కు కమిషనర్ కు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు సంబంధిత తాసిల్దారులకు ఈనెల 19న కమిషన్ ఎదుట హాజరు కావాల్సిందిగా నోటీసులు అందాయి. ఇది ఇలా ఉండగా చిట్యాల మండల కేంద్రానికి చెందిన గుర్రపు శ్రీధర్ గౌడ్ అనే వ్యక్తి టేకుమట్ల మండల అప్పటి తహసిల్దార్ కు తనకు సంబంధించిన భూమి వివరాలను అందించాలని కోరుతూ సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం ఐదు అంశాలతో కూడిన సమాచారాన్ని జూన్ 31 2022 తాసిల్దార్ కు దరఖాస్తు చేసినట్లు చెప్పారు. 22 ఆగస్టు 2022 వరకు సై తం చట్టంలో పొందుపరిచిన గడువు తీరినప్పటికీ సమాచారం ఇవ్వలేదని తెలిపారు. శ్రీధర్ సైతం ఆర్డీవోకు, జిల్లా కలెక్టర్ ను ఆశ్రయించినట్లు పేర్కొన్నారు . చిట్యాల, టేకుమట్ల తహసిల్దార్ లపై కమిషన్ కు దరఖాస్తులు చేయగా ఈనెల 19న కమిషన్ ఎదుట హాజరుకావాలని సంబంధిత తాసిల్దారులకు నోటీసులు అందాయి. సమాచార హక్కు చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ పౌరులు అడిగిన సమాచారం ఇవ్వని ఇద్దరు మెజిస్ట్రేట్ కమిషన్ ఎదుట హాజరు కావడంపై మండలాల ప్రజ లు నివ్వెర పోతున్నారు. అయితే చట్టాన్ని పరిరక్షించాల్సిన మెజిస్ట్రేట్ స్థాయి అధికారులు హాజరు కావడంపై మండలాల ప్రజలు పెదవి విరుస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు సమాచార హక్కు చట్టాన్ని గౌరవించి, పౌరులు అడిగిన సమాచారాన్ని గడువులోగా అందించాలని మండలాల ప్రజలు, ప్రజా ప్రతిని ధులు , కోరుచున్నారు.

# వడ్లకొండ చెరువును సందర్శించిన ఎమ్మెల్యే

పర్వతగిరి, ఆగస్టు 13, ప్రభాతవార్త

పర్వతగిరి మండలంలోని వడ్లకొండ గ్రామపంచాయతి పరిధిలోని ఊరచెరువును గౌరవ వర్ధన్నపేట శాసనసభ్యులు కె. ఆర్. నాగరాజు, జిల్లా కలెక్టర్ సత్యశారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి సందర్శించారు. అట్టి చెరువు కట్టకు వెంటనే మరమ్మతులు చేయవలసినదిగా ఆదేశించినారు. ఇట్టి కార్యక్రమంలో ఆర్డీవో సత్యపాల్ రెడ్డి , మండల పరిషత్ అభివృద్ధి అధికారి మాలోత్ శంకర్ నాయక్, తహసీల్దార్ వెంకటస్వామి, మండల పంచాయతీ అధికారిశాంజన్ స్వామి, ఇరిగేషన్ శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్, ఇతర అధికారులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## అభివృద్ధిని జీర్ణించుకోలేకపోతున్న బిఆర్ఎస్ నాయకులు..

### -కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు భూపెల్లి రాజు

కాటారం, ఆగస్టు 13, ప్రభాతవార్త



కాటారం మండలంలో జరుగుతున్నటువంటి అభివృద్ధిని జీర్ణించుకోలేక మంథని నియోజకవర్గ ప్రతిపక్ష నాయకుడు వారి కార్యకర్తలతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై అలాగే మంత్రి శ్రీధర్ బాబుపై ఇష్టానుసారంగా అనుచిత వ్యాఖ్యలు చేపిస్తున్నాడని కాటారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు భూపెల్లి రాజు బుధవారం ఆరోపించారు. కాటారం మండలంలో జరుగుతున్నటువంటి అభివృద్ధిని చూసి భవిష్యత్తులో రాజకీయంగా పుట్టగతులు ఉండవని ఎలాగైనా మా నాయకుడు మంత్రి శ్రీధర్‌బాబు మీద అవినీతి ఆరోపణలు నిత్యం కొనసాగిస్తున్నారని విమర్శించారు. గతంలో 10సంవత్సరాలు మీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆనాడు మీకు మీ నాయకునికి అభివృద్ధి చేయాలనే ఆలోచన రాకుండా కేవలం అక్రమ సంపాదన మీద దృష్టి పెట్టి అక్రమంగా వేల లారీలతో పదుల సంఖ్యలో ఇసుక క్వారీలు ఓపెన్ చేపించి, అధికలోడుతో రోడ్లను ధ్వంసం చేసి ఈనాడు అదే రోడ్ల దగ్గరికి వెళ్లి మొసలి కన్నీరు కారుస్తున్నారన్నారు. ఆనాడు మీరు చేసిన పాపాలను ఒక్కొక్కటిగా మంత్రి శ్రీధర్ బాబు కడుక్కుంటూ వస్తున్నారని, కాటారం జడ్పీ చైర్మన్ అడ్డం పెట్టుకొని కాంట్రాక్ట్ అవుతారమెత్తి కరెంటు బుగ్గల కాడ నుంచి చిన్నది పెద్దది అనే తేడా లేకుండా అన్ని కాంట్రాక్టులు మీరే చేసుకుని అభివృద్ధిని మీ ఇంటికే పరిమితం చేసుకొని ప్రజల సొమ్ము దోసుక తిన్నది మీరు కాదా అని అన్నారు. అభివృద్ధి గురించి మాట్లాడానికి సిగ్గు లేదా అని, కేవలం రాజకీయ ఉనికి కాపాడుకునేందుకే తెల్లారి లేస్తే ఎలాగైనా కాంగ్రెస్ పార్టీని మంత్రి శ్రీధర్ బాబుని బదనం చేయాలనే దురుద్దేశంతో సోషల్ మీడియాలో పేపర్లలో కనిపించాలని నోటికి అదుపు లేకుండా ఇష్టానుసారంగా మాట్లాడితే సహించేది లేదని అన్నారు. ఇప్పటికైనా నీ బుద్ధి మార్చుకొని మేము చేస్తున్నటువంటి అభివృద్ధిని స్వాగతించి ప్రజలలో మీకున్న కొద్దిపాటి పేరుని కూడా కాపాడుకోండని, లేకుంటే ప్రజలే మీ పైన తిరగబడే రోజులు వస్తాయని హెచ్చరించారు.

## హడల్ జిమ్ సెంటర్‌ను సందర్శించిన పుట్ట మధు

కాటారం, ఆగస్టు 13, ప్రభాతవార్త



కాటారం మండలకేంద్రంలో గల హడల్ జిమ్ సెంటర్‌ను బుధవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సందర్శించారు. ఈసందర్భంగా నిర్వాహకులు శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పుట్ట మధును శాలువాతో నిర్వాహకులు శ్రీనివాస్ సన్మానించారు. అదేవిధంగా కాటారం మండలకేంద్రంలోని బజాజ్ ఆటో షో రూమ్‌లో మహదేవపూర్ మండలం అంబట్‌పల్లి గ్రామానికి చెందిన దుంపల రఘు నూతన ఆటోను ప్రారంభించి శుభాకాంక్షలను తెలియజేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, బిఆర్ఎస్ పార్టీ కాటారం, పలిమెల మండలాల అధ్యక్షులు జోడు శ్రీనివాస్, జవ్వాజి తిరుపతి, జక్కు శ్రవణ్, ఉప్పు సంతోష్, వంగల రాజేంద్ర చారి తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి పుట్ట మధు పరామర్శ

కాటారం, ఆగస్టు 13, ప్రభాతవార్త



కాటారం మండలంలోని దేవరాంపల్లిలో అనారోగ్యంతో మృతి చెందిన నంది సంతోష్ మరణించగా వారి కుటుంబ సభ్యులను బుధవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. వారివెంట బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, బిఆర్ఎస్ పార్టీ కాటారం, పలిమెల మండలాల అధ్యక్షులు జోడు శ్రీనివాస్, జవ్వాజి తిరుపతి, జక్కు శ్రవణ్, ఉప్పు సంతోష్, వంగల రాజేంద్ర చారి, తూటి మనోహర్, చిలువేరు రాజస్వామి తదితరులు ఉన్నారు.

## నేరాల కట్టడి కోసం అధికారులు మరింత శ్రమించాలి

### -పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు భరోసా కల్పించాలి
### -ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలి
### -స్థానిక ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలి
### -జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

మల్హర్‌రావు, ఆగస్టు 13, ప్రభాతవార్త



ప్రజలకు అందుబాటులో ఉంటూ, పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు భరోసా కల్పించే విధంగా పనిచేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖేరే అన్నారు. బుధవారం వార్షిక తనిఖీలో భాగంగా కొయ్యూరు పోలీసు స్టేషన్‌ను ఎస్పీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ స్టేషన్ సిబ్బంది పనితీరును, వివిధ రకాల రికార్డ్స్‌లను పరిశీలించడంతో పాటు, వివిధ ఫిర్యాదులపై చర్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న సిడి ఫైల్స్‌ను, పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను, గ్రేవ్ కేసెస్‌లలో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. నిందితుల అరెస్ట్, కోర్ట్‌లో పెండింగ్‌లో వున్న కేసులు, వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను, రోడ్డు ప్రమాదాల నివారణకు, నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు, సమస్యాత్మక గ్రామాల వివరాలు, ట్రబుల్ మాంగర్స్, వివరాలను ఎస్సై నరేష్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ..పోలీస్ స్టేషన్‌కు వచ్చే వారితో అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని భరోసా వారిలో కలిగించాలన్నారు. నేరాల కట్టడి కోసం అధికారులు మరింత శ్రమించడంతో పాటు, నేరం జరిగిన వెంటనే పోలీసులు వేగంగా స్పందించాలని, రానున్న స్థానిక ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు తగిన చర్యలు చేపట్టాలని, అలాగే అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచి, పటిష్ట చర్యలు తీసుకోవాలని ఎస్పీ పేర్కొన్నారు. కార్యక్రమంలో కాటారం డిఎస్పీ సూర్యనారాయణ, కాటారం సీఐ నాగార్జున రావు, ఎస్సైలు మహేంద్ర కుమార్, రజన్ కుమార్, సీసీ ఫణీ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత..

### -కాళేశ్వరం పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ
### -కాళేశ్వరంలో శానిటేషన్ నిర్వాహణ

కాళేశ్వరం, ఆగస్టు 13, ప్రభాతవార్త

మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. వర్షాకాలం నేపథ్యంలో ప్రజలు సీజనల్ వ్యాధుల భారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పలు సూచనలు చేశారు. ఈమేరకు పారిశుద్ధ్య కార్మికులతో బుధవారం పలు కాలనీలలో, మెయిన్ రోడ్ వెంట శానిటేషన్ చేపిస్తూ బ్లీచింగ్ పౌడర్ చల్లిపించారు. రాబోయే రెండు రోజులు అతి భారీ వర్షాలు కురుస్తాయన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రోగాల భారిన పడకుండా తగు జాగ్రత్తలు పాటించాలని పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ కోరారు. వారి వెంట కారోబార్ సాయి, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ నిర్మాణాలపై స్పష్టమైన వైఖరి తెలియజేయాలి

### -సీపిఎం మండల కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్

కాటారం, ఆగస్టు 13, ప్రభాతవార్త



కాటారం మండలంలో అక్రమ నిర్మాణాలపై స్పష్టమైన వైఖరి తెలియజేయాలని సీపిఎం మండల కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్ బుధవారం ప్రకటనలో ఆరోపించారు. కాటారం సబ్ డివిజన్ పరిధిలో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు సాగుతున్న కానీ వాటికి కేవలం నోటీసుల వరకే పరిమితం చేస్తున్నారన్నారు. ఏమైనా అధికారులను వివరణ కోసం యత్నిస్తే నోటీసులు అందజేశామని చేతులు దులుపుకుంటున్నారే తప్ప అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయకుండా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు అక్రమ నిర్మాణాలపై స్పష్టమైన వైఖరిని తెలియజేయాలని, లేనిపక్షంలో ప్రజలను కూడగట్టుకొని పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

## లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### -మత్స్యకారులు చేపల వేటకు వెళ్లరాదు
### -టేకుమట్ల ఎస్సై దాసరి సుధాకర్

టేకుమట్ల, ఆగస్టు 13, ప్రభాతవార్త



లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మత్స్యకారులు ఎవరూ కూడా చేపల వేటకు వెళ్లరాదని టేకుమట్ల ఎస్సై దాసరి సుధాకర్ అన్నారు. బుధవారం మండలంలోని గర్మిళ్లపల్లి గ్రామ శివారు కలికోట పరివాహ ప్రాంతంలో గల మానేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో పరిశీలించారు. ఈనేపథ్యంలో ఎస్సై సుధాకర్ తన సిబ్బందితో కలిసి మానేరు పరివాహక ప్రాంతంలో పర్యటించారు. వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నందున మత్స్యకారులు ఎవరూ కూడా చేపల వేటకు వెళ్లరాదని సూచించారు. ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. వాగు ఉధృతిని గమనిస్తూ, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. వాగు ఉధృతిని గమనిస్తూ, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రయాణీకులు వాగు దాటే ప్రయత్నాలకు వెళ్లరాదని అన్నారు. యువకులు ఈత సరదాలకు వెళ్లకూడదని ఆదేశించారు. గర్భిణీలు ఉంటే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని తెలిపారు. వారి వెంట స్థానిక పోలీసు సిబ్బంది ఉన్నారు.

## రెండు రోజులలో ఈకేవైసీ చేయించుకోవాలి

### -మహాముత్తారం ఎంపీడీఓ శ్రీనివాస రావు

మహాముత్తారం, ఆగస్టు 13, ప్రభాతవార్త



మహాముత్తారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో రెండు రోజులలో తప్పకుండా ఈకేవైసీ కోసం లబ్ధిదారులను(పిల్లలు, గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు, కౌమార బాలికలు)ఆధార్ చేపించు కోవాలని మహాముత్తారం ఎంపీడీఓ శ్రీనివాస రావు బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. సీడీపీఓలు, సూపర్‌వైజర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఏడబ్ల్యుడబ్ల్యుల తో సమన్వయం చేసుకొని 100% పూర్తి చేయాలని కోరారు.

## డ్రగ్స్ రహిత జీవనశైలిని కొనసాగించాలి

*ఆగష్టు 13, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:మాదకద్రవ్యాల వినియోగం నిర్మూలన లక్ష్యంగా “ నశా ముక్త భారత్ అభియాన్ “ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ డి. విజయభాను పాల్గొని ఆర్టీసీ ఉద్యోగులకు యాంటీ డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయభాను మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులు మాధక ద్రవ్యాల డ్రగ్స్ మహమ్మారి బారిన పడకుండా జాగ్రత్త పడాల్సిన అవసరం ఉందని, మత్తు పదార్థాల వల్ల కలిగే ఆరోగ్య సామాజిక చట్టపరమైన సమస్యలు వాటి వల్ల కలిగే అనర్థాలు దాని పర్యవసానాల పై అవగాహన కలిగించారు. ఉద్యోగులందరూ సామాజిక బాధ్యతగా వ్యవహరించి ఎవరైనా డ్రగ్స్ అమ్ముతున్న కొనుక్కుంటున్న లేదా తాగుతున్నారని తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, వరంగల్ జిల్లాను డ్రగ్స్ ఫ్రీ రహిత జిల్లాగా చేయడంలో ఆర్టీసీ ఉద్యోగులు ప్రముఖ పాత్ర వహించాలని వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్( ఆపరేషన్ ) కేశరాజు భానుకిరణ్,



ఏవో భూక్య రవీందర్, పిఓ ఆఫీస్ అసిస్టెంట్ మేనేజర్ వీరన్న, ఆర్టీసీ డిస్పెన్సరీ డాక్టర్ నాగబండ కీర్తి, ఏవో ఆఫీస్ సూపరెన్టెంట్ సురేందర్, ఆర్.ఎం పిఏ రమేష్ తదితరులతోపాటు రీజనల్ మేనేజర్ కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రజల ఇబ్బంది పట్టని ప్రభుత్వం

*ఆగష్టు 13, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*



భారీ వర్షాల నేపథ్యంలో 4వ డివిజన్ జ్యోతి బసు నగర్, 5వ డివిజన్ డబ్బాల్ పెద్ద మోరి, నాయిమ్ నగర్ నాలా ను బుధవారం సాయంత్రం ప్రభుత్వం మాజీ చీఫ్ విప్ హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూభారీ వర్షాలు నగరాన్ని ముంచెత్తుతున్నాయని, ప్రభుత్వం కనీస చర్యలు చేపట్టకపోవడం శోచనీయం అని అన్నారు. పేదల కష్టాలు ప్రభుత్వ పెద్దలకు తెలియకపోవడం, తెలుసుకోకపోవడం వారి చిత్తశుద్ధికి నిదర్శనం అని విమర్శించారు. నగరం లోని బస్తీలు నీట మునిగితే ఇంతవరకు మున్సిపల్ అధికారులు, రెవెన్యూ అధికారులు సహాయక చర్యల్లో పాల్గొనడం లేదని అన్నారు.4వ డివిజన్ జ్యోతి బసు నగర్ లో నిలిచిన నీటిని తోడేందుకు జేసీబీ పంపమని మున్సిపల్ అధికారులను అడిగితే డీజీల్ లేదని సమాధానం ప్రభుత్వ



నిర్లక్ష్యాన్లికి సాక్ష్యం అని వివరించారు. ముంపు ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ, పార్టీ శ్రేణులు అండగా ఉంటామని తెలిపారు. 2020 ప్రాంతంలో నగరం చరిత్ర లో ఎన్నడూ చూడని వరదలు చూసింది, నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం 250 కోట్ల ప్రత్యేక నిధులు కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. 75 కోట్ల తో సమ్మయ్య నగర్ నాలాను డెవలప్మెంట్ చేశామని అందుకే నేడు హనుమకొండ నగరంలోని ప్రాంతాలు సురక్షితంగా ఉన్నాయని తెలిపారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు సురక్షితంగా ఉండాలని కోరారు. ఎవరైనా ఆపద ఉంటే బీఆర్ఎస్ శ్రేణులను సంప్రదించాలని ఓరుగల్లు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వరదలు వస్తాయని తెలిసి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం కనీస ముందస్తు చర్యలు చేపట్టడం లేదని విమర్శించారు.కార్యక్రమంలో కార్పొరేటర్ బొంగు అశోక్ యాదవ్, సంకు నర్సింగ్ రావు, మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, నాయకులు మనోజ్ కుమార్, సదాంత్, ప్రణయ్, రామ్మూర్తి, జయరాం, దశరథ్, మనోహర్, శ్యామ్, మహమూద్, రామ్ చందర్, రాజు, వినీల్ రావు, విజయ్ రెడ్డి, మహేందర్, రవి, వీరస్వామి, ఖుద్దుస్, రాజేష్, రమేష్, సుధాకర్, జే కే తదితరులు పాల్గొన్నారు.

## దేశ అభ్యున్నతి కోసం పాటుపడాలి

*బీబీనగర్, ఆగష్టు 13 ప్రభాతవార్త*

:దేశంలోని ప్రతి పౌరుడు దేశ అభ్యున్నతికి పాటుపడాలని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బోయపల్లి గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు 79వ స్వాతంత్ర దినోత్సవ పురస్కరించుకొని హర్ ఘర్ తిరంగా యాత్ర కార్యక్రమంలో భాగంగా యువ మోర్చా అధ్యక్షులు కసగోని వంశీ గౌడ్ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు భువనగిరి సదానందం గౌడ్ అధ్యక్షతన బుధవారం డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో ప్రాణ త్యాగాల, పోరాట ఫలితమే స్వాతంత్రం వచ్చిందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆర్టికల్ 370 చేయడం ద్వారా కాశ్మీర్ నుండి కన్యాకుమారి దాకా ఒకే దేశం ఒకే జెండా ఏర్పాటు చేసుకున్నామని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరు జాతీయ జెండాను గౌరవించాలని, ఆగస్టు 15 న ప్రతి ఇంటిపైన జాతీయ జెండాను ఎగరవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు కాసుల శ్రీకాంత్ గౌడ్, గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు అప్పిరెడ్డి శ్రీధర్ రెడ్డి, ధరావత్ బాల్య నాయక్, కార్యదర్శులు మోటే మహేష్, రాంపల్లి రేణుక, సీనియర్ నాయకులు పొట్ట నవీన్ కుమార్, దేవరుప్పుల శ్రీధర్, బుషపాక మల్లేష్, మండల యువ మోర్చా ఉపాధ్యక్షులు కోతి ప్రదీప్ గౌడ్, పంజాల వంశీ గౌడ్, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు గాదె లింగారెడ్డి, ధరావత్ బుచ్చ నాయక్, గూడూరు బాల్ రెడ్డి, అప్పిరెడ్డి సురేష్ రెడ్డి, బిక్షపతి

## దేశ ప్రయోజనాలే బిజెపి లక్ష్యం

*భువనగిరి రూరల్ ఆగష్టు 13 ప్రభాతవార్త :*

భారత దేశ 79 వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ భువనగిరి మండల శాఖ అధ్యక్షుడు చీర్క సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం భువనగిరి మండలం బస్వాపురం గ్రామంలో హర్ ఘర్ తిరంగ్ యాత్ర, జాతీయ జెండా వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా మాజీ ప్లాస్మా అధ్యక్షులు మెరుగు మధు హాజరై మాట్లాడుతూ దేశ ప్రయోజనాలే ముఖ్యమని యువతీ, యువకులు, ప్రతి ఒక్కరు దేశం పైన జాతీయ భావాన్ని పెంపొందించుకోని, దేశ వ్యతిరేక శక్తులను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. దేశ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నాగు వినోద్ కుమార్,మాటూరి అనిల్ గౌడ్, జిల్లా నాయకులు క్యాసాని శ్రీనివాస్,తిరంగా యాత్ర మండల కన్వీనర్ గజ్జి నరేష్, భువనగిరి సిద్దు గౌడ్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగు మణికంఠ, సాధినేని ఉపేందర్, పడమటి మాణిక్యంరెడ్డి, బూత్ అధ్యక్షులు దుర్గపతి శ్రీనివాస్, ఉడుత బాలస్వామి,మచ్చ విష్ణు, కడారి వెంకటేష్,దూసరీ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## 16న వరంగల్ లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

*ఆగష్టు 13, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

ఉద్యమాల పురిటి గడ్డ ఓరుగల్లులో ‘యాదవ వెల్ఫేర్ ట్రస్ట్వరంగల్’ వేదికగా కుడా మాజీ చైర్మన్ ఎస్. సుందర్ రాజ్ ఆధ్వర్యంలో ఈ 16న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు గొల్లకురుమలు భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ఉత్తర తెలంగాణ వేదికగా గొల్లకురుమల ఐక్యతను చాటేందుకు ‘గొల్లకురుమ సాంస్కృతిక సమ్మేళనం’ నిర్వహణకు కసరత్తు పూర్తయింది. తెలంగాణ రాష్ట్రంలోనే వరంగల్ నగరంలోని కాళోజీ కళాక్షేత్రంలో నిర్వహిస్తున్న భారీ వేడుకలకు హర్యానా మాజీ గవర్నర్, మాజీ కేంద్ర మంత్రి దత్తాత్రేయ ముఖ్యాతిథిగా, రాష్ర మంత్రి కొండా సురేఖ, స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి విశిష్ట అతిథులుగా హాజరవనున్నట్టు కుడా మాజీ చైర్మన్, యాదవ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ ఎస్. సుందర్ రాజ్ యాదవ్ ప్రకటించారు. ఐదువేల మంది వందే జగద్గురు భక్తులు హాజరయ్యే ఈ క్రుష్ణ తత్వంలో మండలి వైస్ చైర్మన్ బండా ప్రకాశ్, మండలి ప్రతిపక్ష నేత మధుసూధనాచారి, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యే నాగరాజు, కుడా చైర్మన్ వెంకట్రాంరెడ్డి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు వినయ్ భాస్కర్ లు భక్తి పారవశ్యులవనున్నట్టు సుందర్ రాజ్ యాదవ్ తెలిపారు. సినీరంగంలో పేరు ప్రఖ్యాతులు సంపాదిస్తున్న గొల్లకురుమ వర్ధమాన సినీ సంగీత దర్శకులు, రచయితలు, కవులు, గాయకులు, జానపద కళాకారులు వేడుకల్లో గొల్లకురుమ సంస్కృతి సంప్రదాయాలను కళ్లకు కట్టనున్నారని ప్రకటించారు. హనుమకొండ రాంగనగర్ లోని బీసీ భవన్ నుంచి కాళోజీ కళాక్షేత్రం వరకు సాగే శ్రీక్రుష్ణుడి శోభాయాత్రలో వేలాది మంది గొల్లకురుమలు, భగవత్ బంధవులు శోభాయాత్ర నిర్వహించనున్నట్టు, రెండు వేల మంది యువత, జానపద కళాకారుల ఆట పాటతో శ్రీక్రుష్ణుడి శోభాయాత్ర కొనసాగుతుందని సుందర్ రాజ్ యాదవ్ ప్రకటించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని జనగాం, మహబూబాబాద్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హనుమకొండ జిల్లాలకు చెందిన గొల్లకురుమలు పెద్ద ఎత్తున పాల్గొననున్నారని దానికి తగిన విధంగా యాదవ వెల్ఫేర్ ట్రస్ట్ ఏర్పాట్లు పూర్తి చేసిందని సుందర్ రాజ్ యాదవ్ తెలిపారు. రాజకీయాలకు అతీతంగా నిర్వహించే కార్యక్రమంలో కుల, మత, వర్గాలకు అతీతంగా ప్రజలు ఈ శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగస్వాములు అవుతున్నారని అన్నారు. శ్రీకృష్ణ జన్మాష్టమి, గొల్లకురుమ సాంస్కృతిక సమ్మేళనానికి సంబంధించిన వాల్ పోస్టర్ ను గొల్లకురుమ నేతల సమక్షంలో సుందర్ రాజ్ యాదవ్ ఆవిష్కరించారు. గొల్లకురుమల సంస్కృతి, సాహిత్య నేపథ్యం కలిగిన కరపత్రాలను ఈ సందర్భంగా గొల్లకురుమ ప్రతినిధులు విడుదల చేశారు.ఈ సందర్భంగా సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణలో మూడో సారి శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని, ప్రపంచమంతా వందే జగద్గురు మార్గంలో పయనిస్తోందని అన్నారు. వెస్టన్ కల్చర్ డామినేట్ చేస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో శ్రీకృష్ణుడి గీతబోధనలు ప్రజలకు ప్రభోదాలుగా మారుతున్నాయనే సత్యాన్ని, ప్రపంచమే అబ్బురపడే హైందవ సంస్కృతిని భావితరాలకు అందించాలనే సంకల్పంతో ఈ వేడుకలను నిర్వహిస్తున్నామని అన్నారు. కురుక్షేత్ర యుద్ధాన్ని నడిపి ధర్మ పరిరక్షణకు రక్షణ కవచంగా నిలిచి భగవత్ బంధువుడిగా నిలిచిన శ్రీక్రుష్ణుడు గొల్లకురుమల రక్త బాంధవుడని, ఆ పరమాత్ముడి డీఎన్ఏ, మా డీఎన్ఏ ఒక్కటే నని సుందర్ రాజ్ యాదవ్ అన్నారు. దేశంలోనే అతి విశిష్టమైన అనంత పద్మనాభ స్వామి దేవాలయ నిర్మాణ ఘనత యాదవులదయితే, కలియుగ క్షేత్రం తిరుమల తిరుపతిలో తొలి దర్శనం యాదవులదే కావడం, గొల్కొండ కేంద్రంగా రాజ్యపాలన చేయడం ఈ జాతి విశిష్టతకు అద్దం పడుతోందని అన్నారు. సమాజ గమనంలో గొల్లకురుమల ఐక్యత అత్యవసరమైందని, అన్ని వర్గాలతో మమేకమవుతూ హైందవ సంస్కృతిని, గొల్లకురుమల సాంస్కృతిక వైభవాన్ని మేళవించి భావి సమాజా నిర్మాణానికి పునాది వేయాల్సిన పరిస్థితి ఆవశ్యమైందని సుందర్ రాజ్ యాదవ్ అన్నారు. గొర్రెల పెంపకందారుల ఫెడరేషన్ మాజీ చైర్మన్ కన్నెబోయిన రాజయ్య యాదవ్ మాట్లాడుతూ... వరంగల్ కేంద్రం శ్రీకృష్ణుడి వైభవానికి వేదికే కాదు కాకతీయుల నుంచి మొదలు కొని ప్రతీ చరిత్రలో యాదవులకున్నది ప్రత్యేక స్థానమున్నదని అన్నారు. శ్రీకృష్ణ తత్వం కోసం భారత దేశం వేచి చూస్తోందని, వందే జగద్గురు మార్గం కోసం సమాజం తహ తహ లాడుతోందని అందుకే శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల నిర్వహణకు వరంగల్ కేంద్రంగా కావాలన్న ఆకాంక్ష మేరకే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. అఖిల భారత యాదవ మహాసభ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గిరబోయిన రాజయ్య యాదవ్ మాట్లాడుతూ ఈ వేడుకలను విజయవంతం చేయడానికి భగవత్ బంధువులైన గొల్లకురుమలతో సహా అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. కుటుంబాలతో సహా కార్యక్రమంలో హాజరవాలని అన్నారు....ఈ కార్యక్రమంలో గొర్రెల పెంపకందారుల ఫెడరేషన్ మాజీ చైర్మన్ కన్నెబోయిన రాజయ్య యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గిరబోయిన రాజయ్య, యాదవ వెల్ఫేర్ ట్రస్ట్ సభ్యుడు కెంచ కుమారస్వామి, కార్పొరేటర్ బొంగు అశోక్, అఖిల భారత యాదవ మహాసభ జనగాం జిల్లా అధ్యక్షుడు సిద్ధిరాజ్ యాదవ్, యాదవ మహాసభ నేతలు బుట్టి శ్యాం యాదవ్, ఎల్లావుల కుమార్ యాదవ్, రాజేందర్ యాదవ్,మాదం రజిని కుమార్ యాదవ్, దూడయ్య యాదవ్, చెన్నమల్లు యాదవ్, సమ్మయ్య యాదవ్, టి వై ఎస్ ఎస్ రాష్ట్ర నేతలు బొంగు రాజు యాదవ్, బోయిని బిక్షపతి యాదవ్, పర్వతాలు యాదవ్,కనక రాజు యాదవ్, ప్రమోద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

